


# నేడు జిల్లాలో పర్యటించనున్న ముగ్గురు మంత్రులు

భువనగిరి, జులై 29 ప్రభాతవార్త: యాదాద్రి భువనగిరి జిల్లాలో నేడు ముగ్గురు రాష్ట్ర మంత్రుల పర్యటన అధికారికంగా ఖరారైంది. భువనగిరి

2లో...

నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
మంగళవారం 29, జూలై 2025 16 పేజీలు



# యూరియా సరఫరాలో.. కోత

పిఏసిఎస్‌ల వద్ద బారులు తీరుతున్న రైతులు

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 107 పిఏసిఎస్‌లు

యూరియా సరఫరా లో కోత పెట్టిన కేంద్రం

పెరిగిన కాంప్లెక్స్ ఎరువుల ధరలు

సరిపడా యూరియా అందించాలంటున్న రైతులు

ఊపందుకున్న వ్యవసాయ పనులు

ప్రభాతవార్త, నడిగూడెం, (సూర్యాపేట) : వానా కాలం వ్యవసాయ పనులు ఊపందుకున్నాయి. వారం రోజులపాటు వర్షాలు కురవడంతో భూగర్భ నీటిమట్టం పెరిగింది. చెరువులు నిండా యి. నాగార్జునసాగర్ ఎడమ కాలువ నీరు కూడా విడుదల చేశారు. దీంతో ఆయకట్టు, ఆయకట్టు లేని గ్రామాలలో వ్యవసాయ పనులు ముమ్మరం చేశారు. రైతులంతా పనుల్లో నిమగ్నమయ్యారు. ఉమ్మడి నల్ల గొండ జిల్లా వ్యాప్తంగా వానాకాలం వరి సా గు ప్రణాళికను వ్యవసాయ శాఖ అధికా రులు ఖరారు చేశారు. కొందరు రైతులు వెదజల్లే పద్ధతిలో విత్తనాలను చల్లుతున్నారు. మరికొందరు నాట్లు వేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ నేపథ్యంలో యూరియా కొరత రైతులను ఇబ్బందులకు గురిచేస్తుంది. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి యూరియా కేటా యింపులో కోత విధించింది. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా యూరియా పంపిణీలో కోత విధిం చక తప్పడం లేదు. ఒక్కొక్క రైతుకు కేవలము రెండు బస్తాల యూరియా మా త్రమే అందజేస్తున్నారు. ఎన్ని ఎకరాలు ఉన్నప్పటికీ రెండు బస్తాలు మాత్రమే ఇస్తుండడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు.




## రెండు బస్తాలకు మించి ఇవ్వని యూరియా

యూరియా సరఫరాలో రేషన్ విధానాన్ని అనుసరిస్తున్నారు. ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాల నుండి రైతులకు యూరియాను సరఫరా చేస్తున్నారు. సహకార సంఘాల వద్ద రైతులు బారులు తీరి కుంటున్నారు. ఇచ్చిన రెండు బస్తాలైన తీసుకొని వానకాలం వ్యవసాయ పనులను ముమ్మరం చేసేందుకు సిద్ధమయ్యారు. ఆధార్ కార్డు, భూమి పాసుబుక్ ఆధారంగా యూరియా పంపిణీ చేస్తున్నారు. సరిపడా యూరియా రాష్ట్రానికి

2 లో..





# ఆ శాఖలో అంతా ఆయనదే.. పెత్తనం

## ఏళ్ల తరబడి తిష్ట వేసిన సదరు ఉద్యోగి

పౌర సరఫరాల శాఖలో కీలక విధుల్లో ఉద్యోగి

అక్రమ సిఎంఆర్ దందాలో ఆయనే సూత్రదారి

తనను లెక్క చేయని అధికారులపై అనునిత్యం చాడీలు

ప్రజా ప్రతినిధులతో ఫోన్లు చేయించి బెదిరింపులు

కొంత మంది నేతలతో మిలాకత్

శాఖలో ఇష్టారాజ్యంగా సొంత నిర్ణయాలు

ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి

వివాదాల సుడి గుండంలో జిల్లా సివిల్ సప్లై శాఖ

సదరు ఉద్యోగిపై కమీషనర్‌కు ఫిర్యాదు



ప్రభాతవార్త - భువనగిరి

ప్రభుత్వ విభాగాల్లో అత్యంత కీలకమైన శాఖ పౌర సరఫరాలు. ఇంతటి కీలకమైన ఆ శాఖలో అంతా అయనదే పెత్తనం. ఏళ్ల తరబడి నుంచి అక్కడే తిష్ట వేసి పౌర సరఫరాల శాఖలో కీలక చక్రం తిప్పుతున్నాడు. అక్రమ సిఎంఆర్ దందాలో ఆయనే కీలక సూత్రదారిగా వ్యవహారించాడన్న ఆరోపణలు, ఫిర్యాదులు

2 లో..



2వ పేజీలో..

# ప్రజావాణి ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించాలి

## రెవెన్యూ ఆదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్

నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త జూలై 28 ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. అనంతరం జిల్లా అధికారులతో నిర్వహించిన సమ్మిళిత సమావేశంలో ఆయన మాట్లాడుతూ విపత్తు నిర్వహణకు సంబంధించి ఆయా శాఖలు వారి కార్యాచరణ ప్రణాళికను వారం

## యూరియా సరఫరాలో కోత

(మొదటి పేజీ తరువాయి..)

కేటాయించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్రానికి లేఖ వ్రాశారు. ఏ మేరకు అవసరమో లేఖలో పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వము వానాకాలం సీజనకుగాను రాష్ట్రానికి 9.80 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కేటాయించింది. ఏప్రిల్ నుండి జూలై వరకు 6.60 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా రావలసి ఉండగా ఇప్పటికీ 4.23 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే సరఫరా చేశారు. కావలసిన యూరియా కంటే తక్కువగా రావడంతో లోటు ఏర్పడింది. దీంతో రైతులకు తగ్గించి యూరియా బస్తాలను అందజేయాల్సిన పరిస్థితి నెలకొంది. ఆగస్టులో అత్యధికంగా 3.50 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరమని వ్యవసాయ శాఖ అధికారులు అంటున్నారు. జులై కోటాలో లోటుగా ఉన్న యూరియా, ఆగస్టు మాసంలో రావలసిన 1.20 లక్షల మెట్రిక్ టన్నులను విడుదల చేస్తే కొంతవరకు యూరియా కొరతను నివారించ వచ్చని అధికారులు అంటున్నారు. స్టాక్ ను బట్టి యూరియా పంపిణీ చేస్తున్నారు. 20 ఎకరాలు భూమి ఉన్న రైతులకు కూడా రెండు బస్తాల యూరియా ఇవ్వడంతో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సూర్యాపేట జిల్లాలో పదివేల మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉన్నట్లు అధికారులు తెలిపారు. ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాల నుండి ఒక్కొక్క రైతుకు రెండు బస్తాల యూరియాను అందజేస్తున్నారు. యూరియా ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు మాత్రమే అమ్మాలని అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరిస్తున్నారు. కొరత ఉంటే కంట్రోల్ రూమ్ నెంబరు కు ఫోన్ చేయాలని సమస్యను పరిష్కరించుకోవాలని అధికారుల పేర్కొన్నారు. అంతేకాకుండా కాంప్లెక్స్ ఎరువుల ధరలు కూడా ఈ వానాకాలం సీజన్లో పెరిగాయి. 50 రూపాయల నుంచి 150 రూపాయల వరకు కాంప్లెక్స్ ఎరువులు పెరగడంతో రైతులపై భారం పడింది. డి ఏ పి, యూరియా ఇతర కాంప్లెక్స్ ఎరువులు రైతులు ఎక్కువగా వాడుతున్నారు. ఇది ఇలా ఉండగా సూర్యాపేట జిల్లాలో ఈ వానాకాలం 6.17 లక్షల ఎకరాలలో వివిధ రకాల పంటలు సాగు లక్ష్యంగా ప్రణాళిక ఖరారు చేశారు. వరి 4,85,125 ఎకరాలలో సాగు చేసేలా నిర్ణయించారు. మిగిలిన ఎకరాలలో పత్తి, కంది, పెసర, మొక్కజొన్న, వేరుశనగ తదితర పంటలు సాగు చేయనున్నారు. కాంప్లెక్స్ ఎరువుల ధరలు పెరగడంతో రైతులపై భారం పడుతుంది. ఒకవైపు యూరియా కొరత మరోవైపు కాంప్లెక్స్ ఎరువుల ధరలు పెరగడం రైతులకు భారమైంది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 9,23,500 ఎకరాలకు ఈ వానాకాలంలో సాగునీరు ఇవ్వాలని రాష్ట్రస్థాయి సమగ్ర నీటి ప్రణాళిక యాజమాన్య కమిటీ నిర్ణయించింది. సాగర్ ఎడమ కాలువ కింద నల్లగొండ, సూర్యాపేట జిల్లాలో ఎన్ని ఎకరాలకు ఎన్ని టీఎంసీలు నీరు ఇవ్వాలో ముందుగానే ప్రణాళిక ఖరారు చేశారు. అందుకు అనుగుణంగా నీటి సరఫరా చేయనున్నారు. మూసి ప్రాజెక్టు నీటిని కూడా విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఈ ప్రాజెక్టు పరిధిలో నల్లగొండ సూర్యాపేట జిల్లాలో 35వేల ఆయకట్టు సాగులోకి వస్తుంది. 4 విడతలుగా మూసి ప్రాజెక్టు నుంచి నీటిని విడుదల చేసేలా ఎన్ఎస్పి అధికారులు నిర్ణయించారు.

సాగర్, మూసి, డిండి ప్రాజెక్టుల నుండి నీటిని విడుదల చేయడంతో పాటు ఎస్సారెస్పీ స్టేజ్ 2 నుండి శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నుండి కూడా నీటిని విడుదల చేయడంతో వ్యవసాయ పనులు ఊపందుకున్నాయి. ఈ నేపథ్యంలో ఒకవైపు ఎరువులు మరోవైపు యూరియా కొనుగోలు చేసుకుంటున్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో 107 ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాలు ఉన్నాయి.

సూర్యాపేట జిల్లాలో 44 సంఘాలు, నల్లగొండ జిల్లాలో 42 సంఘాలు, యాదాద్రి భువనగిరి జిల్లాలో 21 సంఘాలు ఉన్నాయి. ఆయా సంఘాల నుండి ఒక్కొక్క రైతు రెండు బస్తాల యూరియాను కొనుగోలు చేసుకుని వానాకాలం వ్యవసాయ పనులను వేగవంతం చేశారు.

యూరియా మాత్రం సరిపడా అందజేయాలని రైతులు కోరుతున్నారు. లేనిపక్షంలో వామపక్షాల నాయకులు యూరియా కొరతపై ఆందోళనలు చేపట్టేందుకు సిద్ధమవుతున్నారు. రైతుల పక్షాన నిలబడి పోరాడుతామని వామపక్షాల నాయకులు అంటున్నారు.

## ఆ శాఖలో అంతా ఆయనదే పెత్తనం

(మొదటి పేజీ తరువాయి..)

ఏకంగా ఆ శాఖ రాష్ట్ర కమీషనర్ స్థాయికి వెళ్లినట్లు తెలుస్తుంది. ఆయన మాట లెక్క చేయని అధికారులపై ఉన్నతాధికారుల వద్ద నిత్యం చాడీలు చెబుతూ కాలం వెల్లబుచ్చుతున్నారు. తన మాటే చెల్లుబాటు అయ్యేలా ఆ శాఖలో పనిచేసే ఔట్ సోర్సింగ్ సిబ్బందిని తన గుప్పిట్లో పెట్టుకుని ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్నారన్న ఆరోపణల్లో కీలక భాగస్వామిగా వ్యవహరిస్తున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. మాట వినని ఉద్యోగులపై వేటు వేయిస్తానని హుకూం జారీ చేయడంతో పాటు అంతటితో ఆగని ఆ అధికారి ఏకంగా ఆ శాఖ ఉన్నతాధికారి కుర్చీకే ఎసరు పెడుతున్న వ్యవహారం జిల్లాలో చర్చనీయాంశంగా మారింది. వివరాల్లోకి వెళ్లితే పౌర సరఫరాల శాఖలో ఇటీవల చోటు చేసుకున్న అవకతవకలు, ఆరోపణలు రోజుకో తరహాలో వెలుగు చూస్తున్నాయి. ధాన్యం కొనుగోలు దగ్గర నుంచి మొదలుకుని సిఎంఆర్ కేటాయింపుల వరకు కీలక అంశాల్లో సదరు ఉద్యోగి కీలక పాత్ర పోషిస్తూ అక్రమాలకు తావిస్తున్నారన్న ఆరోపణలు లేకపోలేదు. ఇంత జరుగుతున్నా సదరు ఉద్యోగిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోకపోవడం వెనుక ఇతని అక్రమాల దందాకు కొంత మంది నేతలు అండగా నిలుస్తుండటంతోనే చర్యలకు వెనుకడుగు పడుతున్నాయన్న ఆరోపణలు సైతం లేకపోలేదు. కొంత మంది మిల్లర్లతో మిలాకత్ అయి కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తేకపోయినా తెచ్చినట్లు ట్రక్ షీట్లు తయారు చేసి మిల్లుల్లో సదరు ధాన్యం దిగుమతి అయినట్లు ఖాకీ లెక్కలు సృష్టించి ఉన్నతాధికారులనే బురిడీ కొట్టించిన సంఘటన వెనుక సదరు ఉద్యోగి పాత్ర లేకపోలేదని ఆ శాఖ సిబ్బందే గుసగుసలాడుతున్నారు. ఇదిలా ఉంటే ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ల ఆదేశాల మేరకు పారదర్శకంగా జిల్లా సివిల్ సప్లై మేనేజర్ నిరంతరం క్షేత్ర స్థాయిలో పర్యవేక్షిస్తుండటంతో సదరు ఉద్యోగికి మింగుడు పడటం లేదు. ఏళ్ల తరబడి నుంచి ఈ శాఖలో ఆ శాఖ ఉన్నతాధికారులు ఉన్నప్పటికీ తన చెప్పు చేతుల్లో కీలక విభాగాలు కొనసాగిన పరిస్థితి ప్రస్తుతం లేకపోవడంతో జీర్ణించుకోలేక సదరు ఉద్యోగి ప్రభుత్వ పెద్దల వద్ద తన పలుకుబడిని ఉపయోగించి నిందలు మోపుతున్నారన్న విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. ఇటీవల ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో చోటు చేసుకున్న అక్రమాల బాగోతంపై కూపీ లాగేందుకు ఆ శాఖ ఉన్నతాధికారులు జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు లోతైన విచారణ జరిపేందుకు క్షేత్ర స్థాయిలోకి వెళ్లారు. అక్రమాల వెనుక ఉన్న బాధ్యులకు కార్యాలయ నిర్వాహణ వివరాలను ఎప్పటికప్పుడు దొడ్డి దారిన చేరవేస్తుండటంతో విచారణ పర్వం పక్కదారి పట్టే వాతావరణం కొట్టొచ్చినట్లు కన్పిస్తుంది.

**ఔట్ సోర్సింగ్ సిబ్బందిని అడ్డు పెట్టుకుని..**

పాలక పరమైన వ్యవహారాల్లోనే కాకుండా శాఖ పరమైన లాలావేదేవీల్లో పౌర సరఫరాల శాఖలో ఔట్ సోర్సింగ్ సిబ్బందిని అడ్డు పెట్టుకుని అక్రమాలకు తెర లేపుతున్నట్లు తెలుస్తోంది. ధాన్యం కొనుగోలు కేంద్రాలు మొదలుకుని మిల్లుల్లోకి చేరిన ధాన్యం తిరిగి బియ్యంగా మారి తమ శాఖకు చేరే అన్ని రకాల ప్రక్రియల వద్ద తిమ్మిరిని బమ్మిరి.. బమ్మిని తిమ్మిరిగా చేస్తూ కాలం వెల్లదీస్తున్న సదరు ఉద్యోగి పనితీరు పట్ల విసికి వేసారిన ఆ శాఖలో పనిచేస్తున్న సిబ్బంది ఉన్నతాధికారుల వద్ద తమ గోడును వెల్లబోసుకుంటున్నట్లు విశ్వసనీయంగా తెలియవచ్చింది. ఇదే సదరు ఉద్యోగి సివిల్ సప్లై శాఖకు అనుబంధ శాఖలో సైతం చక్రం తిప్పే స్థాయికి వెల్లడంతో జిల్లా ఉన్నతాధికారులు తీవ్ర ఆగ్రహంతో ఉన్నట్లు తెలుస్తోంది.

**కొంత మంది మిల్లర్లతో మిలాకత్..**

ఏళ్ల తరబడి నుంచి సివిల్ సప్లై శాఖలో విధులు నిర్వహిస్తున్న ఆ ఉద్యోగి జిల్లా పరిధిలోని కొంత మంది తనకు అనుకూలంగా వ్యవహరించే మిల్లర్లతో చేతులు కలిపి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు లేకపోలేదు. ఇటీవల ప్రభుత్వం వేలం వేసిన ధాన్యంను సకాలంలో సిఎంఆర్ ఇవ్వకుండా ధాన్యంను మాయం చేశారని ఆరోపణలు ఎదుర్కొంటున్న మిల్లుల యజమానులతో చేతులు కలిపి ఆర్ఆర్ యాక్టు కింద కేసులు నమోదు చేస్తే ప్రభుత్వానికి చెల్లించాల్సిన నిధులను చెల్లించకుండా తప్పుదారి పట్టిస్తున్నారన్న ఆరోపణలు సైతం లేకపోలేదు. పక్కా ఆధారాలతో సదరు అధికారి వ్యవహార శైలిపై రాష్ట్ర స్థాయిలో ఆ శాఖ ఉన్నతాధికారులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు విశ్వసనీయంగా తెలిసింది.

## ప్రజావాణి ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించాలి

(మొదటి పేజీ తరువాయి..)

రోజుల్లోగా సమర్పించాలని ఆదేశించారు. ప్రజావాణి ద్వారా స్వీకరించిన ఫిర్యాదులు వెంటనే పరిష్కరించాలని, ఒకవేళ సమస్య పరిష్కారం కానట్లయితే సంబంధిత ఫిర్యాదు దారుకి తెలియజేయాలని, డివిజన్ ,మండల గ్రామస్థాయిలో సైతం ఇదేవిధంగా సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని అన్నారు. కాగా ఈ సోమవారం 130 ఫిర్యాదులు రాగా, జిల్లా అధికారులకు 61, రెవెన్యూ శాఖకు 69 ఫిర్యాదులు వచ్చాయి. స్పెషల్ కలెక్టర్ సీతారామారావు, జిల్లా పరిశ్రమల మేనేజర్ కోటేశ్వరరావు, జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.

## నేడు జిల్లాలో పర్యటించనున్న ముగ్గురు మంత్రులు

(మొదటి పేజీ తరువాయి..)

నియోజకవర్గంలోని పోచంపల్లి ,ఆలేరు నియోజకవర్గంలోని ఆలేరు మండల కేంద్రాల్లో అర్హులైన లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాల్లో తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల , పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రోడ్లు భవనాల, సినిమా ఆటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎస్సీ, ఎస్టి, మైనారిటీ సంక్షేమ శాఖ(ఉమ్మడి జిల్లా ఇంచార్జి ) మంత్రి అడ్లూరి లక్ష్మణ్ పాల్గొంటారు.ముందుగా 3.45 గంటలకు పోచంపల్లి మండల కేంద్రంలోని బాలాజీ ఫంక్షన్ హాల్ నందు నూతన రేషన్ కార్డులు పంపిణీ చేస్తారు. సాయంత్రం 5.00 గంటలకు ఆలేరు మండల కేంద్రంలోని దినేష్ గార్డెన్స్ లో నూతన రేషన్ కార్డులు పంపిణీ చేస్తారు.

## ప్రజావాణి దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

**- అదనపు కలెక్టరన వేణుగోపాల్**

కొత్తగూడెం, జూలై 28 - ప్రభాతవార్త:



ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ వేణుగోపాల్ తెలిపారు. సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందనతో కలిసి ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు.

**గ్రీవెన్స్ లో కొన్ని ఫిర్యాదులు.**

- టేకులపల్లి మండలానికి చెందిన వాంకుడోత్ అశోక్ తాను బిఎస్సి అగ్రికల్చర్ పూర్తి చేసి ఉన్నానని జిల్లాలోని ఏటీఎంఏ ( అగ్రికల్చర్ టెక్నాలజీ మేనేజ్మెంట్ ఏజెన్సీ) నందు ఔట్సోర్సింగ్ పరిధిలో ఒక పోస్టుని తనకు ఇప్పించగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం జిల్లా వ్యవసాయ శాఖ అధికారికి ఎండార్స్ చేశారు.
- జూలూరుపాడు మండలం సాయిరాం తండా కు చెందిన గుగులోతు వీరు తన కుటుంబ సభ్యులతో కలిసి తాటాకు ఇంటిలో నివాసం ఉంటున్నానని తేదీ. 26/2/2025 న కరెంటు షార్ట్ సర్క్యూట్ కారణంగా తన ఇల్లు పూర్తిగా దగ్ధమై పిల్లల సర్టిఫికెట్స్, భూమి కాగితాలు, నగదు అన్ని దగ్ధం అయ్యాయని తాము నివసించడానికి నివాసం లేక ఇబ్బంది పడుతున్నామని డిజాస్టర్ మేనేజ్మెంట్ కింద ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్య నిమిత్తం హౌసింగ్ పీడీ అధికారి గారికి ఎండార్స్ చేశారు.
- ఇల్లందుకు చెందిన పోకల రాధ తన తల్లి పోకల కోటమ్మ, గతంలో తల్లి పేరు మీద గృహపట్టా మంజూరయ్యిందని, (పట్టా నంబర్: 211). ప్రస్తుతం తన తల్లిదండ్రులు ఇద్దరూ మరణించగా, ఒంటరిగా ఉన్న తనను వారసురాలిగా గుర్తించి, వారసత్వ చట్ట ప్రకారం తమ ఇంటికి సంబంధించి గృహ పట్టాను తన పేరుపై మంజూరు చేయవలసిందిగా కోరుతూ చేసిన దరఖాస్తును పరిశీలించి, తగిన చర్యలు నిమిత్తం ఇల్లందు తహసీల్దార్కు ఎండార్స్ చేయబడింది.
- మణుగూరు కు చెందిన బత్తుల రాములు సర్వే నెంబర్ 138/1559 లో ఒక ఎకరం 20 కుంటల భూమి ఉన్నదని దానికి రైతు భరోసా డబ్బులు కూడా వస్తున్నాయని అట్టి పొలం ప్రభుత్వ మెడికల్ కళాశాల ఏర్పాటులో పోతున్నదని తనకు వ్యవసాయమే జీవనాధారమని, కావున తన భూమిని తనకు ఇప్పించగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్య నిమిత్తం మణుగూరు తాసిల్దారు కు ఎండార్స్ చేశారు.
- జూలూరుపాడు మండలం అనంతారం గ్రామానికి చెందిన గడిగ వెంకటేశ్వర్లు తన కుమారుడు గడిగ జస్వంత్ ఎనిమిదో తరగతి చదువుటకు చుంచుపల్లి బీసీ వెల్ఫేర్ గురుకుల పాఠశాల నందు నందు సీటు ఇప్పించగలరని ఒకవేళ చుంచుపల్లి నందు సీటు రాలేనిచో మరి ఎక్కడైనా సీటు ఇప్పించగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం ఆర్ సి ఓ కి ఎండార్స్ చేశారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రుల పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన ఆర్డీవో, డీఎస్పీ

*కట్టంగూర్, జూలై 28, ప్రభాతవార్త,*


రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా నేడు కట్టంగూర్ మండలకేంద్రంలో జరిగే ముగ్గురు మంత్రుల పర్యటనకు సంబంధిం చిన ఏర్పాట్లను పలువురు ఉన్నతాధికారు లు పరిశీలించారు. సోమవారం మండల కేంద్రంలోని సంత ఆవరణలో మంత్రుల సభ నిర్వహించే ప్రదేశాన్ని నల్గొండ ఆర్డీవో యారాల అశోక్ రెడ్డి, నల్గొండ డి.ఎస్.పి కొలను శివరాం రెడ్డిలు పరిశీలించారు. వేదిక, సభాస్థలి ఏర్పాటు విషయంలో పలు సూచనలు చేశారు. మధ్యాహ్నం రెండు గంటలకు నిర్వహించే సభలో పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, జిల్లా ఇన్చార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్, ఆర్ అండ్ బి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిలు నూతన రేషన్ కార్డులు పంపిణీ చేయనున్నట్లు అధికారులు తెలిపారు. మంత్రుల పర్యటనకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు అధికారులు వెల్లడించారు. ఐటిపాముల సమీపం లోని జాన్ బి.ఎడ్ కళాశాలలో హెలిప్యాడ్ కు స్థలాన్ని నిర్ణయించారు. అక్కడ నుండి రోడ్డు మార్గం ద్వారా మంత్రులు మండల కేంద్రంలోని సభాస్థలికి చేరుకుంటారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ రూరల్ సిఐ కొండల్ రెడ్డి, ఎస్సై



ఎం. రవీందర్, ఎంపీడీవో పెరుమాళ్ళ జ్ఞాన ప్రకాష్ రావు, డిప్యూటీ తాసిల్దార్ ఫ్రాంక్లిన్ రాబర్ట్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ సిరిగిరి కుమార్ రెడ్డి, మాజీ జెడ్పిటిసిలు మాద యాదగిరి, సుంకరబోయిన నర్సింహ , మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పెద్ది సుక్కయ్య గౌడ్, నాయకులు రెడ్డిపల్లి సాగర్, గద్దపాటి దానయ్య, మిట్టపల్లి శివ, కొంపెల్లి యాదయ్యగౌడ్, బొడ్డు పెల్లి సైదులు, ముక్కామల శేఖర్, రెడ్డిపల్లి వీరస్వామి, పంచాయతీ కార్యదర్శి వడ్లకొండ అశోక్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో వైశ్యుల వాటా తేల్చాలీ

:కాచం సత్యనారాయణ గుప్త



**హాలియా, ప్రభాతవార్త, జూలై 28:** స్థానిక సంస్థల ఎన్నికల్లో వైశ్యుల వాటా తేల్చాలనీ వైశ్య వికాస వేదిక, వైశ్య రాజకీయ రణభేరి చైర్మన్ కాచం సత్యనారాయణ గుప్త అన్నారు. ఆగస్టు 3వ తేదీన హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో వైశ్య వికాస వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు డా. కాచం సత్యనారాయణ గుప్త ఆధ్వర్యంలో నిర్వహించే వైశ్య రాజకీయ రణభేరి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ కోరుతూ హాలియా లోని లక్ష్మి నరసింహ గార్డెన్స్ లో స్థానిక వైశ్యులు సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైశ్య వికాస వేదిక , వైశ్య రాజకీయ రణభేరి చైర్మన్ డా. కాచం సత్యనారాయణ హాజరై గోడ పత్రికను స్థానిక వైశ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనాభా దామాషా ప్రకారం స్థానిక సంస్థల్లో వైశ్యుల వాటా తేల్చాలన్నారు. ఈ డబ్ల్యూ ఎస్ లో వర్గీకరణ తేవాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించే నామినేటెడ్ పదవుల్లో వైశ్యులకు తగిన ప్రాధాన్యత కల్పించాలి అని అన్నారు. ఈ రణభేరి ద్వారా వైశ్యుల ఆత్మగౌరవం హక్కుల సాధనకై వైశ్య రాజకీయ రణభేరి మేమెంతో మాకంత అనే నినాదంతో ముందుకు సాగుతూ వైశ్యుల గొంతును లేవనెత్తాలి. ఆగష్టు 3వ తేదీన ప్రతి వైశ్యుడు కుటుంబ సభ్యులుతో కలిసి ఈ రణభేరికి రావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో చీదల్ల లింగయ్య, వీరమల్ల కృష్ణయ్య, వెంపటి శ్రీనివాస్, మంచుకొండ ప్రభాకర్, మిట్టపల్లి శ్రీనివాస్, చాణక్య, అట్టెం రవి, రామ్మోహన్, వెంకట శ్రీనివాస్, చేపూరి కృష్ణయ్య, వైశ్య వికాస సలహా దారు బుక్కా ఈశ్వరయ్య, చిట్టిపోలు వెంకటేశ్వర్లు, చిట్టిప్రోలు యాదయ్య , తెలుకుంట్ల రాంబాబు, మారం రవీందర్, హాలియా వాసవి క్లబ్ అధ్యక్షుడు గట్టు వెంకటేశ్వర్లు, వీరమల్ల కళావతి, శోభన్ బాబు, సముద్రాల అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# సాగర్ కు వచ్చే పర్యాటకులు తగు జాగ్రత్తలు తీసుకోవాలి

*పెద్దవూర జూలై 28 ప్రభాతవార్త*



సాగర్ కు వచ్చే పర్యాట కులు తగు జాగ్రత్తలు తీసుకో వాలని సాగర్ సీఐ శ్రీనివాస్ అన్నారు . సాగర్ నిండడంతో పర్యాటకులు ఎక్కువగా వచ్చే అవకాశం ఉందని ప్రమాదాలు జరుగు ప్రాంతాలను ఆయన పరిశీలించారు దయ్యాల గండి వద్ద ఉన్న పుష్కర ఘాట్ సమీపంలో గతంలోఎక్కువగా ప్రమాదాలు జరిగినందున ఈ ప్రాంతాన్ని పరిశీలించి పోలీసులకు తగు సూచనలు చేశారు. పుష్కర్ ఘాట్ వద్ద ఉన్న ప్రాంతంలో, నదిలో లోతు ఎక్కువ ఉన్నందున వచ్చే పర్యాటకులు లోపలికి వెళ్ళవద్దని అక్కడ పార్కింగ్ ప్లేస్ లేకపోవడంతో వాహనాలు నిలబరాదని తెలిపారు. ప్రతిరోజు పోలీస్ సిబ్బంది ఆ ప్రాంతాల్లో ఉండాలని తెలిపారు. ఆయన వెంట పెద్దవూర ఎస్సై. వై.ప్రసాద్ సాగర్ ఎస్ఐ ముత్తయ్యలు ఉన్నారు.

# నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం విజయవంతం చేయాలి

*పెద్దవూర జూలై 28 ప్రభాతవార్త*

పెద్దవూర మండల కేంద్రంలో నేడు అనగా మంగళవారం నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంను విజయవంతం చేయాలని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు పబ్బు యాదగిరి గౌడ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భారీ నీటి పారుదల శాఖ మంత్రివర్యులు నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి, మరియు నాగార్జునసాగర్ నియోజకవర్గ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి, మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, హాలియా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి విచ్చేయుచున్నారు. కావున ఇట్టి కార్యక్రమంను కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన కాంగ్రెస్ నాయకులు అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# తాటి చెట్టు పైనుంచి జారిపడి గీత కార్మికుడికి తీవ్రగాయాలు

**చిట్యాల రూరల్, జూలై 28 ప్రభాతవార్త :** తాటి చెట్టు పైనుంచి జారిపడి గీత కార్మికుడికి తీవ్ర గాయాలైన ఘటన చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన అనంతుల మల్లేశం గౌడ్ గీత ార్మికుడిగా పనిచేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. వృత్తి పనిలో భాగంగా రోజూ మాదిరిగానే సోమవారం ఉదయం గ్రామ శివారులోని తాటి వనంలో కల్లు తీసేందుకు తాటిచెట్టు ఎక్కాడు. దీంతో ఆయన



ప్రమాదవశాత్తు కాలు జారడంతో కిందపడిపోయాడు. ఈ ఘటనలో ఆయన తుంటి ఎముక విరగడంతో పాటు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే కుటుంబ సభ్యులు, స్థానికులు స్పందించి చికిత్స నిమిత్తం ఆయనను నార్కట్‌పల్లిలోని కామినేని ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై స్పందించిన గీత పనివారల సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి బొడిగె సైదులు గౌడ్, గుండ్రాంపల్లి కల్లు గీతా కార్మిక పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు బొడిగె అంజయ్య గౌడ్ మాట్లాడుతూ మల్లేశం గౌడ్ పూర్తిగా గీత వృత్తినే ఆధారంగా పెట్టుకొని కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఇలాంటి పరిస్థితుల్లో అతని కుటుంబం పూర్తిగా వీధిన పడే ప్రమాదం ఉంది. ప్రభుత్వం వెంటనే స్పందించి ఆయన్ను, అతని కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు. అంతేకాకుండా తాటి చెట్లు ఎక్కే గీత కార్మికులు నిత్యం ప్రాణాలను పణంగా పెట్టి పనిచేస్తున్నారని, అయినా ప్రభుత్వం వారి భద్రత పట్ల నిరక్ష ్యం వహిస్తోందని అన్నారు. ప్రతి గీత కార్మికుడికి సేఫ్టీ మోకులు (కిట్లు) ఉచితంగా అందించాలని, గీత కార్మికులకు భద్రత, భరోసా కల్పించాలని పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న ఎక్స్ గ్రేషియా చెల్లింపులను వెంటనే పూర్తిచేయాలని ప్రభుత్వాన్ని వారు వేర్వేరు ప్రకటనల్లో డిమాండ్ చేశారు

## నేరాలు-దారుణాలు

# మైనర్ బాలికను వేధించిన వ్యక్తికి జైలు శిక్ష,జరిమానా

*చింతపల్లి,28జూలై,ప్రభాతవార్త:*

ప్రేమ పేరుతో మైనర్ బాలికను వేధిపులకు గురిచేసిన ఘటనలో నిందితుడికి నల్లగొండ ఎస్సీ,ఎస్టీ కోర్టు 3సంవత్సరాల 6 నెలల జైలు శిక్షతో పాటు 5వేల రూపాయల జరిమానా విధించినట్లు చింతపల్లి ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వివరాల ప్రకారం చింతపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో 2018 సంవత్సరంలో గిరిక అనిల్ అనే ఒక యువకుడు మైనర్ బాలికను ప్రేమ పేరుతో వేధిపులకు పాల్పడ్డాడని బాలిక తండ్రి ఇచ్చిన ఫిర్యాదుమేరకు అప్పటి చింతపల్లి ఎస్ఐ నాగభూషణ్ రావు కేసు నమోదుచేసి సరైన ఆధారాలతో చార్జిషీట్ దాఖలు చేయగా,పిపి వేముల రంజిత్ కుమార్ కేసువాదించగా, వాదో పవాదాల అనంతరం నల్లగొండ ఎస్సీఎస్టీ కోర్టు నిందితుడికి 3 సంవత్సరాల 6నెలల జైలుశిక్షతోపాటు 5వేల రూపాయల జరిమానా విదిస్తూ తీర్పు వెలువరించినట్లు ఎస్ఐ తెలిపారు. కేసులో సరైన ఆధారాలు సేకరించిన అప్పటి ఎస్ఐ నాగభూషణ్‌రావు,ప్రస్తుత నాంపల్లి సిఐ రాజు, ఎస్ఐ రామ్మూర్తితోపాటు సిడివో వెంకటకృష్ణ,భరోసా లీగల్ ఆఫీసర్ కల్పన, లైజన్ అధికారులు నరేందర్,మల్లిఖార్జున్‌లను జిల్లా ఎస్పీ అభినందించారు.

# వనిపాకలలో డెంగ్యూ కలకలం

**తీవ్ర జ్వరంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న యువకుడు!!**

**వైద్య శాఖ అప్రమత్తం !!**

**ఇంటింటా నివారణ చర్యలు**

**చిట్యాల రూరల్, జూలై 28, ప్రభాతవార్త :** చిట్యాల మండలంలోని వనిపాకల గ్రామంలో ఒక 37ఏళ్ల యువకుడికి డెంగ్యూ సోకినట్లు నిర్ధారణ కావడంతో గ్రామంలో కలకలం రేగింది. నాలుగు రోజుల క్రితం తీవ్రమైన జ్వరంతో చిట్యాల ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చిన యువకుడిని వైద్యులు పరీక్షి ంచగా, డెంగ్యూ లక్షణాలు ఉండటంతో వెంటనే నల్లగొండ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ప్రస్తుతం అతడు మెరుగైన వైద్యం పొందుతున్నాడు. ఈ నేపథ్యంలో సోమవారం డెంగ్యూ కేసు నమోదైన ఇంటిని జిల్లా మలేరియా అధికారి డాక్టర్ ప్రదీప్, చిట్యాల సీహెచ్ నర్సింగరావు సందర్శించి, పరిసరాలను పరిశీలించారు. యువకుడి కుటుంబ సభ్యులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఆ ఇంటి చుట్టుపక్కల నివసించే సుమారు యాభై మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. గ్రామంలోని వీధుల్లో, ఇండ్ల పరిసరాల్లో దోమల నివారణ మందును పిచికారీ చేయించారు. ఇంటింటా వ్యాధి నివారణ చర్యలు చేపట్టారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకాలంలో ప్రతి ఒక్కరూ స్వచ్ఛత పాటించాలని, ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా పరిశుభ్రంగా ఉంచు కోవాలని, నీటితొట్లపై దోమలు చేరకుండా మూతలు బిగించుకోవాలని, దోమలు గుడ్లు పెట్టేందుకు ఏ మాత్రం ఆస్కారం లేకుండా పాత టైర్లు, కొబ్బరిబోండాలు, కుండీల్లో నీరు నిల్వలేకుండా జాగ్రత్త వహించాలన్నారు. డెంగ్యూ, మలేరియా నివారణకు ఇది అత్యంత కీలకం అని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ వెంకటేశ్వర్లు, ఏఎన్ఎంలు స్వప్న, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

# రత్న సాగర్ లో నవోదయ కోచింగ్

*చొప్పదండి ప్రభాతవార్త,*

చొప్పదండి పట్టణంలోని రత్నసాగర్ నవోదయ ఐఐటి కోచింగ్ సెంటర్ లో ఆగస్టు 4 నుండి నవోదయ కోచింగ్ ను ప్రారంభిస్తున్నట్లు రత్నం సాగర్ కోచింగ్ సెంటర్ వ్యవస్థాపకులు భక్తసాగర్ డైరెక్టర్ సంబోజి శేఖర్ తెలిపారు

**IN THE COURT OF THE HON'BLE X ADDL. CHIEF JUDGE; CCC AT: HYDERABAD**
**O.S. No. 287 of 2025**

Between:
**Ambaru Venkata Dasu Rao & 9 others ...Plaintiffs**
AND
**1. The Mandal Revenue Officer,** O/o The Mandal Revenue Officer, Asif Nagar, Hyderabad, Telangana State.
**2. 1. The Mandal Revenue Officer,** O/o The Mandal Revenue Officer, Bhongir, Yadadri, Telangana State.
**3. All Concerned. ...Defendants**
TO,
**ALL CONCERNED**

Please take notice that the above named Plaintiffs filed suit for Declaration to declare the Plaintiffs to the Suit Schedule "B" Property herein are the legal heirs of Late Sri Ambaru Venkata Prasada Rao and the same is stand posted to **07-08-2025** if anybody having any objection in the above suit, appear at 10:30 am. before this Hon'ble Court in person or by an Advocate, failing which the Hon'ble Court will proceed with the matter as per the law.

**SUIT SCHEDULE "B" PROPERTY**

All that the Suit Schedule "B" Property part and parcel of open Plot N. 547 (Residential Zone) in Sy. No. 514, admeasuring an extent of 160 Sq. Yds or equivalent to 133.76 Sq. mtrs, situated at "Temple City", Raigir Village (under Grampanchayath Vadaigudem), Bhongir Mandal, Nalgoda District, **bounded by: North :** Plot No. 546, **South :** Plot No. 548, **East :** 30' wide road, **West :** Plot No. 591.

//By order of the Hon'ble Court//

**V. SITA LAKSHMI BAI**
**Advocate**
# 12-5-55/3/1, Vijaypuri,
Tarnaka, Hyderabad-500017.
**Ph. No. 7416665082**

# రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ

*చిలుకూరు జులై 28 ప్రభాతవార్త*

అర్హులైన పేదలందరికీ నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిరంతర ప్రక్రియ అని ఆర్డిఓ సూర్యనారాయణ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో జరిగిన నూతన రేషన్ కార్డుల పంపిణీ క్రమంలో పాల్గొని లబ్ధిదారులకు పంపిణీ చేశారు. మండలంలో అర్హులైన 1218 మంది లబ్ధిదారులకు రేషన్ కార్డులు జారీ చేశారు అలాగే ఇప్పటికే ఉన్న కార్డులో మొత్తం 1463 మందిని నెంబర్ యాడింగ్ చేసినట్లు ఆయన తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్ కార్డు చాలా కీలకమైనదని ఆధార్ కార్డు కరెంటు వివిధ ప్రభుత్వ పథకాల అమలు వంటి అనేక కార్యక్రమాలకు రేషన్ కార్డు ఉపయోగపడుతుందని. తెలిపారు కేంద్ర రాష్ట్ర



ప్రభుత్వ పథకాలు గుర్తింపు కోసం ఎంతో ఉపయోగపడుతుందని వివరించారు. ప్రతి లబ్ధిదారుడికి నెలకు ఆరు కిలోల సన్న బియ్యం రేషన్ ద్వారా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు రేషన్ కార్డు ద్వారా ఇందిరమ్మ ఇండ్లు పింఛన్ వంటి అనేక సంక్షేమ పథకాలకు అర్హత వస్తుందని ఆర్డీవో స్పష్టం చేశారు ప్రతి ఒక్కరూ రేషన్ కార్డులను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు ఇంకా కార్డు రాని వారు ఉంటే సమీపంలోని మీసేవ కేంద్రంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ధ్రువ కుమార్ ఎంపీడీవో గిరిబాబు ఆర్ఐలు సీతయ్య శ్వేత కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నాయకులు గీత వెంకటేశ్వర్లు. ప్రధాన కార్యదర్శి పిండ్రాతి హనుమంతరావు.బేతవోలు పిఎసిఎస్ చైర్మన్ బజ్జూరి రవీందర్ రెడ్డి చిలుకూరు కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఎస్. కె సొంధుమియా ఎస్. కె హస్మ దొంతగాని నరసింహారావు అలస కాని వెంకటయ్య సిపిఐ మండల కార్యదర్శి మండవ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ తోటల సాగుతో అధిక ఆదాయం

*నడిగూడెం, జూలై 28, ప్రభాతవార్త:*

దీర్ఘ కాలం పంట అయినా ఆయిల్ పామ్ తోటలను సాగుచేసి నెల నెల నికర ఆదాయం పొందాలని పతంజలి ఆయిల్ పామ్ కంపెనీ కోదాడ డివిజన్ ఫీల్డ్ ఆఫీసర్ వెంకట్ అన్నారు. సోమవారం కర్వీరా ల గ్రామంలో కడకంచి కమలమ్మ వ్యవసాయ క్షేత్రం లో నూతనంగా ఆయిల్ పామ్ సాగు చేస్తున్న సందర్భంగా మేఘ ప్లాంటేషన్ కార్యక్రమం లో ఆయిల్ పామ్ మొక్కను నాటే కార్యక్రమం ను ప్రారంభించారు. ఈ సందర్భంగా అయనమాట్లాడుతూ ప్రస్తుతం మార్కెట్లో మంచి డిమాండ్ ఉన్న అయిల్ పామ్ తోటలను సాగు చేసినట్లు అయితే రైతులు ఆర్థికగా అభివృద్ధి చెందవచ్చు అని అన్నారు. ఆయిల్ పామ్ తోటనాటిన నాలుగవ సంవత్సరం నుంచి



దిగుబడి ప్రారంభమవుతుంది అని తెలిపారు.ఆయిల్ పామ్ సాగు చేసే రైతులకు ప్రభుత్వం బిందు సేద్యం, ఎరువులకి, అంతర పంటలకు రాయితీలు ఇస్తుందన్నారు. ఎరువులు మరియు అంతర పంటల యాజమాన్యానికి ఒక ఎకరానికి రూపాయలు 4200/ చొప్పున మొదటి నాలుగు సంవత్సరాలు ప్రోత్సాహకం గా డబ్బులు ఇవ్వబడుతుందని చెప్పారు.నమ్మకమైన నీటి వసతి గల రైతులు లాభదాయకమైన ఆయిల్ పామ్ పంటను సాగు చేసి, అధిక ఆదాయం పొందవచ్చునని తెలిపారు. ఒక ఎకరానికి దిగుబడి పది టన్నుల వరకు వస్తుందనీ మొదటి నాలుగు సంవత్సరాల వరకు అంతర పంటలుగా ప్రస్తుతం మార్కెట్లో బాగా డిమాండ్ ఉన్న కూరగాయలను, వాణిజ్య పంటలను సాగు చేయాలని రైతులకు సూచించారు.. ఆయిల్ పామ్ తోటలు సాగు చేయాలనుకున్నఆసక్తి గల రైతులు ఉద్యాన శాఖ అధికారులకు దరఖాస్తు చేయలని కోరారు.ఈ కార్యక్రమంలో పతంజలి ఆయిల్ పామ్ కంపెనీ క్షేత్ర సహాయకులు తొండల నరేష్ తో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

# హుజూర్‌నగర్ సభను జయప్రదం చేయాలి

*మునగాల జూలై 28 ప్రభాతవార్త*

పెన్షన్ల పెంపు హామీని నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ హుజూర్ నగర్ నిర్వహించనున్న సభను జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు వడ్డేపల్లి కోటేష్,వికలాంగుల పోరాట సమితి జిల్లా నాయకులు పేరెల్లి బాబు, రేవంత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని స్థానిక ఎస్సీ కాలనీ నందు ఎంఎస్పి మండల అధ్యక్షులు లంజపల్లి శీను ఆధ్వర్యంలో గ్రామంలో నిర్వహించినపెన్షన్ దారుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎన్నికల్లో రేవంత్ ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయకుండా విస్మరించడానికి నిరసిస్తూ



ఆగస్టు 1 న మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు హుజూర్నగర్ లో నిర్వహిస్తున్న సభను విజయవంతం చేయాలని వారు కోరారు. వికలాంగుల పెన్షన్ 4000 నుంచి 6000 వరకు వృద్ధులు వితంతులో ఒంటరి మహిళలు 2000 నుంచి 4వేల రూపాయల వరకు పెంచుతామని గతంలో కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చి ఓట్లు దండుకొని ప్రస్తుతం ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి రెండు సంవత్సరాలు గడుస్తున్నా నేటికీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ నెరవేర్చలేదన్నారు. నేడు మరలా స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజల్ని మోసం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వస్తుందనిఅన్నారు.ఈ కార్యక్రమంలో పెన్షన్ దారులు సోమపొంగు మైసమ్మ. ఈశ్వరి. ప్రసాదు. అనంత్ కాగితి. నాగరాజు. వెంకటమ్మ.కృష్ణ.నరసమ్మ. మంగమ్మ. బొడ్డు తిరపమ్మ. బండారు నాగమ్మ. కొమ్ము యశోద, ముత్తమ్మ. వెంకన్న. లంజపల్లి చిర్ర, రాముడు. తదితరులు పాల్గొన్నారు.

# ఈతవనం చెట్లు నాటి సంరక్షించాలి :ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్

*మునగాల జులై 28 ప్రభాతవార్త*

మండల పరిధిలోని రేపాల గ్రామ శివారులో ఈతవనం నందు స్థానిక గీత కార్మికులతో కలిసి ఎక్సైజ్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఈత చెట్లు ను స్థానిక ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో అంతరించిపోతున్న ఈత, తాటి చెట్ల పెంపకాన్ని చేపట్టేందుకు ప్రభుత్వమే భూమిని కేటాయించి ఈత వనాలను పెంచి సంరక్షి ంచే కార్యక్రమాన్ని స్థానిక గీత కార్మిక సొసైటీలకు అప్పగించిందని అన్నారు.దీనిలో భాగంగా రేపాల గ్రామంలో ఈతవనం పెంపకం కోసం చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. నేలమర్రి గ్రామంలో ఈత చెట్లు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సై రామకృష్ణ, ఏపీవో శైలజ, టెక్నికల్ అసిస్టెంట్ శేఖర్, పంచాయతీ కార్యదర్శి బ్రహ్మారెడ్డి, ఎక్సైజ్ పోలీస్ సిబ్బంది, స్థానిక



గీత కార్మిక సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## పరీక్ష ఫీజు చెల్లించాలి

*నడిగూడెం, జూలై 28, ప్రభాతవార్త:*

తెలంగాణ ఓపెన్ టెన్త్, ఇంటర్మీడియట్లో ఫెయిల్ అయిన అభ్యాసకులు ఆగస్టు 5 లోపు పరీక్ష ఫీజు చెల్లించాలని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, కోఆర్డినేటర్ ఎం. శ్రీనివాస్ తెలిపారు. గత సంవత్సరం, అంతకుముందు విద్యా సంవత్సరంలో అడ్మిషన్ పొంది ఫెయిల్ అయిన అభ్యాసకులు సెప్టెంబర్ లో జరిగే సప్లమెంటరీ పరీక్షలు రాసేందుకు పరీక్ష ఫీజు ఆగస్టు 5 లోపు చెల్లించాలన్నారు. పదవ తరగతి ఒక్క సబ్జెక్టుకు 100 రూపాయలు, ఇంటర్మీడియట్ సబ్జెక్టుకు 150 రూపాయలు మీసేవ కేంద్రాల్లో చెల్లించి రసీదును పాఠశాల కార్యాలయంలో అందజేయాలన్నారు. వివరాలకు మొబైల్ నెంబర్ 955 3543 180 కు సంప్రదించాలన్నారు.

## క్రీడల నిర్వహణకు ఏర్పాట్లు

*నడిగూడెం, జూలై 28, ప్రభాతవార్త:*

విద్యార్థులు క్రీడల్లో రాణించే విధంగా ప్రతి సంవత్సరం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పలు రకాల క్రీడలను నిర్వహిస్తుంది. మూడు విభాగాలలో ఈ పోటీలను నిర్వహించేందుకు విద్యాశాఖ కమిషనర్ షెడ్యూల్ ప్రకటించారు. అండర్ 14, అండర్ 17 విభాగాలలో పాఠశాల విద్యార్థులు, అండర్ 19 విభాగంలో ఇంటర్ విద్యార్థులకు పోటీలు జరుగుతాయి. మండల, జిల్లా, జోనల్ స్థాయిలో ఈ పోటీలను నిర్వహిస్తారు. ముందుగా మండల స్థాయిలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు క్రీడలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన విద్యార్థులను జిల్లా స్థాయికి ఎంపిక చేస్తారు. ఆ తర్వాత జోనల్ స్థాయిలో క్రీడలు నిర్వహించి ప్రతిభ చాటిన విద్యార్థులను రాష్ట్రస్థాయికి ఎంపిక చేస్తారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పోటీలు ఆగస్టు మొదటి, రెండవ వారాలలో మండల స్థాయిలో నిర్వహించి ఆగస్టు మూడో వారంలో జిల్లాస్థాయిలో నిర్వహిస్తారు. సెప్టెంబర్ రెండో వారంలో జోనల్ స్థాయిలో సెప్టెంబర్ చివరి వారంలో రాష్ట్రస్థాయి పోటీలను నిర్వహించేలా విద్యాశాఖ షెడ్యూల్ నిర్ణయించింది. తేదీలను ప్రకటించాల్సి ఉంది. తేదీలు ప్రకటించగానే క్రీడలను నిర్వహించనున్నారు. సూర్యాపేట జిల్లాలో 998 పాఠశాలలు, నల్గొండ జిల్లాలో 1483 పాఠశాలలు, యాదాద్రి భువనగిరి జిల్లాలో 488 పాఠశాలలు ఉన్నాయి. విద్యార్థులు పోటీల్లో పాల్గొనేందుకు ఇప్పటి నుంచే సిద్ధమవుతున్నారు.

## రణభేరి విజయవంతానికి ప్రచారం

*నడిగూడెం, జూలై 28, ప్రభాతవార్త:*

హైదరాబాదులో ఆగస్టు 3న నిర్వహించే వైశ్య రాజకీయ రణభేరిని విజయవంతం చేయాలని ఆ సంఘం నాయకులు గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. కరపత్రాలు, పోస్టర్లతో గ్రామ గ్రామాన ప్రచారం చేస్తున్నారు. మండల, గ్రామస్థాయిలో సమావేశాలు నిర్వహించి రణభేరికి అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరుతున్నారు. జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు వెంపటి వెంకటేశ్వరరావు, జిల్లా నాయకులు ఆధ్వర్యంలో ప్రచారం వేగవంతం చేశారు. ఆర్యవైశ్యుల సమస్యల పరిష్కారానికి అంతా ఐక్యతతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

## ఆర్యవైశ్యులంతా రణభేరి సభలో పాల్గొనాలి

*మేళ్లచెరువు జూలై 28 ప్రభాతవార్త*



మండలకేంద్రమైన మేళ్లచెరువులో సోమవారం జరిగిన ఆర్యవైశ్యుల సమావేశంలో జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరరావు మాట్లా డుతూ ఆగష్టే 3వ తేదీన హైద్రాబాద్ ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో జరిగే రాష్ట్ర స్థాయి ఆర్యవైశ్య రాజకీయ రణభేరి సభలో ఆర్యవైశ్యులంతా పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. వాల్ పోస్టర్లను, కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాలలో ఆర్యవైశ్యసంఘ పెద్దలు గరిణె శ్రీధర్,ఓరుగంటి పురుషోత్తం,నూనె నాగన్న,ఓరుగంటి నర్సింహారావు, వరగాని నాగరాజు,గోళ్ల సంగయ్య,దాసా మధుసూదన్‌రావు,తవ్వ నర్సింహారావు, ధనుంజయ,వూటుకూరు లక్ష్మీపతి,వంగవేటి సాయిబాబా,కటకం కేశవరావు, గుండా జగన్మోహన్‌రావు, నకిరెకంటి గురునాధం,కొప్పురావూరి విజయ శంకర్, సుబ్రహ్మణ్యం, వంకాయల గురునాధం,మారం అమరప్రసాదరావు, సత్యనారాయణ,దామెర సాయి,చక్క గోపి,నాళ్ల రామారావు,కృష్ణ,బొడ్డు మల్లికార్జున్‌రావు,గోళ్ల సతీష్,రాచమడుగు సు ధాకర్‌తోపాటు అధిక సంఖ్యలో స్థానిక ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు కట్టివ్వాలి

భువనగిరి రూరల్ జూలై 28 ప్రభాతవార్త :

అరుకులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు కట్టివ్వాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నరసింహ అర్హులైన లబ్ధిదారులతో కలిసి సోమవారం జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భువనగిరి మండలం ముత్యాలపల్లి గ్రామంలో పూర్తిగా ఇల్లులేని వారు, ఒకే ఇంట్లో రెండు మూడు కుటుంబాలు నివసిస్తున్నవారు ,రేకులు, గుడిసెలు వేసుకొని నివసించే కుటుంబాలు ఇందిరమ్మ ఇండ్లకు అప్లై చేసుకున్నప్పటికీ ప్రయోజనం లేకుండా పోయిందని, అర్హులైన నిరుపేద లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు అర్హులైన నిరుపేదలకు



ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు కల్లెం లక్ష్మీ నరసయ్య,సిలువేరు ఎల్లయ్య, అర్హులైన లబ్ధిదారులు బోదాసు మనెమ్మ ,పల్లపు ఎల్లమ్మ , బోదాసు తులసి, బోదాసు అంకిత తదితరులు పాల్గొన్నారు.

## భువనగిరి వార్త

## మెడల్స్ సాధించిన క్రీడాకారులకు సన్మానం

భువనగిరి రూరల్ జూలై 28 ప్రభాతవార్త



:యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన క్రీడాకారులు జులై 26న హైదరాబాద్ సరూర్నగర్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి తైక్వాండో ఛాంపియన్షిప్ పోటీలలో పాల్గొని గోల్డ్,సిల్వర్, బ్రాంజ్ మెడల్స్ సాధించిన క్రీడాకారులకు సోమవారం పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ రమేష్ ఆధ్వర్యంలో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ క్రీడలు శారీరక దారుఢ్యం తో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ లు, స్టేషన్ సిబ్బంది, కోచ్ లు ఎరుపుల శివప్రసాద్, గుర్రం రాధా పాల్గొన్నారు.

# ప్రజావాణి సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

భువనగిరి , జులై 29 ప్రభాతవార్త:

ప్రజావాణి లో వచ్చిన అర్జీలకు సత్వర పరిష్కారం కోసం చర్యలు చేపట్టాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల ప్రజల నుండి 81 అర్జీలను, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ జి.వీరా రెడ్డి , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఏ.భాస్కర్ రావు లు కలిసి అర్జీలను స్వీకరించారు. సంబంధిత అధికారులు దరఖాస్తులను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలన్నారు. అందులో రెవిన్యూ శాఖ 59,జిల్లా పంచాయతీ శాఖ 9,జిల్లా సంక్షేమ శాఖ 3, మున్సి పాలిటీ 3, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ 2,జిల్లా విద్యా శాఖ 2, సర్వే ల్యాండ్స్ , అటవీ శాఖ, విద్యుత్ శాఖలకు ఒక్కొకటి చొప్పున ప్రజల



నుంచి ఆర్జీలను స్వీకరించారు. వివిధ శాఖలకు వచ్చిన దరఖాస్తులను తక్షణమే పరిశీలించి ప్రజల సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ శోభా రాణి, హౌసింగ్ పి.డి విజయ సింగ్,వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## రైతులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

అడ్డగూడూరు, జూలై 28, ప్రభాత వార్త:

రైతులకు ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన తర్వాత నెరవేర్చకుండా రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో సోమవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పాలనలో రైతన్నలకు సకాలంలో రైతుబంధు అందేదని రేవంత్ రెడ్డి సర్కార్ రెండు సార్లు రైతు భరోసా ఎగ్గొట్టిందన్నారు. రైతులందరికీ రుణమాఫీ కాలేదని ఉదాహరణగా అడ్డగూడూరు సహకార బ్యాంకులో రుణాలు పొందిన 370 మంది రైతులకు రుణమాఫీ కాలేదని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి చెప్పేదొకటి చేసేది ఒకటి రైతులకు మాయమాటలు చెప్పి పబ్బం గడుపుతున్న చేతగాని దద్దమ్మ ప్రభుత్వం అని ఆయన విమర్శించారు. బీఆర్ఎస్ హయంలోని అడ్డగూడూరు మండలం ఏర్పాటయిందన్నారు. మానాయకుంట నుండి చౌల్లరామారం బీటి రోడ్డు పనులు ఎందుకు ఆగిపోయాయో కాంగ్రెస్ నాయకులు సమాధానం చెప్పాలని అన్నారు. ఈనెల 30న పాటిమట్ల ఎక్స్ రోడ్ లో లక్ష్మీ నరసింహ ఫంక్షన్ హాల్లో అడ్డగూడూరు, మోత్కూర్ మండలాల బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.



ఈకార్యక్రమానికి సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి, తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరవుతున్నందున మండలంలోని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మాజీ మార్కెట్ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్రనాథ్, మాజీ ఎంపీపీ దర్శనాల అంజయ్య, పట్టణ అధ్యక్షులు నాగులపల్లి దేవగిరి, నాయకులు గూడెపు పరమేష్, గజ్జెల్లి రవి, కన్నబోయిన ఎలేందర్, పూజారి సైదులు, అయోధ్య, మల్లయ్య, నరేందర్, నర్సిరెడ్డి, పరుశరాములు, నవీన్, పరమేష్, భరత్, సోమన్న, బాబు తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ యూత్ ప్రెసిడెంట్ గా.బండిసాయి గౌడ్

బొమ్మలరామారం జూలై 28 ప్రభాతవార్త



: యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండల కేంద్రంలోని హనుమాన్ యువసేన నూతన అధ్యక్షునిగా కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా బండి సాయి గౌడ్ ను సోమవారం ఎన్నుకున్నారు ఉపాధ్యక్షుడిగా గుర్రాల జలంధర్ రెడ్డి ని మరియు కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ హనుమాన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రానున్న రోజుల్లో సేవా కార్యక్రమాలు చేస్తామని గ్రామ అభివృద్ధిలో పాలు పంచుకుంటామని గ్రామానికి అవసరమైన వాటిపై యూత్ తరపున పోరాటం చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో నాగిరెడ్డి ప్రేమ్ రెడ్డి. బండి భాస్కర్ అలియాస్ చోటుగౌడ్. కుశంగల భాస్కర్. నరేష్ చారి. నరేష్ బండి మధు గౌడ్ కుశంగల అనిల్ కుమార్. చరణ్ రెడ్డి. రాంపల్లి మధు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఫీజు బకాయిలు విడుదల చేయాలని మహాధర్నా

భువనగిరి రూరల్ జూలై 28 ప్రభాతవార్త :

విద్యార్థుల ఫీజు బకాయిలు వెంటనే చెల్లించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు,రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య ఆదేశానుసారం తెలంగాణ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్ ఆధ్వర్యంలో సోమవారం వేలాదిమంది విద్యార్థులతో ప్రభుత్వ కళాశాల నుండి ప్రిన్స్ చౌరస్తా వరకు ర్యాలీ, రాస్తారోకో నిర్వహించారు. ధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గువ్వల భరత్ కుమార్ మాట్లాడుతూ 8 వేలకోట్ల స్కాలర్షిప్ ఫీజు బకాయిలు ఇవ్వకుండా పేద విద్యార్థులను విద్యకు దూరం చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని, అధికారంలోకి వచ్చిన 100రోజుల్లోనే విద్యార్థుల సమస్యలన్నీ పరిష్కరిస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి అధికారం చేపట్టి18 నెలలు గడుస్తున్నప్పటికీ విద్యార్థుల సమస్యలు పట్టించుకోకపోవడం బాధాకరమని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం



స్పందించి వెంటనే విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. లేనియెడల పెద్ద ఎత్తున ధర్నాలు, రాస్తారోకోలు చేసి ప్రభుత్వ తీరును ఎండగడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే సత్యనారాయణ, సామాజికవేత బట్టు రామచంద్రయ్య, బీసీ సంఘం నాయకులు ఎడ్ల మహాలింగం, అరుణ్ నాయక్, నల్ల గుణవర్ధన్, చిల్లర రాకేష్, సందీప్, నగేష్ యాదవ్, గిరిధర్, లోకేష్, తరుణ్ తేజ్, శిరీష,మనీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటించాలి

### వైద్యాధికారి యాట బిందు

మోతె జులై 28 ప్రభాత వార్త.



.ప్రతి ఒక్కరూ వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని వైద్యాధికారి బిందు అన్నారు. సోమవారం మండల పరిధిలోని మామిళ్లగూడెం, ఉర్లుగొండ ఉన్నపాఠశాలలో విద్యార్థులకు పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహన కల్పించారు. విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం వల్ల అంటువ్యాధులు వ్యాపించవని, వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉంది కావున ప్రతి ఒక్కరూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గౌతమి, ప్రధానోపాధ్యాయుడు రామ నరసయ్య, టీచర్లు కవిత, నళిని, ఏఎన్ఎం లు నిర్మల, ఫణిజారాణి, ఆశ వర్కర్లు శ్రీలత ,సుభద్ర ,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కేహెచ్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేత

ఆత్మకూరు(ఎం), జూలై 28 ప్రభాతవార్త:

మండల పరిధిలోని కామునిగూడెం గ్రామానికి చెందిన లోడి లక్ష్మమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న కేహెచ్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారంతో అందజేసిన రూ.5000 వేల రూపాయలను సోమవారం స్థానిక బిఆర్ఎస్ నాయకులు మృతురాలి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బీసు చందర్ గౌడ్, ఆత్మకూర్ తాజా మాజీ ఎంపీటీసీ యాస కవిత ఇంద్రారెడ్డి, ఆత్మకూర్ పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు కోరే వెంకన్న, నాయకులు కోరే బిక్షపతి, ఎండి అజీముద్దీన్, నాతి రాజు గౌడ్, సోలిపురం ఉపేందర్ రెడ్డి, ఎలిమినేటి ఎల్లేందర్, లోడి మధు, కొండపల్లి అబ్బసాయిలు, లోడి మెంబర్ మల్లయ్య, లోడీ పరశురాములు, సోలిపురం శ్రీనివాస్ రెడ్డి, మాద బిక్షపతి, తీగల రాములు, లోడి పెంటయ్య, కొమ్మరాజుల శ్రీను, మాద బిక్షపతి, లోడి ఉపేందర్, వరికుప్పల మల్లేష్, లోడి మల్లయ్య, లోడి మధు, లోడి స్వాములు, లోడి మల్లేష్, లోడి శ్రీశైలం, లోడి అయితయ, బీసు శంకరయ్య, లోడి కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

# చేయూత పెన్షన్‌దారుల నియోజవర్గస్థాయి సమావేశం

చండూరు,28జూలై,ప్రభాతవార్త:

రాష్ట్ర ముఖ్యమంత్రి ఎలక్షన్‌ముందు తమ పార్టీ మేనిఫెస్టోలో చేయూత పెన్షన్‌దారులకు పెన్షన్ పెంచుతామని హామీ ఇచ్చి నేటికీ పట్టించుకోవడంలేదని వెంటనే పెన్షన్లు పెంచాలని ఎమ్మార్పిఎస్ మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జ్ మేడి శంకర్‌మాదిగ అన్నారు.ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షుడు ఆకారపు ఏసుమాదిగ అధ్యక్షతన ఎమ్మార్పిఎస్,విహెచ్‌పిఎస్ చేయూత పెన్షన్‌దారుల మునుగోడు నియోజవర్గస్థాయి సమావేశం సోమవారం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా శంకర్‌మాదిగ హాజరై మాట్లాడుతూ మంద కృష్ణమాదిగ పిలుపు మేరకు పెన్షన్‌దారుల పెన్షన్ పెంచాలని మరో



ఉధ్యమానికి శ్రీకారం చుట్టాలని పిలుపునిచ్చారు.వికలాంగులకు,వృద్ధులకు,వితంతవులకు చేనేత,కల్లుగీత,బీడి కార్మికులకు, ఒంటరి మహిళలకు పెన్షన్లు పెంచుతామని హామీ ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్నా పెన్షన్‌దారుల సమస్యలు పట్టించుకోవడంలేదన్నారు.

ఆగష్టు 13న హైద్రాబాద్ ఎల్బీ స్టేడియంలో జరిగే పెన్షన్‌దారుల మహాగర్జన విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో ఎమ్మార్పిఎస్ జిలాలన కార్యదర్శి నల్లగంటి రమేష్,బరిగల లింగయ్య,ఎంఎస్పీమండల అధ్యక్షుడు కురుపాటి శంకర్,మునుగోడు ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షుడు పందుల అంజయ్య,వికలాంగుల మండల అధ్యక్షుడు ఆకారపు వెంకన్న,

తలారి సహదేవులు,మ్యాతరి రాములు,ముత్యాలు,కొండ అలివేలు,ఎమ్మార్పిఎస్ పట్టణ అద్యక్షుడు ఇరిగి చరణ్,నరేష్,నరసింహ,లింగయ్య,వంశి,నరసింహ ,శంకర్,ఎమ్మార్పిఎస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.




## 1న హుజూర్‌నగర్‌లో చేయూత పెన్షన్‌దారుల సదస్సు

హుజూర్‌నగర్‌టౌన్ జూలై 28 ప్రభాతవార్త



నియోజకవర్గకేంద్రమైన హుజూర్‌నగర్ పట్టణంలో జిల్లా చేయూత పెన్షన్‌దారుల సదస్సు ఆగష్ట్ 1న నిర్వహిస్తున్నామని ఈ సదస్సుకు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ హాజరవుతున్నారని వికలాంగులు, అన్ని వర్గాల పింఛన్‌దారులు సదస్సుకు హాజరై విజయవంతం చేయాలని వికలాంగుల హక్కుల పరిరక్షణసమితి రాష్ట్ర అధ్యక్షుడు గిద్దె రాజేష్ పిలుపునిచ్చారు. సోమవారం హుజూర్‌నగర్ పట్టణంలోని టౌన్‌హాల్‌లో నిర్వహించిన వికలాంగుల హక్కుల పరిరక్ష ణ సమితి నియోజకవర్గ స్థాయి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు వికలాంగుల పెన్షన్ రూ.6 వేలు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, గీత, బీడీ కార్మికులకు రూ.4 వేల పెన్షన్ అందించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో వికలా ంగుల బ్యాక్‌లాగ్ ఉద్యోగులను భర్తీ చేయాలని, అలాగే ఆర్టీసి బస్సులలో ఉచిత ప్రయాణం కల్పించాలని కోరారు. మహిళ శిశు సంక్షేమశాఖ నుంచి విక లాంగుల సంక్షేమశాఖను వేరు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర రాజధాని హైద్రాబా ద్‌లో 13న నిర్వహించే ఏబిసిడి వర్గీకరణ సాధించిన ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలోనిర్వహించే చేయూ త పింఛన్‌దారుల మహాగర్జన రాష్ట్ర సదస్సుకు వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో వికలాంగుల హక్కుల సంఘం రాష్ట్ర ఉపా ధ్యక్షులు కొల్లూరి వీరయ్యబాబు,జాతీయ ప్రధాన కార్యదర్శి గడ్డం ఖాసిం,జిల్లా అధ్యక్షులు చింతా సతీష్,నాయకులు ఇందిరాల పిచ్చయ్య,పొనుగుపాటి లక్ష్మణ్‌రావు,రూపారాణి,పుల్లయ్య,కాలం శ్రీనివాస్,గోగుల శేఖర్‌రెడ్డి,చారి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు,యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

గట్టుప్పల్,28జూలై,ప్రభాతవార్త:

విద్యార్థులు,యువత చెడు వ్యసనాలకు లోనుకావద్దని,వాటిబారిన పడితే భవిష్యత్తు నాశనం అవుతుందని గట్టుప్పల్ ఎస్ఐ సంజీవరెడ్డి అన్నారు.సోమవారం స్థానిక జెడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థులకు వివిధ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎస్ఐ సంజీవరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు డ్రగ్స్ వినియోగం, పిఓసిఎస్ఓ చట్టం,సైబర్‌నేరాలు, ఆన్‌లైన్ మోసాలు, మహిళలపై జరిగే నేరాలువంటి అంశాలపై వివరించారు.డ్రగ్స్ వాడకంవల్ల కలిగే అనర్థాలు,దుష్ప్రభావం,మహిళలపై నేరాలు,వాటిపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను



తెలియజేశారు.సైబర్ నేరాలు జరిగితే1930నంబర్‌కు కాల్ చేయాలని తెలిపారు.ఆన్‌లైన్ గేమ్,బెట్టింగ్‌లకు లోను కావద్దని,మంచి నడవడికతో ఉండాలని,కష్టపడి చదివి ఉన్నత స్థానాలను చేరుకోవాలని,లక్ష్యం ఎంచుకుని ఆ దిశగా కృషి చేయాలన్నారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో నైతిక విలువలు పెంపొందించడంతోపాటు భద్రతపై అవగాహన కల్పిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్‌మాస్టర్, ఉపాద్యాయులు,హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు, కానిస్టేబుల్ సత్యనారాయణ,డ్రైవర్ ప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

## మర్రిగూడ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్‌పై ఫిర్యాదు...విచారణ





మర్రిగూడ,28జూలై,ప్రభాతవార్త:

మర్రిగూడ మండల కేంద్రం మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్‌పై ఇటీవల ఇచ్చిన ఫిర్యాదు మేరకు తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ డైరెక్టర్ దుర్గాప్రసాద్,ఏఎస్ఓ సుధాకర్ సోమవారం విచారణ నిర్వహించారు.మాజీ ఎంపిపి అనంతుల రాజుగౌడ్ రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీకి ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేసిన ప్రిన్సిపాల్ శివస్వరూపరాణిపై విచారణ జరిపి చర్యలు తీసుకోరడంతో అధికారులు విచారణ చేపట్టారు.ఈ సందర్భంగా వారు మోడల్ స్కూల్ పరిసరాలను,తరగతిగదులను,విద్యార్థుల బోధన,వంటగదులను పరిశీలించారు.మద్యాహ్న భోజనాలను రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు.స్కూల్ ఆవరణలో మాజీ ఎంపిపి అనంతుల రాజుగౌడ్ విచారణకు వచ్చిన అధికారులతో మాట్లాడుతూ తాను రాష్ట్ర డైరెక్టర్ ,ప్రిన్సిపల్ సెక్రటరీతో ఫిర్యాదు చేసిన నిధులపై పూర్తి విచారణ జరిపి చర్య తీసుకోవాలని వారితో చర్చించడం కొసమెరుపు.

## మర్రిగూడ ట్రాన్స్‌కో ఏఈగా పదవి బాధ్యతలు చేపట్టిన ఆర్.సందీప్

మర్రిగూడ,28జూలై,ప్రభాతవార్త:

మర్రిగూడ ట్రాన్స్‌కో ఏఈగా పదవి బాధ్యతలు చేపట్టారు.ఈయన గద్వాల్‌నుంచి నేరుగా మర్రిగూడకు బదిలీ అయ్యారు.ఈ నెల 11నుండి పదవి బాధ్యతలను పూర్తిస్థాయిలో తీసుకున్నట్లు ఆలస్యంగా తెలిసింది.

## ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

తల్లాడ, జులై 28, ప్రభాతవార్త

ప్రజలు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సెక్రటరీ వెంకటేశ్వరరావు సూచించారు. సోమవారం అన్నారుగూడెం గ్రామంలో చేస్తున్నపారిశుద్ధ్య పనులను ఆయన దగ్గరుండి పర్యవేక్షి ంచారు. వీధి వీధిని శుభ్రం చేస్తూ మురికి నీటిని తొలగించడంతో పాటు బ్లీచింగ్ చల్లటం, దోమలు వృద్ధి చెందకుండా ఆయిల్ బాల్స్ వేస్తున్నారు.

## సైబర్ నేరాలపై చైతన్యవంతంగా ఉండాలి:

హాలియా, ప్రభాతవార్త, జూలై 28:



ప్రజలు సైబర్ నేరాలపై అవగాహనతో చైతన్యవంతంగా ఉండాలని హాలియా ఎస్సై సాయి ప్రశాంత్ అన్నారు. సోమవారం అనుముల మండలంలోని మారేపల్లి గ్రామంలో మిషన్ పరివర్తన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ నేడు అనేక రకాలుగా సైబర్ నేరాలకు పాల్పడుతున్నారని వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎట్టి పరిస్థితుల్లోనూ వారి వలలో పడవద్దు అన్నారు. వాహనదారులు మోటార్ వాహన చట్టం ప్రకారం అవసరమైన డాక్యుమెంట్లపై అవగాహన కల్పించి తప్పనిసరిగా కలిగి ఉండాలని సూచించారు. ప్రజల్లో పోలీస్ వ్యవస్థ పై విశ్వాసం పెంపొందించేలా ప్రజా సహకారం అవసరమన్నారు. ప్రజల్లో చట్టాల పట్ల అవగాహన, భద్రత పట్ల బాధ్యత పెరిగేలా చేయడమే లక్ష్యంగా మిషన్ పరివర్తన కార్యక్రమం ఎస్పీ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వారి వెంట హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## ఎం.జి.యుకు తెలంగాణ విద్యా కమిషన్

. నార్కెట్పల్లి ప్రభాతవార్త జూలై 28

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ను తెలంగాణ విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి రిటైర్డ్ ఐఏఎస్ మరియు కమిషన్ సభ్యులు ఆచార్య పిఎల్ విశ్వేశ్వరరావు, డా చారకొండ వెంకటేష్, కె జోష్ణ శివారెడ్డిలు నేడు సందర్శించనున్నట్లు రిజిస్ట్రార్ ఆచార్య అల్వాల రవి తెలిపారు. ఉదయం 10:30 నుండి సెమినార్ హాల్ వేదికగా విశ్వవిద్యాలయ భాగస్వాములతో విద్యాంశాలపై చర్చించనున్నారు. ఉదయం ఉప కులపతి ఆచార్య ఖాజా అల్తాఫ్ హుస్సేన్ తొలి ప్రసంగంతో మొదలై, విద్యార్థి సంఘాల నాయకులు, ప్రిన్సిపాల్ లు, అధికారులు, అఫీలేటెడ్ కళాశాల యాజమాన్యాలు, కాంట్రాక్టర్ అధ్యాపకులు, పార్ట్ టైం అధ్యాపకులు, ఔట్సోర్సింగ్, నాన్ టీచింగ్ ఉద్యోగులు, జర్నలిస్టులు, విద్యార్థుల తల్లిదండ్రుల తో, ప్రజా సంఘాలు విద్యావేత్తలతో విద్యా కమిషన్ బృందం ముచ్చటించనున్నారు. విద్యా సంబంధిత అంశాల చర్చ ద్వారా నాణ్యమైన విద్యను అందించే ఉద్దేశంతో నిర్వహించనున్న కార్యక్రమానికి సూచనలు సలహాలతో భాగస్వాములు హాజరు కావచ్చునని రిజిస్ట్రార్ తెలిపారు.

## ఉపాది హామీ సామాజిక తనిఖీ ప్రారంభం



మేళ్లచెరువు జూలై 28 ప్రభాతవార్త

మండలంలోని మేళ్లచెరువు, వెంకటరామాపురం, వేపలమాదారం, కందిబండ, నల్లబండగూడెం, రేవూరు, రామాపురం, రామాంజనేయతండా,హేమ్లతం డా గ్రామాలలో సోమవారం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 2024..25 పనులను సామాజిక తనిఖీ బృందం అధికారులు సోష ల్ అడిట్ కార్యక్రమాలను, తనిఖీ కార్యక్రమాలను ప్రారంభించారు. సంవత్సరకాలం నుంచి ఉపాధి హామీలో జరిగిన పనులను తనిఖీ చేస్తున్నారు. ఈ కార్యక్రమాలలో కన్నెకంటి శైలజ,కొలపాక సురేంద్రబాబు,అల్లుబెల్లి సందీప్‌రెడ్డి,మహ్మద్ అబ్దుల్ ఫరీద్,ఆకాశపు పవన్‌కుమార్,పందిళ్లపల్లి గురవారెడ్డి,షేక్ రషీద్,బండి రామకృష్ణ,కాంపాటి వెంకటేశ్వర్లు,దొంతగాని శ్యాంకుమార్,చక్కర రాజశేఖరరెడ్డి,కనిశెట్టి నాగేంద్రబాబు,రాంబాబు,కృష్ణవేణి,అశ్విని,కృష్ణ,సైదావతి,వెంకటరెడ్డి,కరుణ,బోయనాయక్,వీరయ్యతోపాటు డీఆర్‌పిలు,గ్రామప్రజలు, జాబ్‌కార్డుదారులు పాల్గొన్నారు.

# వానకాలం సాగు చేస్తున్న పత్తి పొలాల పరిశీలన

**మండల వ్యవసాయ అధికారి పురుషోత్తం...!!**

**ప్రభాతవార్త కేతేపల్లి జూలై 28** ఈ రోజు కొండకిందిగూడెం గ్రామంలో ప్రస్తుతం వానాకాలం సాగుచేస్తున్న పత్తి పొలాలను మండల వ్యవసాయ అధికారి పురుషోత్తం వ్యవసాయ విస్తరణ అధికారి నాగరాజు గారితో కలసి పరిశీలించటం జరిగింది,ప్రస్తుతం పత్తి పంట విత్తనాలు వేసి 4560 రోజుల దశలో ఉంది, గత వారం రోజులుగా కురిసిన వర్షాల వలన ప్రత్తి పంటలో ఎక్కడైనా వడలు తెగులు గమనించిన యడల తెగులు సోకిన మొక్కల మొదళ్ల తడిచేలా 3 గ్రాముల కాపర్ ఆక్సీ క్లోడ్ మందును లీటర్ నీటికి కలిపి వారం రోజుల వ్యవధిలో రెండు సార్లు మొక్కల మొదల్లు చుట్టూ పోయాలి. అలాగే పంట త్వరగా కొలికోవటానికి నీటిలో కరిగే ఎరువులనా మల్టీ రీ13.0.45 లేదా 10గ్రాముల యూరియా లీటర్ నీటికి కలిపి వారం రోజుల వ్యవధిలో రెండుసార్లు పోషకాలను పంటలపై పిచికారీ చేయాలి, అదేవిధంగా ప్రత్తిలో రసం పీల్చు పురుగుల నివారణకు ఏసీట్ఫ్ 1.5గ్రా లేదా ఇమిడాక్లోప్రిడ్ 0.3 మి.లీ. లేదా ఏసీటమీప్రిడ్ 0.2 గ్రా. లేదా థయోమిథ గ్జామ్ 0.2 గ్రా. లేదా ఫిప్రోనిల్ 2.0 మి.లీ. లీటర్ నీటికి కలుపుకొని పిచికారీ చేయాలి,ఎరువుల సరఫరా.అదేవిధంగా పాస్ కేతేపల్లి అరస్కొ



ఇనుపాముల నందు రైతులకు ఎరువుల సరఫరా పర్యవేక్షించటం జరిగింది. అదేవిధంగా మండలంలో ప్రస్తుతం వ్యవసాయ అవసరతలకు కావలిసిన యూరియా కాంప్లెక్స్ ఎరువులు మండల పరిధిలోని పాస్కొ /అరస్కొ/ అండమ్స్ ప్రైవేట్ ఎరువుల షాపులలో అందుబాటులో ఉన్నవి కావున రైతు సోదరులకు తెలియపరచ నైనది, ఈ క్షేత్ర పర్యటనలో ఏవో పురుషోత్తం, ఏఈ ఓనాగరాజు, రైతులు కందుకూరి మోషయ్య, శ్రీను, రేణుక పాల్గొన్నారు.

# మంత్రుల పర్యటనను విజయవంతం చేయాలి

**మండలానికి 1349 నూతన రేషన్ కార్డులు మంజూరు**

**కట్టంగూర్, జూలై 28, ప్రభాతవార్త** పేద ప్రజలు ఏళ్లుగా ఎదురుచూస్తున్న నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని పురస్కరించుకొని నేడు కట్టంగూరు మండలకేంద్రంలో నిర్వహించే ముగ్గురు మంత్రుల పర్యటనకు మండల వ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు భారీ సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పెద్ది సుక్కయ్య గౌడ్, మాజీ జెడ్పిటిసిలు మాద యాదగిరి, సుంకరబోయిన నరసింహ యాదవ్ పిలుపునిచ్చారు. సోమవారం సాయంత్రం కట్టంగూర్ సంత మైదానం లో మంత్రుల పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి బీఆర్ఎస్ 10 ఏళ్ల అధికారంలో ఉన్న పేదలకు రేషన్ కార్డులు పంపిణీ చేయకుండా మభ్యపెట్టిందని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ప్రజా పాలన కొనసాగుతుందని, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సన్న బియ్యం పంపిణీతో పాటు అర్హులైన పేదలందరికీ నూతన రేషన్ కార్డులను పంపిణీ చేయడం జరుగు తుందన్నారు. మంగళవారం మధ్యాహ్నం రెండు గంటలకు కట్టంగూరు మండల కేంద్రంలోని సంతమైదానంలో జరిగే రేషన్ కార్డుల పంపిణీ సభకు జిల్లా ఇన్చార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పౌరసరఫరాల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఆర్ అండ్ బి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశములు ముఖ్య అతిథులుగా హాజరుకానున్నట్లు తెలిపారు. నియోజకవర్గ స్థాయిలో కార్డుల



పంపిణీకి మంత్రుల సభను కట్టంగూరులో ఏర్పాటు చేయించిన ఎమ్మెల్యే వేముల వీరేశంకు ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలిపారు. కట్టంగూర్ మండలంలో 1349 మందికి నూతనంగా రేషన్ కార్డులను మంజూరు చేయడం జరిగిందని, అదేవిధంగా మండల వ్యాప్తంగా 336 రేషన్ కార్డులు ఉండగా 1987 మంది సభ్యులను కొత్తగా కార్డుల్లో చేర్చినట్లు తెలిపారు. మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల నుండి పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో సభకు తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీపీ రెడ్డిపల్లి వెంకటమ్మ సాగర్, మాజీ సర్పంచులు అయితగోని నారాయణ, గద్దపాటి దానయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు మిట్టపల్లి శివ, కొంపెల్లి యాదయ్యగౌడ్, అయిత గోని నరసింహగౌడ్, రెడ్డిపల్లి వీరస్వామి, ముక్కామల శేఖర్, బొడ్డుపల్లి సైదులు, కంభం అనిల్ కుమార్ రెడ్డి, పోగుల చంద్రయ్య, మేడి విజయ్ కుమార్, కొంపెల్లి శ్రీకాంత్, సురేందర్, బొమ్మగాని మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్లోబుల్ ఎక్సలెంటెంట్ స్టార్ ఇంటర్ నేషనల్ అవార్డ్



*నార్కెట్పల్లి ప్రభాతవార్త జూలై 28*

అంతర్జాతీయ తెలుగు సంస్కృతి సాహితీ సేవట్రస్ట్ ఆధ్వర్యం లో కర్ణాటక రాష్ట్రం బెంగుళూలులో మెజిస్ట్రేట్ మహావీర్ హోటల్ వసిస్క బెంకూటి హాల్ లో నిర్వహించిన కార్యక్రమంలో మండలంలోని మాంద్ర శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం అర్చకులు డా. ఉత్తరపల్లి నరసింహచార్యులకు అతర్జాతీయ తెలుగు సంస్కృతి సాహితీ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో గ్లోబుల్ ఎక్సలెంట్ స్టార్ అవార్డును బెంగుళూరులో ప్రముఖ వాస్తు జ్యోష్యాలు సిద్దాంతి ఆచార్య డా. మోహన్ రావు శర్మ చేతుల మీదుగా అవార్డు ను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమం లో వ్యవస్థాపక అధ్యక్షుడు డాౕ మాచవరం గౌరి శంకర్,అయోధ్య రామ మందిర బాలా రాముని బంగారు పాదికలు చేసిన పిట్టంపల్లిరామలింగాచారి, 0.5 శివలింగాని పెన్సిల్ కొనపై గణపతి బొమ్మ గీసిన మొజంపల్లి శివరామాచార్యులు,సోమ శతకం వ్రాసినసోమ బ్రహ్మచారి, కొత్తపేట నర్సింహ్మాచార్యులు, సిద్దు, వెంకట సుబ్బారావు, ప్రముఖ కవి రచయిత నటుడు నారబోయిన నరేష్ యాదవ్, శీ.జు. చారిటబుల్ ట్రస్ట్ యజమాని చెన్నాపల్లి బసవయ్య, శ్రీనివాసా చార్యులు, రాజశేఖర్, సినినటుడు కొండ న మడి బాపూజి,డాౕ వనం యాదగిరి, లక్ష్మయ్య, ప్రముఖ దర్శకుడు నటులు నిర్మతలు కవులు కళా కారులు వివిధ దేశాలు అమెరిక,జపాన్, చైన,కెనడా, ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్,శ్రీలంక, నెపాల్ దేశాలలలో ఉన్న తెలుగు వారు,వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన కవులు కళాకారులు అర్చకులు జ్యోతిష్యులుపాల్గొన్నారు.

## కృష్ణమ్మ పరవళ్లకు పులకించిన గ్రామస్తులు

*నార్కెట్పల్లి ప్రభాతవార్త జూలై 28*

రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి మరియు నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశంల సహకారం తో బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు నుండి ఏర్పాటు చేసిన కాలువ ద్వారా మండలంలోని గోపలాయ పల్లి చెరువు పూర్తిగా నిండి నార్కట్ పల్లి పెద్ద చెరువులకు ప్రవహిస్తున్న కృష్ణమ్మ పరవళ్లను చూసి ఆయా గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. గోపలాయిపల్లి, నార్కట్ పల్లి గ్రామాలతో పాటు మండల రైతులు కూడా సంతోషాన్ని వ్యక్తం చేస్తూ సాగు నీరు అందించినందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నాను. మండల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం, సహకారం అందిస్తున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డిల కు మండల ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య. చెరువులకు ప్రవహిస్తున్న కృష్ణమ్మ జలాలను చూడడానికి మండల రైతుల స్థానిక నాయకులు అక్కడికి చేరుకుని సంతోషాన్ని వ్యక్తం చేశారు.







## అభాగ్యులకు అండగా... ఆర్థిక భరోసాగా సీఎం సహాయ నిధి

ఎమ్మెల్యే వేముల వీరేశం నకిరేకల్



**ప్రభాతవార్త జూలై 28** (సోమవారం) నాడు నకిరేకల్ పట్టణంలోని పన్నాలగూడెం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు నకిరేకల్ మండలానికి సంబంధించిన ముఖ్యమంత్రి సహాయ నిధి (దిలీళినీ) చెక్కులను 93 మంది లబ్దిదారులకు పంపిణీ చేసిన.. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ : నేడు 93 మంది లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహయనిధి కింద చెక్కులను అందిస్తున్నాం.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ రాష్టంన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని సంకల్పంతో నేడు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, సన్నబియ్యం ఇస్తున్నాము..గడిచిన ప్రభుత్వంలో రాష్ట్రన్ని అప్పుల పాలు చేశారు..గత ప్రభుత్వంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వలేదుమన నియోజకవర్గంకు మొదటి దఫా 3500 ఇండ్లు కేటాయించాం., త్వరలో మరో దఫా 3500 ఇండ్లలను మంజూరు చేసుకుందాం...చెక్కులను అందుకుంటున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు...ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ గుత్త. మంజుల. మాధవరెడ్డి నకిరేకల్ మున్సిపాలిటీ చైర్మన్ చెవు గోని. రజిత. శ్రీనివాస్ మండల పార్టీ అధ్యక్షులు నకిరేకంటూ ఏసు పాదం సీనియర్ నాయకులు పన్నాల రాఘవరెడ్డి లింగాల వెంకన్న స్థానిక కౌన్సిలర్లు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## అన్నదాత... సుఖీభవ..!

*నార్కెట్పల్లి ప్రభాతవార్త జూలై 28*



గ్రామీణ ప్రాంతాల్లో పెదప్రజలకు సేవలు చేసేందుకే బీకే ఫౌండేషన్ ను ఏర్పాటు చేశామని ఆ సంస్థ చైర్మెన్ కుర్మిళ్ళ రాఘరామ్ పేర్కొన్నారు. సాముమారం తన తండ్రి కర్మిళ్ళ బిక్షం 10.వ వర్ధంతి సందర్భంగా నార్కెట్పల్లి పట్టణ కేంద్రంలో మనం స్వచ్ఛంద సంస్థ ద్వారా పేదలకు అన్నదానం చేశారు. అన్నిదానాల కన్నా అన్న దానం మిన్న అని అన్నారు, త్వరలో తమ సంస్థ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడు తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రేకల ప్రవీణ్ కుమార్, కురిమిళ్ళ అపర్ణ, హాసిని, కళావతి, నాని,రాజు,ప్రసాద్, కొప్పురము, పాల్గొన్నారు.

## మాజీ జెడ్పి చైర్మన్ బండా నరేందర్ రెడ్డి పరామర్శ



**కట్టంగూర్, జులై 28, ప్రభాతవార్త,** కట్టంగూరు మాజీ జెడ్పిటిసి తరాల బలరామ్ తండ్రి తరాల పరమానందం ఇటీవల మృతి చెందడంతో సోమవారం నల్లగొండ జడ్పీ మాజీ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి మండలంలోని ముత్యాలమ్మ గూడెంలో గల మాజీ జెడ్పిటిసి తరాల బలరామ్ ఇంటిని సందర్శించి పరమానందం చిత్రపటం పై పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

# గంజాయి డ్రగ్స్ నిర్మూలనకు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలి

**నిరుద్యోగ యువతకు ప్రభుత్వాలు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలి**

**డివైఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆనగంటి వెంకటేష్**



**నల్లగొండ ప్రభాతవార్త జూలై 28 :** విద్యార్థులు, యువత గంజాయికి,డ్రగ్స్ కి బానిసలై భవిష్యత్తు ను నాశనం చేసుకోవద్దని,గంజాయి డ్రగ్స్ నిర్మూలనకై ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్ యువతకి పిలుపునిచ్చారు. సోమవారం భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) నల్లగొండ జిల్లా కమిటి అధ్వర్యంలో గంజాయి,డ్రగ్స్ ను నిర్మూలిద్దాం,ఆన్లైన్ బెట్టింగ్ యాప్స్ ను నిషేదించాలని, జిల్లా లో యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని చేపట్టిన యువ చైతన్య సైకిల్ యాత్ర నల్లగొండ జిల్లా కేంద్రానికి చేరుకుంది, ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలో ఉన్న అంబెడ్కర్, మహాత్మా జ్యోతి రావు పూలే విగ్రహాలకు రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్ మరియు బృందం సభ్యులు పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. సందర్భంగా ప్రభుత్వ బాలుర జూనియర్ కాలేజి!! కాకతీయ డిగ్రీ కళాశాల దగ్గర జరిగిన సభకు ముఖ్య అతిథిగా హాజరైన డివైఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆనగంటి వెంకటేష్ మాట్లాడుతూ అనేకమంది విద్యార్థులు యువత గంజాయికి డ్రగ్స్ కు బానిసలుగా మారి బంగారం లాంటి భవిష్యత్తును నాశనం చేసుకొని ఉన్నత చదువులకు ఉద్యోగాలకు దూరమై కుటుంబాలకు భారమవుతున్నారని అన్నారు. దేశ భవిష్యత్, అభివృద్ధి యువతపై ఆధారపడి ఉంది.దేశం వివిధ రంగాల్లో రాణించాలంటే యువత మేధస్సు ,నైపుణ్యం అవసరం. దేశం ఔన్నత్యాన్ని నిలబెట్టగల శక్తి సామర్థ్యాలు యువత సొంతం. మార్పు రావాల్సింది యువతలో, మార్పు తేవాల్సింది కూడా యువతే.దురదృష్టవశాత్తు నేటి యువత తమ కర్తవ్యాన్ని విస్మరించి మత్తులో తేలియాడి జ్ఞానాన్ని, విచక్షణను ,శక్తి సామర్థ్యాలను కోల్పోయి నిర్వీర్యమై, నిస్తేజంగా మారుతున్నారు. గంజాయి,డ్రగ్స్ లాంటి మాదక ద్రవ్యాల వినియోగం వలన యువశక్తి పెడదారి పడుతున్నదన్నారు. యువతను మత్తులో ముంచి చిత్తు చేసే గంజాయి, డ్రగ్స్ అక్రమ వినియోగానికి అడ్డుకట్ట వేయాలని అన్నారు. మాదక ద్రవ్యాల రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దు తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిందనీ, మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రచారం జరుగుతున్నా, డ్రగ్స్ వినియోగం తగ్గడం లేదని, ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా ప్రభుత్వం కఠిన చట్టాలను అమలు చేయాలన్నారు. అదేవిధంగా అక్రమ రవాణాను అడ్డుకోవాలనీ, ప్రజా చైతన్య కార్యక్రమాలు చేపట్టాలన్నారు. తల్లిదండ్రులు, విద్యాసంస్థలు, ప్రభుత్వాలు, సమాజం అందరూ కలిసి కట్టుగా పోరు సాగిస్తే మాదక ద్రవ్యాలు మహమ్మారిని తరిమి వేయడం సాధ్యం అవు తుందని, డివైఎఫ్ఐ నిర్వహించే కార్య క్రమాల్లో విద్యార్థులు, యువత భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. అదే విధంగా ఆన్లైన్ బెట్టింగ్ యాప్స్ ను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా నిషేధించి యువత ప్రాణాలను కాపాడాలన్నారు. జిల్లాలో అనేక పరిశ్రమలు ఉన్న స్థానిక యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించడంలేదన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగ యువతకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నిటిని అమలు చేయాలని అన్నారు. ప్రభుత్వాలు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించకపోవడంతోనే యువత చెడు మార్గంలో పయాణిస్తున్నారని ప్రభుత్వాలు సరైన ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎం. రవి నాయక్, మల్లం మహేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్, ఖమ్మం పాటి శంకర్ యాత్ర సభ్యులు పుల్లెంల శ్రీకర్, గుండాల నరేష్, కట్ట లింగస్వామి, వడ్డగాని మహేష్, పాలాది కార్తీక్, కండె యాదగిరి, రాజేష్, సాయి తేజ, సుకుమార్, కిరణ్, రవి, రాజు, నాగేశ్వరరావు, రఫీ, నాగయ్య, శివ,ఆంజనేయులు, వేణు తదితరులు పాల్గొన్నారు.

# భూతులు మానుకొని అభివృద్ధిపై దృష్టి పెట్టండి

**స్థానిక సంస్థల ఎన్నికల వెంటనే చేపట్టాలి**

**సాగు నీటి విడుదల షెడ్యూల్ ప్రకటించాలి**

**జూలకంటి రంగారెడ్డి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డిమాండ్**



**నల్గొండ టౌన్ జూలై 28, ప్రభాతవార్త:** ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోవడం మానుకొని రాష్ట్ర అభివృద్ధి సంక్షేమంపై దృష్టి పెట్టాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక దొడ్డి కొమరయ్య భవనంలో సిపిఎం జిల్లా కమిటీ సమావేశం డబ్బికార్ మలేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారం లో ఉన్న పార్టీలతో పాటు ప్రతిపక్ష పార్టీలు ఒకరిపై ఒకరు బూతు పురాణం సాగిస్తున్నారని విమర్శించారు. ప్రజా సమస్యలపై మాట్లాడకుండా గాలికి వదిలేసి వ్యక్తిగత దూషణలకు దిగడం సిగ్గుచేటు అన్నారు. అధికారంలో ఉన్న ప్రభుత్వాలు ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని ప్రధానంగా అభివృద్ధి, సంక్షేమం అమలు కోసం ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. పాలకులు ప్రతిపక్షల పార్టీల నాయకుల తీరును చూస్తే ప్రజల అసహ్యించు కుంటున్నారని ధ్వజమెత్తారు. ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయ కుండా కాలయాపన చేస్తున్నారని విమర్శించారు ప్రస్తుత పరిస్థితిలో అనేక ఇబ్బందులలో ప్రజలు ఉన్నారని వాటిని పరిష్కరించేందుకు ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రధానంగా నాగార్జున సాగర్ ఎడమ కాలువ ఆయకట్టుకు సాగు నుండి విడుదల చేసేందుకు షెడ్యూల్ ను ప్రకటించా లన్నారు. నిరంతరంగా నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని అన్నారు. రైతులకు అవసరమైన యూరియాను అందుబాటులో ఉంచాలని సూచించారు. రైతులకు బ్యాంకు రుణాలు, రుణమాఫీ వెంటనే చేపట్టాలని పేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు ఆరులైన వారందరికీ కొత్తగా పెన్షన్లు మంజూరు చేయాలని ఎన్నికల ముందు ఇచ్చిన ప్రకారం పెన్షన్ పెంచి ఇవ్వాలని కోరారు. నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని పెండింగ్ ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయాలని కోరారు వ్యవసాయ ప్రణాళికను ప్రకటించాలన్నారు. జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనుల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించా లన్నారు. కాలయాపన చేయకుండా స్థానిక సంస్థల ఎన్నికలను వెంటనే నిర్వహించాలని డిమాండ్ చేశారు. గ్రామస్థాయిలో పాలకులు లేకపోవడం వల్ల గ్రామాల అభివృద్ధి కొంటు పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్య క్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యుడు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి,నారి ఐలయ్య, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పాలడుగు నాగార్జున, బండ శ్రీశైలం, పాలడుగు ప్రభావతి, చినపాక లక్ష్మీనారాయణ, వీరేపల్లి వెంకటేశ్వర్లు, సయ్యద్ హాశం తదితరులు పాల్గొన్నారు.

## ఖాజీ రామారంలో 34 మంది లబ్ధిదారులకు ఆహార భద్రత కార్డులు పంపిణీ

**నల్గొండ రూరల్ జూలై 28, ప్రభాతవార్త:** నల్గొండ మండల పరిధిలోని ఖాజీ రామారం గ్రామపంచాయతీ కార్యాలయంలో సోమవారం 34 మంది లబ్ధిదారులకు ఆహార భద్రత కార్డుల ప్రొసీడింగ్ పత్రాలను మాజీ సర్పంచ్ షేక్ మున్వర్ షబ్బీర్ బాబా చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వం 10 ఏళ్లుగా ఆహార భద్రత కార్డులు జారీ చేయలేదని ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజాపాలనలో ప్రజల నుండి సంక్షేమ పథకాల దరఖాస్తులను స్వీకరించి ప్రజలకు ఒక్కొక్క హామీని నెరవేరుస్తూ సంక్షేమ ఫలాలను అన్ని వర్గాల ప్రజలకు రాజకీయాలకతీతంగా కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో చౌక ధరల దుకాణం డీలర్ దండంపల్లి రవి, మాజీ మండల కో ఆప్షన్ నెంబర్ షేక్ మొహమ్మద్, మండల యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బొడ్డుపల్లి రాజేష్, మాజీ వార్డు నెంబర్ బొజ్జ సైదులు, గ్రామస్తులు దండంపల్లి సైదులు, మేడబోయిన పోలరాజు, పాలకూరి నాగరాజు, గ్రామపంచాయతీ సిబ్బంది చింత రవి, బొజ్జ వెంకటయ్య, లబ్ధిదారులు తదితరులు ఉన్నారు.



# నల్లగొండ వార్త

## ఉదయ సముద్రం రిజర్వాయర్ నుండి డి40 కాల్వకు సాగు నీరు విడుదల

**హర్షం వ్యక్తం చేసిన రైతులు**



**నల్గొండ రూరల్ జూలై 28, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదేశాల మేరకు సోమవారం ఉదయ సముద్రం రిజర్వాయర్ నుండి డి 40 కాల్వకు వ్యవసాయ సాగు నీటిని ఏఈ అనుపమ, నల్గొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకురి రమేష్, నల్గొండ డీసీసీ ఉపాధ్యక్షులు చింతకుంట్ల రవీందర్ రెడ్డి లు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. డి40 ఆయకట్టు కింద వ్యవసాయ సాగు పంటలైన వరి ఇతరత్రా పంటలకు సాగునీటిని విడుదల చేయడం జరిగిందని అన్నారు. దీంతో ఆయకట్టు రైతులు సాగునీటి విడుదలతో హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బద్దం సుధీర్, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పాదూరి శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ నాగరాణి అబేడ్కర్, మాజీ సర్పంచ్ దొంతినేని సౌజన్య నాగేశ్వరావు, ఆదిమూలం ప్రశాంత్, మాజీ ఎంపీటీసీ కిన్నెర అంజి, కుక్కల రమేష్ రెడ్డి, గుండు శ్రీను, గుండెబోయిన సైదులు, లవిశెట్టి లక్ష్మణ్, రాగి బలు, మహమ్మద్ గౌస్, కుమ్మరి కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు నల్లగొండ జిల్లాలో మంత్రుల పర్యటన

*నల్లగొండ ప్రభాతవార్త జూలై 28 :*

మంగళవారము 29.07.2025 తేదీన నల్లగొండ జిల్లాలో ..భారీ నీటిపారుదల, పౌరసరఫరాల మరియు ఆహార శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి , షెడ్యూల కులాలు, షెడ్యూల్ తెగల మరియు మైనార్టీ శాఖ మంత్రి, నల్లగొండ జిల్లా ఇన్చార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ , రోడ్డు భవనాల మరియు సినీమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పర్యటించనున్నారు. !!! ఉదయం 10 గంటలకు నాగార్జునసాగర్ డ్యాం నీటి విడుదల !!! ఉదయం 11 గంటలకు పెద్దవూర మండలంలో నూతన రేషన్ కార్డుల పంపిణీ !!! మధ్యాహ్నం 12 గంటల 45 నిమిషాలకు హుజూర్నగర్ నియోజకవర్గంలో నూతన రేషన్ కార్డుల పంపిణీ !!! మధ్యాహ్నం రెండు గంటల 15 నిమిషాలకు నకిరేకల్ నియోజకవర్గంలో నూతన రేషన్ కార్డుల పంపిణీ !!! మూడు గంటల 45 నిమిషాలకు భువనగిరి నియోజకవర్గంలో నూతన రేషన్ కార్డుల పంపిణీ !!! సాయంత్రం ఐదు గంటలకు నకిరేకల్ నియోజకవర్గంలో నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు. కావున ప్రజా ప్రతినిధులు, అధికారులు సకాలంలో హాజరు కాగలరు.

## డి37 కాల్వకు నీటి విడుదల

**నల్లగొండ ప్రభాతవార్త జూలై 28 :** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య అన్నారు.సోమవారం నల్లగొండ మండలం గుండ్లపల్లి గ్రామంలో శీలితీది కాలువ నుంచి డి37 కాల్వకు నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ఇప్పటికే నాట్లు వేశారని వారి అవసరాలను దృష్టిలో ఉంచుకొని డి37 కాలువకు నీటిని విడుదల చేయడం జరిగిందని పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని పేర్కొన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సహకారంతో నల్గొండ నియోజకవర్గం అభివృద్ధిలో అన్ని రంగాలలో ముందుకు పోతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ అధికారులు, వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ జూలకంటి వెంక రెడ్డి, గుండ్లపల్లి మాజీ సర్పంచ్ పనస శంకర్, వజ్జ సత్యనారాయణ సత్య నారాయణ ,వడ్డాల జానయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# లక్ష్మి నారాయణ కళ్యాణానికి ముస్తాబైన రేణుక ఎల్లమ్మ ఆలయం

## ప్రత్యేక పూజల్లో పాల్గొననున్న ప్రముఖులు



యాదగిరిగుట్ట, జూలై 28 ప్రభాతవార్త

యాదగిరి గుట్ట భువనగిరి జిల్లా కాచారం శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం లో నిర్వహించనున్న నాగుల పంచమి వేడుకలు, శ్రీ లక్ష్మీ నారాయణ కళ్యాణం కోసం శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం సర్వాంగ సుందరంగా ముస్తాబైంది, ఈ సందర్భంగా ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు వాసవి ఉపాసకులు డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి మాట్లాడుతూ లక్ష్మి నారాయణ కళ్యాణం, నాగుల పంచమి వేడుకలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు, మహా అన్నప్రసాదం అందజేయడం జరుగుతుందని, లోక కల్యాణం కోసం నిర్వహించే ప్రత్యేక పూజల్లో పాల్గొని దేవతల అనుగ్రహం పొందాలని కోరుకుంటూ, ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య, మహిళా సహకార అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణి, భువనగిరి శాసనసభ్యుడు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాజీ శాసన మండలి ఉపాధ్యక్షుడు నేతి విద్యాసాగర్ రావు ఆలేరు వ్యవసాయ శాఖ మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్రెడ్డి ఉప్పాల శ్రీనివాస్ గుప్తా రాష్ట్ర టూరిజం టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పిసిసి ప్రధాన కార్యదర్శి గజ్వేల్ మాజీ శాసనసభ్యుడు తూముకుంట నరసారెడ్డి ఇతర ప్రముకులు పాల్గొంటారని అన్నారు. కైలాసపురం ఉత్సవాలకు ఆహ్వాన పత్రాల పంపిణీ : ఆలయ అర్చక స్వాములు డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి స్వయంగా ఆహ్వాన పత్రికలను అందజేసే సాంప్రదాయాన్ని ఈ సంవత్సరం కూడా కొనసాగించారు. గత 15 రోజుల నుండి శ్రమ అనుకోకుండా ప్రతి ఒక్కరికి నేరుగా ఆహ్వాన పత్రికలు అందజేసి ఉత్సవాలకు రావాల్సిందిగా కోరుతూ అంజయ్య స్వామి కార్యక్రమాన్ని విజయవంతం చేస్తున్నారుజిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు బిజ్జాల విశ్వనాథం కు, పలువురు ఇతర ప్రముఖులకు ఆహ్వానం పలుకుతూ కైలాసపురం ఆలయ వ్యవస్థాపక అర్చక స్వాములు అంజయ్య స్వామి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఆహ్వాన పత్రికను అందజేసి కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరారు. ఈనెల 29వ, తేదీ మంగళవారం రోజు శ్రీ గౌరీ రేణుక వాసవి బసవ లింగేశ్వర స్వామి దేవాలయం లో ఉదయం నుండి రాత్రి వరకు విశేష కార్యక్రమాలు జరుగుతాయని అంజయ్య స్వామి వివరించారు. శ్రీ జగేంద్ర మహాప్రభు పాలేంద్రముని, శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి వారి దివ్య ఆశీస్సులతో నాగుల పంచమి, బోనాల పండుగ, శ్రీశ్రీశ్రీ లక్ష్మీ నారాయణ స్వామి వారి కళ్యాణ మహోత్సవ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించనున్నట్లు ఆయన వివరించారు. శ్రీశ్రీశ్రీ లక్ష్మీ నారాయణ కళ్యాణోత్సవం అనంతరం గౌరీ రేణుక వాసవి మాతలకు లక్ష కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు భక్తుల అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఉదయం అఖండ దీపారాధన, గణపతి పూజ, గౌరీ పూజ, ఆది దంపతులు శివపార్వతుల నమక చమకములతో అభిషేకం కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నట్లు డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి తెలిపారు. ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలలోని భక్త జనులు ఇదే ఆహ్వానంగా భావించి కార్యక్రమాల్లో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని అంజయ్య

## పానకాలు కుటుంబానికి పరామర్శ

హుజూర్‌నగర్‌టౌన్ జూలై 28 ప్రభాతవార్త



మాధవరాయినిగూడెంకు చెందిన నాయకులు మేకల పానకాలు ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను మాజీఎమ్మెల్యే, బిజెపి రాష్ట్ర నాయకుడు శానంపూడి సైదిరెడ్డి సోమవారం పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. పార్టీపరంగా చేయూతనందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు చింతకుంట్ల సోమిరెడ్డి, ఆకుల జగతయ్య, భిక్షం, నాగిరెడ్డి, వెంకటశివ, రాజేష్, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## రామాలయంలో గోదాదేవి పుట్టినరోజు వేడుకలు

హుజూర్‌నగర్‌టౌన్ జూలై 28 ప్రభాతవార్త



శ్రీవేణుగోపాల సీతారామచంద్రస్వామి ఆలయంలో సోమవారం ఆండాళ్ తిరు నక్షత్రం సందర్భంగా అమ్మ వారైన గోదాదేవి పుట్టిన రోజు వేడుకలు ఘనంగా వైభవంగా ఆలయ అర్చకులు భక్తుల నడుమ నిర్వహించారు. ఉదయం గోదాదేవి అమ్మవారిని పంచామృతాలతో అభిషేకించి పుష్పార్చన తిరుప్పావై పారాయణం, అనంతరం నివేదన, నీరాజన మంత్రపుష్పాలు, తీర్థప్రసాదాల వినియోగం చేశారు. అలాగే సాయంత్రం వేళ విష్ణుసహస్రనామ స్తోత్రపారాయణము, గుడిసేవ, అమ్మవారికి సహస్రనామ పుష్పార్చన కార్యక్రమం అశేష జన భక్తుల నడుమ నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి, మాజీ సర్పంచ్ కోటా సూర్యప్రకాశరావు, గుండా కాంతయ్య, పశ్య పిచ్చమ్మ, భారతమ్మ, వెన్న పద్మ, పొనుగుపాటి లక్ష్మి, స్థానాచా ర్యులు ముడుంబై దామోదరాచార్యులు, ఎం.వి.ఎన్. చార్యులు, అర్చకులు నరగిరినాధుని రంగభట్టరా చార్యులు, భాస్కరా చార్యులు, మురళీ కృష్ణమాచార్యులు, మహిళ భక్తులు పాల్గొన్నారు.

పట్టణంలోని శ్రీపార్వతి భీమలింగేశ్వరస్వామి దేవస్థానంలో శ్రావణమాస మొదటి సోమవారం పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం భీమలింగేశ్వరస్వామికి పంచామృతాలతో అభిషేకం, పుష్పార్చన, అనంతరం నివేదన, నీరాజన మంత్రపుష్పములు, తీర్ధప్రసాద వినియోగం కార్యక్రమా లు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈవో కొండారెడ్డి, కీతా మల్లికార్జున్, ఆలయ అర్చకులు రెంటాల శ్రీనివాసశర్మ, రంజిత్‌శర్మ, భక్తజన సందోహం పాల్గొ న్నారు.

## 3 న ఆర్యవైశ్య రాజకీయ రణభేరి సభ తరలిరండి



.హుజూర్ నగర్ టౌన్, జూలై 28, ప్రభాత వార్త :

ఆగస్టు 3న హైదరాబాద్ లో జరిగే ఆర్య వైశ్య రాజకీయ రణభేరి సభను జయప్రదం చేయాలని జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరరావు, అదనపు ప్రధాన కార్యదర్శి నూనె నాగన్న, మహాసభ ఫౌండర్, ప్రధాన కార్య దర్శి గరిణే శ్రీధర్ లు అన్నారు. సోమవారం హుజూర్ నగర్ పట్ట ణం లో నిర్వహించిన మండల ఆర్యవైశ్య ముఖ్యుల సమావేశం లో వారు పాల్గొని మాట్లాడుతూ ఆర్య వైశ్యులు రాజ్యాధికారం లో రావలసిన న్యాయమైన వాటా కోసం పోరాట క్రమంలో భాగంగా హైదరాబాదులో జరిగే సభను జయప్రదం చేయాలని, హుజూర్ నగర్ మండలం నుంచి 50 మందికి పైగా కదలాలని కోరా రు. ఈ సమావేశంలో జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షు లు ఓరు గంటి పురుషోత్తం, జిల్లా ఆర్య వైశ్య మహాసభ వర్కింగ్ ప్రెసి డెంట్ ఓరుగంటి నాగేశ్వరా వు, ఆర్యవైశ్య మహాసభ ఆర్గనైజర్ కార్యదర్శి పేరూరి అశోక్ కుమార్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఓరుగంటి నరసింహారావు, రైస్ మిల్ అసో సియేషన్ అధ్యక్షులు పోలిశెట్టి లక్ష్మీ నరసింహారావు, ఆంజనేయ స్వామి గుడి చైర్మన్ పొలిశెట్టి వెంకటేశ్వ ర్లు, గెల్లి విద్యాసాగర్, శ్రీకాంత్, అనంత రాములు, మట్టపల్లి శ్రీమన్నారాయణ, ఆనంద్, నారాయణరావు, వెంకన్న, చిరంజీవి, గణేష్, సతీష్ గోపి, ప్రవీణ్, కొత్త శ్రీనివాస్ చంద్రశేఖర్ తదితర ఆర్యవైశ్య నాయకులు పాల్గొన్నారు.

## శ్రీస్వయంభు శివలింగమునకు రుద్రాభిషేకములు

మేళ్లచెరువు జూలై 28 ప్రభాతవార్త



స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభు లింగేశ్వరస్వామివారి ఆలయంలో వేంచేసియున్న శ్రీస్వయంభు శివలింగమును తొలి శ్రావణ సోమవా రం సందర్భంగా ఏకాదశ మహన్యాసపూర్వక రుద్రాభిషేకములు, గోమాతకు ప్రత్యేక పూజలు, బిల్వ అర్చనలు, మంగళ హారతులు, దైవనామ స్మరణ భజనలు, కీర్తనలు, అన్నప్రసాద వితరణ, గుడి సేవలు, విశేష అర్చనలు, పూజ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కార్యనిర్వహణ అ ధికారి నాగెళ్ల శంభిరెడ్డి, చైర్మన్ చాగంరెడ్డి శంభిరెడ్డి, కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, హుజూర్‌నగర్ మాజీ ఎంపిపి దొంతగాని శ్రీనివాస్‌గౌడ్, కర్నాటి సత్యనారాయణరెడ్డి, కమతం శ్రీనివాసరావు, చినపంగు చినబాబు, కూన్‌రెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సింహారెడ్డితోపాటు ధర్మకర్తలు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ లో స్పాట్ అడ్మిషన్స్

గరిడేపల్లి, జూలై 28, ప్రభాతవార్త:

గరిడేపల్లి మండలం గడ్డిపల్లి మోడల్ స్కూల్ లో 2025-26 విద్యా సంవత్సరంలో ఆరవ తరగతి, ఇంటర్మీడియట్ స్పాట్ అడ్మిషన్స్ దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ జె.ప్రసన్న కుమారి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆరవ తరగతి బాలురకు హాస్టల్ వసతి, ఇంటర్మీడియట్ విద్యార్థులకు డేస్కాలర్ సీట్లు ఉన్నాయని అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## వైశ్య రాజకీయ రణభేరి సభకు రండి



నేరేడుచర్ల, జూలై28, ప్రభాతవార్త:

వైశ్యుల ఆత్మగౌరవం హక్కుల సాధన కోసం ఆగస్టు 3 నా హైదరాబాదులోని ఎగ్జిబిషన్ గ్రౌండ్ లోనిర్వహించే వైశ్య రాజకీయ రణభేరి సభలో అత్యధిక సంఖ్యలో ఆర్యవైశ్యులు పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వర్లు కోరారు. సోమవారం సాయంత్రం నేరేడుచర్లలో రణభేరి సభ విజయవంతం చేయాలని వాల్ పోస్టర్ ను ఆవిష్కరించి అనంతరం పాలకీడు, నేరేడుచర్ల మండలాల ఆర్యవైశ్య సంఘంలాసమాయత్త సమావేశంలో ఆయన మాట్లాడుతూ మేమెంతో మాకంత ఇవ్వాలని డిమాండ్ తొరణభేరి సభ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆర్యవైశ్యులు పోటీ చేయాలని వారికి కోసం జిల్లా ఆర్యవైశ్య సంఘం తోడ్పాటున అందిస్తుందని అన్నారు. రణభేరి సభకు భారీ సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి నూనె నాగన్న, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి గరిణె శ్రీధర్, జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు రాచకొండ శ్రీనివాసరావు, కంది బండ శ్రీనివాసరావు, తడకమల్లనరసింహస్వామి, భువనగిరి అంజయ్య, గుండా బిక్షపతి, పోలిశెట్టి వెంకటేశ్వర్లు, కొత్త లక్ష్మణ్, పాల్వాయి కృష్ణమూర్తి, గుండా సత్యనారాయణ, ఊటుకూరి నటరాజ్, జూలూరు అశోక్, గెల్లి లక్ష్మీనరసింహారావు, గజ్జల కోటేశ్వరరావు, మోశెట్టి మోహన్, రాచకొండ అంజయ్య, పాల్వాయి గోపాలకృష్ణ, పోతుగంటి సత్యనారాయణ, తాళ్లూరు శీను, గరిణె సతీష్, గజవెల్లి వెంకటేశ్వర్లు, గజవెల్లి నరసింహారావు, గరిణె వెంకటేశ్వర్లు, కందిబండ శ్రీనివాస్, మాశెట్టి లక్ష్మయ్య, దామర సత్యనారాయణ, మునుగోటి సతీష్, యాద ఎల్లయ్య, గెల్లి రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## అంతర్ రాష్ట్ర రైస్‌మిల్లు కార్మికుల తనిఖీ

నేరేడుచర్ల, జూలై28, ప్రభాతవార్త:



నేరేడుచర్లలోని వివిధ రైస్ మిల్లుల్లో పనిచేస్తున్న ఇతర రాష్ట్ర కార్మికులను పాపిలాన్ ఫింగర్ ప్రింట్ డివైస్ ద్వారా నేరేడుచర్ల ఎస్ఐ రవీందర్ ఆధ్వర్యంలో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ ఫింగర్ ప్రింట్ తనిఖీ చేయడం ద్వారా వారి యొక్క నేర చరిత్ర తెలుసుకొని నేరాలని కట్టడి చేయవచ్చని, ప్రజలు అనుమానితులు కనిపిస్తే 100 డయల్ ద్వారా గాని నేరుగా గాని పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని సూచించారు. గంజాయి వాడకం, రవాణా పై గట్టి నిఘా చేస్తున్నట్లు పేర్కొన్నారు. తల్లి తండ్రులు వారి పిల్లలు చెడు అలవాట్లకు బానిస కాకుండా జాగ్రత్తలు పాటించాలని కోరారు. 50 గ్రాముల గంజాయిదొరికిన కేసు నమోదు చేసి చట్టరీత్యా చర్య తీసుకుంటామని హెచ్చరించారు.

## అంగన్‌వాడీ సేవలను ఉపయోగించుకోవాలి

మేళ్లచెరువు జూలై 28 ప్రభాతవార్త

మండలంలోని జగ్గుతండా అంగన్‌వాడీ కేంద్రాన్ని సోమవారం ఎంపిడివో ఖాజా అజ్గర్‌అలీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపిడివో మాట్లాడుతూ తండా ప్రజలంతా అంగన్‌వాడీ కేంద్రాలలోనే పోషకాహారములను, విద్య, వైద్యం, అనేక సేవలను ఉపయోగించుకోవాలని కోరారు. మూడు సంవత్సరాల చిన్నారులను వెంటనే చేర్పించాలని, గర్భిణీలు, బాలింతలు, ఉచిత పోషకాహారములను సక్రమంగా పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్యద ర్శి కనిశెట్టి నాగేంద్రబాబు, జ్యోతితోపాటు గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు పాల్గొన్నారు.

# చేయూత పెన్షన్ సన్నాహక సభ విజయవంతం చేయాలి

మిర్యాలగూడ. జూలై 28 ప్రభాతవార్త

ఆగస్టు 1న మిర్యాలగూడ పట్టణంలో నిర్వహించ తలపెట్టిన చేయూత పెన్షన్ దారుల జిల్లా స్థాయి సన్నాక సభను విజయవంతం చేయాలని వీ హెచ్ పీ ఎస్ ఉమ్మడి నల్లగొండ ఇంచార్జి, జాతీయ ప్రధాన కార్యదర్శి గద్దం కాశిం కోరారు. సోమవారం మిర్యాలగూడ ఆర్య సమాజంలో రాష్ట్ర నాయకులు ఎండి అహ్మద్ ఖాన్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో కాశీమ్ మాట్లాడారు. వికలాంగుల పింఛన్ 6వేలకు పెంచాలని కోరారు. సాధారణ వికలాంగులకు రూ.4016 పెంచి తీవ్ర వైకల్యం కలిగిన వారికి రూ. 15వేలు పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సభకు పెద్ద సంఖ్యలో దివ్యంగులు హాజరు కావాలని



పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెరిక శ్రీనివాస్, మహిళా రాష్ట్ర కార్యదర్శి చైతన్య రెడ్డి, కొమ్ము హరి కుమార్, జలంధర్, సైదులు మదన్, సుధాకర్ కలిమ్, అఫ్సర్ శ్రీను విజయ్ సామ మధు సుధాకర్, ఖాసీం, మాధవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఓట్లను తొలగించాలని ఎమ్మార్వో కి వినతి

మిర్యాలగూడ జూలై 28 ప్రభాతవార్త

ఏపీ కి చెందిన కొందరు దామరచర్ల మండలంలో ఓటర్లుగా నమోదు అయ్యారని, వాటిని గుర్తించి తొలగించాలని సిపిఐ దామరచర్ల కార్యదర్శి పోలేపల్లి ఉదయ్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం దామరచర్ల తహసీల్దార్ కి వినతి పత్రం అందజేసి మాట్లాడారు. నకిలీ ధ్రువ పత్రాలతో ఓట్లను నమోదు చేసుకున్న కొందరు ఓట్లు వేసి గత పది సంవత్సరాల నుండి ఎన్నికల్లో ప్రభావం చూపిస్తున్నారని, ఓటర్ లిస్ట్ నుంచి వారి ని తొలగించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధమవుతున్న నేపథ్యంలో దొంగ ఓట్ల నమోదుకు చేస్తున్న ప్రయత్నాలు అధికారులు అడ్డుకోవాలన్నారు. ఈ



కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు జమ్ముల కోటయ్య పేరుపొంగు లక్ష్మయ్య శుద్ధ బోయిన రాములు పోలేపల్లి సులేమాన్ దర్శనం వినయ్ గద్దల ధనుష్ సుజాత మల్లమ్మ సైదా నాయక్ లక్ష్మారెడ్డి సైదులు రమేష్ శ్రీధర్ బాబు తదితరులు ఉన్నారు.

మిర్యాలగూడ వార్త

# అంత ర్ పాఠశాలల స్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభం

మిర్యాలగూడ. జూలై 28 ప్రభాతవార్త:



యంగ్ క్రికెటర్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వాహకులు మా యాద్ సౌజన్యం లో ఆదివారం స్థానిక రాజీవ్ గాంధీ స్టేడియంలో లిటిల్ ఛాంపియన్ క్రికెట్ పోటీలలో భాగంగా అంతర్ పాఠశాలల స్థాయి క్రికెట్ పోటీలు ఆదివారం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, ఎస్ ఎస్ పి శ్రీనివాస్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల స్థాయిలోనే క్రీడల పట్ల ఆసక్తిని కనబరుచుకొని తమ ఆదరించిన కనుగొన్నమైన క్రీడలను ఎంచుకొని వాటిని మెరుగుపరచుకొని ఉత్తమ ప్రతిభ కనబరచాలన్నారు. క్రీడల వల్ల దేహదారుఢ్యంతోపాటు ఆత్మస్థైర్యా న్ని, సమాచార నైపుణ్యాలను పెంచుతున్నాయన్నారు. అదేవిధంగా విద్యార్థుల్లో సమాజం పట్ల అవగాహన పెరగడంతో పాటు తమ ప్రతిభ ద్వారా లౌకిక భావాన్ని పెంచుకోవచ్చన్నారు. క్రీడాకారులు క్రీడా నైపుణ్యానికి పెంపొందించుకునేందుకు క్రమశిక్షణతో కూడిన క్రీడా స్ఫూర్తితో మసులుకోవాలన్నారు. మొదటగా ఎస్సిఆర్ పాఠశాల జ్యు కాకతీయ పాఠశాల మధ్యలో జరిగే మ్యాచ్ ని క్యాచ్ వేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అ డావత్ అశోక్, జిమ్ రవి, ఆతీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం ఎమ్మెల్సీ ఎంసి కోటిరెడ్డి

మాడుగులపల్లి, జూలై 28ప్రభాత వార్త



కన్నెకల్ గ్రామానికి చెందిన గంటె కంపు లక్ష్మమ్మ, అనారోగ్యం తో, చికిత్స నిమిత్తం హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రి లో చేరగా,ఆ పేద కుటుంబానికి ఆర్థిక సాయం కోసం ఎమ్మెల్సీ ని కలువగా, ముఖ్యమంత్రి సహాయ నిధి కింద రెండు లక్షల రూపాయల చెక్కును మంజూరి చేయించిన ఎమ్మెల్సీ ఎంసి కోటిరెడ్డి. సోమవారం కన్నెకల్ గ్రామంలో, వారికుటుంబ సభ్యులు గజలాపురం మాజీ సర్పంచ్ చామంతి, నర్సింహా లకు అందచేశారు

# అసంపూర్తి గా వంట గది నిర్మాణం

మాడుగులపల్లి, జూలై 28ప్రభాత వార్త



ఇందుగుల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో,విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం వంట గది నిర్మాణం కొరకు,గత బిఆర్ఎస్ ప్రభుత్వం లో, నల్లగొండ మాజీ శాసన సభ్యులు కంచర్ల భూపాల్ పనులను ప్రారంభించగా,మనఊరు, మన బడి కింద మండలానికి చెందిన సదరు గుత్తేదారు కొంత మేరకు నిర్మాణం చేపట్టి,మిగతా పనులు పూర్తి చేయక పోవడంతో కంపచెట్లు మొలిచాయని స్థానికులు తెలిపారు. ప్రాథమిక పాఠశాల తరగతి గదులు ఒక్కటే ఉండడం చేత,అదనపు తరగతి కొరకు, అధికారులు, మంత్రి వెంకట్ రెడ్డి చొరవ తీసుకొని మంజూరి చేసేందుకు కృషి చేయాలనీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బిక్షం కోరారు.

# మున్సిపాలిటీ అభివృద్దే లక్ష్యంగా పని చేస్తా

మిర్యాలగూడ, జూలై 28 ప్రభాతవార్త



మున్సి పాలిటీ అభివృద్దే లక్ష్యంగా తాను పని చేస్తానని మిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ అన్నారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అన్ని శాఖల ఉద్యోగులను సమన్వయ చేసుకొని మున్సిపాలిటీ పరిధిలో సమస్యలు పరిష్కారం చేయడం తో పాటు అభివృద్ధికి ప్రణాళికలు తయారు చేస్తున్నట్లు తెలిపారు. రాజీవ్ గాంధీ క్రీడా మైదానం అభివృద్ధికి 55 లక్షలు.ప్రభుత్వ కళాశాలలో 11లక్షలు సహా మొత్తం 66 లక్షలతో వాకింగ్ ట్రాక్ నిర్మించనున్నట్లు పేర్కొన్నారు. ప్రజారోగ్య పరిరక్షణ కు విస్తృత పారిశుధ్య చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. 11కోట్ల మేరకు పన్నులు బకాయిలు ఉన్నాయని, ప్రజలు సకాలంలో ఆస్తి పన్నులు చెల్లించి పట్టణ అభివృద్ధికి సహకారం అందించాలని కోరారు. సమావేశంలో డిఈ వెంకన్న ఉన్నారు.

# వైశ్య రాజకీయ రణభేరి గోడ పత్రిక ఆవిష్కరణ

మిర్యాలగూడ. జూలై 28 ప్రభాతవార్త



వైశ్య వికాస వేదిక ఆధ్వర్యంలో హైదరాబాద్లో నిర్వహించ తలపెట్టిన వైశ్య రాజకీయ రణభేరి విజయవంతం చేయాలని పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు తిరునగరు భార్గవ్ పిలుపునిచ్చారు. సోమవారం ఆర్యవైశ్య సంఘం, రైస్ మిల్లర్ల అసోసియేషన్ ఆధ్వర్య ం లో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డా. కాచం సత్యనారాయణ గుప్తతో కలిసి సభ పోస్టర్లు ఆవిష్కరణ చేసి మాట్లాడారు. జనాభా దామాషా ప్రకారం స్థానిక సంస్థల్లో వైశ్యుల వాటా తేల్చడం తో పాటు ఈ డబ్ల్యూ ఎస్ వర్గీకరణ తేవాలని నామినేటెడ్ పదవుల్లో వైశ్యులకు తగిన ప్రాధాన్యత కల్పించాలి కోరుతూ ఆగస్టు 3న నిర్వహించే సభకు పెద్ద ఎత్తున తరలి రావాలన్నారు. కార్యక్రమంలో రైస్ మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షులు గౌరు శ్రీనివాస్, కర్నాటి రమేష్, సి హెచ్ శ్రీనివాస్, పాండురంగయ్య, జె రాములు, నాగరాజు గుండా, గందె రాము, గుడుగుంట్ల గణేష్, గుడిపాటి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి ముందస్తు వ్యాధి నివారణకు టీకాలు

మిర్యాలగూడ. జూలై 28 ప్రభాతవార్త:

పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఈనెల 29 నుండి వచ్చే 8 వరకు పశువులకు ఉచిత నీలి నాలుక నివారణ టీకాలు వేయనునట్లు మండల పశువైద్యాధికారి నాయిని దుర్గా రమాదేవి అన్నారు. సోమవారం ఆమె ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేస్తూ పశువర్ధక శాఖ ఆధ్వర్యంలో మండలంలోని గ్రామాలకు నజీర్, డాక్టర్ జ్ఞానేశ్వర్ ప్రసాద్, తన ఆధ్వర్యంలోని మూడు బృందాలు ఉదయం 6:00 నుండి 10:30 గంటలవర కు నిర్దేశిత ప్రదేశాలలో టీకా కరణ కార్యక్రమం నిర్వహిస్తున్నందున రైతులు ఈ అవకాశాన్ని సద్వినియో గం చేసుకోవాలన్నారు.

# నిబంధనల మేరకు మెనూ అమలు చేయాలి

మిర్యాలగూడ. జూలై 28 ప్రభాతవార్త

సంక్షేమ హాస్టల్లు కే జి బి వి ల్లో నిబంధనల మేరకు మెనూ అమలు చేయాలని నల్గొండ డీ ఈ ఓ బొల్లారం బిక్షపతి వార్డెన్లను ఆదేశించారు. సోమవారం మిర్యాలగూడ మండలంలోని కస్తూర్బా ఉన్నత పాఠశాలను సందర్శించిన డీ ఈ ఓ కిచెన్ రూమ్ లోని ఆహార సామాగ్రిని పరిశీలించడం జరిగింది.విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ కాకుండా వాటర్. శానిటేషన్ విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని. విద్యార్థులకు వేడివేడి ఆహార పదార్థాలు అందించాలని సూచించారు. అనంతరం పాఠశాల విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి జవాబులు రాబట్టారు. విద్యార్థులు అన్ని సబ్జెక్టుల్లో ప్రావీణ్యం పొందేటట్లు ఉపాధ్యాయులు పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారిని పార్వతి. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# గోదా అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు

హుజూర్‌నగర్ రూరల్,జూలై 28, ప్రభాతవార్త:

హుజూర్‌నగర్ మండలం బూరుగడ్డ లోని శ్రీ ఆదివారహ లక్ష్మీనృసింహ వేణుగోపాలస్వామి వారి క్షేత్రంలోని శ్రీగోదాదేవి అమ్మవారి ఆలయం లో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. గోదాదేవి జన్మదినం సందర్భంగా వేకువజామున సుప్రభాతసేవ,అమ్మవారికి నవకలశ అభిషేకము, తులసిపూజ,పుష్పాలంకరణ కార్యక్రమాన్ని అర్చకులు ఘనంగా నిర్వహించారు.అనంతరం కుంకుమార్చన,ఆరగింపు,మంగళాశాసనము జరిపారు. తదుపరి పల్లకిసేవ అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.ఈకార్యక్రమంలో ఆలయచైర్మన్ యరగాని గురవయ్య,ధర్మకర్తలు



తిపిరిశెట్టి హరీష్ కుమార్, కోల కృష్ణప్రసాద్, గంధం అంజయ్య, వేముల నరసింహారావు, పెనుబెల్లి హనుమంతరావు,మేరిగా కవిత, ఈవో ఎంపి లక్ష్మణరావు,ఆలయఅర్చకులు ముడుంబై హరీష్ కుమారాచార్యులు,పి .శ్రీనివాసాచార్యులు, కుమ్మరికుంట్ల వెంకటనారాయణ, కొత్త ప్రవీణ్ కుమార్ గుప్తా ,యరగాని గోపాలం, యరగాని గురవయ్య,దొంగరి సత్యనారాయణ, మాడుగుల లింగయ్య,గోవింద్, వెంకటేశ్వరరావు, శ్రవణ్



కుమార్,అచ్చాలు,బ్రహ్మం,అనసూర్యమ్మ,ఉషారాణి,ప్రవళిక, ప్రియాంక, విజయలక్ష్మి, నాగలక్ష్మి,అరుణమ్మ, సావిత్రమ్మ, భక్తులు పాల్గొన్నారు.

## కంపోస్ట్ ఎరువు తయారీ పై అవగాహన

నేరేడుచర్ల, జూలై 28, ప్రభాతవార్త :



నేరేడుచర్ల మున్సిపాలిటీలో 100 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో 57వ రోజు సోమవారం 12వ వార్డులోని వెంకట్రామ థియేటర్ ఏరియా యందు తడిచెత్త , పొడిచెత్త పై ఇంటిలో కంపోస్ట్ ఎరువు తయారు చేసుకోవడం గురించి అవగాహన కల్పించారు.డెంగ్యూ మలేరియాపై అవగాహన ర్యాలీ తీసి ప్రతి ఫ్రైడే ని డ్రైడే గా పాటించవల్సినదిగా వార్డు ప్రజలకు అవగాహన కల్పించారు.పట్టణ పరిధిలోని నిరుపేద మహిళలను గుర్తించి సమ భావన సంఘాలువిధి వ్యాపారులు సిఐజి గ్రూపులు ఏర్పాటు చేయుటకు మెప్మా ఆర్ పి లు లు సర్వే నిర్వహించారు.12వ వార్డులోని వెంకట్రామ థియేటర్ ఏరియా యందు నల్లా కనెక్షన్ ఆన్లైన్ కానీ ఇండ్లను,పట్టణ పరిధిలో ట్రేడ్ లైసెన్స్ ఆన్లైన్ చేయించుకోని వ్యాపార సముదాయాలను గుర్తించి వారి చేత ట్రేడ్ లైసెన్స్ కొరకు దరఖాస్తు చేయించుటకు గాను స్పెషల్ డ్రైవ్ చేపట్టారు.వనమహోత్సవంలో భాగంగా 5వ వార్డు 14వ వార్డు నందు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ యడవెల్లి అశోక్ రెడ్డి,కార్యాలయ అధికారులు,వార్డు అధికారులు,కార్యాలయ సిబ్బంది,మెప్మా ఆర్ పిలు,ప్రజా ప్రతినిధులు,సమభావన సంఘ సభ్యులు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో మట్టి శివలింగానికి రుద్రాభిషేకం

నేరేడుచర్ల,జూలై28,ప్రభాతవార్త:



నేరేడుచర్లలోని శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో శ్రావణమాసం సందర్భంగా సోమవారం మట్టి శివలింగానికి రుద్రాభిషేకం అత్యంత భక్తిశ్రద్ధలతో చేశారు. ఆలయ పూజారి ఆశిష్ దివేది ఆధ్వర్యంలో ప్రత్యేకంగా మట్టితో చేసిన శివలింగానికి వేదమంత్రాలతో భక్తిశ్రద్ధలతో సంప్రదాయ సిద్ధంగా పంచామృత అభిషేకాలను చేశారు. భక్తులు రుద్రాభిషేకంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ కమిటీ భక్తులకు కావలసిన ఏర్పాట్లను పర్యవేక్షించారు.ఈ రుద్రాభిషేకంలో ఆలయ ధర్మకర్త కొణతం కృష్ణారెడ్డి, చెరువు సంఘం చైర్మన్ పెరబోయిన వీరయ్య, విశ్రాంత ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షుడు చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు యారవ సురేష్, పులిజాల వెంకటరమణారావు, దుర్గారావు, చిన్నపల్లి శ్రీనివాస్, లక్ష్మారెడ్డి, యాద అనిల్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## బేటీ బచావో బేటీ పడావో పై అవగాహన

గరిడేపల్లి,జూలై 28,ప్రభాతవార్త:




బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమంపై విద్యార్థినిలు అవగాహన కలిగి ఉండాలని జిల్లా కో ఆర్డినేటర్ చైతన్య అన్నారు.సోమవారం గరిడేపల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమంపై అవగాహన నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పథకం బాలికల సంక్షేమం,వారి చదువుల కోసం భారత ప్రభుత్వం 2015 లో ఏర్పాటు చేసిన పథకం అని తెలిపారు.బాలికలకు చదువు యొక్క విశిష్టత, జీవితంలో ఎన్ని సమస్యలు వచ్చిన ధైర్యంగా ఎదుర్కొని నిలబడాలని అన్నారు.గురువులను,తల్లితండ్రుల ను గౌరవించి చదువులో ఉన్నత శిఖరాల అవరోధించాలని అన్నారు. ఋతుక్రమ పరిశుభ్రత నిర్వహణ గురించి వివరుంచారు. అదేవిదంగా సోషల్ మీడియా పట్ల అవగాహన కల్పించడం జరిగింది. కార్యక్రమం లో జిల్లా మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ కుక్కడపు వినోద్, ఏంటిఎస్ భవ్యశ్రీ, పాఠశాల ఎస్ఓ శైలజ, ఉపాధ్యాయు రాలు కల్పన, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## హెపటైటిస్ వ్యాధిపై అవగాహన

గరిడేపల్లి,జూలై28,ప్రభాతవార్త:




గరిడేపల్లి ప్రాథమికఆరోగ్య కేంద్రం లో హెపటైటిస్ వ్యాధిపై సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డాక్టర్ వి. నరేష్ మాట్లాడుతూ కాలేయ వాపు వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు.ఈవ్యాధి కలుషిత నీరు,కలుషిత ఆహారంతో పాటు,కొన్ని రకాల వైరస్ ల వలన కూడా ఈ వ్యాధి వ్యాపిస్తుందని అన్నారు.సాధారణంగా హెపటైటిస్ తి,తీ,ది వంటి వైరల్ హెపటైటిస్ కాలేయానికి నష్టంకలిగించి దీర్ఘకాలికంగా వ్యాధులకు దారి తీస్తాయన్నారు. జ్వరం,వికారం,వాంతులు,మూత్రం పసుపు రంగులోకి మారటం,పొత్తి కడుపునొప్పి లాంటి లక్షణాలు ఉన్నట్లయితే వెంటనే హాస్పిటల్ కు వచ్చి పరీక్షలు చేయించుకోవాలన్నారు. హెపటైటిస్ వ్యాధికి సంబంధించి పుట్టిన వెంటనే చిన్న పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలను అందించడం జరుగుతుందన్నారు.ప్రతిఒక్కరు చిన్న పిల్లలకు టీకాలు వేయించడంతో పాటు ప్రతి ఒక్కరు నీటిని వేడి చేసి చల్లార్చి తీసుకోవాలన్నారు.ఆహారం విషయంలో కూడా శుభ్రత పాటించాలన్నారు.బయట లభించే ఆహార పదార్థాలను తీసుకోకపోవడం మంచిదన్నారు.ఇంట్లోనే వేడిఆహార పదార్థాలను తీసుకోవాలన్నారు.మంచి పోషకవిలువలు ఉన్న ఆహారాన్ని తీసుకోవాలన్నారు.ప్రతి ఒక్కరు చేతులశుభ్రత,వ్యక్తిగతపరిశుభ్రత పాటించాలన్నారు.కార్యక్రమంలో పీ.హెచ్.ఎన్ శారద ,సూపర్వైజర్స్ అంజయ్య గౌడ్ ,వెంకటరమణ, అశోక్ ,సాయి కుమార్, ఉపేందర్, స్టాఫ్ నర్స్ యశోద, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్,సరస్వతి ,కవిత, విజయ ,రాజకుమారీ, అంజలి, అరుణ,సైదమ్మ గ్రామ ప్రజలు,పాల్గొన్నారు.




## ఉపాధ్యాయులు, పెన్షన్ దారులు అందరికీ హెల్త్ కార్డులు ఇవ్వాలి



హుజూర్‌నగర్ టౌన్,జూలై 28,ప్రభాతవార్త:

ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు హెల్త్‌కార్డులు అందించాలని హుజూర్‌నగర్ మండల ప్రభుత్వ పెన్షనర్ల సంఘం గౌరవ అధ్యక్షులు అంకతి అప్పయ్య అన్నారు.పట్టణంలోని రిటైర్డ్‌ఉద్యోగుల,పెన్షనర్ల కార్యాలయంలో సోమవారం సామూహిక జన్మదిన వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం హెల్త్‌కార్డుల విషయంలో నిర్లక్ష్యం చూపడం వల్ల అనేకమంది మెరుగైన వైద్యం చేయించుకోలేక ఇబ్బందులు పడటంతో పాటు అనేకమంది మరణిస్తున్నారని అన్నారు.ఉద్యోగుల బేసిక్ లో ఒకశాతం ప్రభుత్వానికి జమ చేస్తామని ఉద్యోగసంఘాలు ముందుకు వచ్చినప్పటికీ క్యాష్‌లెస్ వైద్యం అందించ డంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందని విమర్శించారు.ప్రభుత్వం తక్షణమే హెల్త్‌కార్డులను జారీచేసి అమలు చేయాలని కోరారు.అంతేకాకుండా ఉద్యోగులకు బకాయిపడ్డ డిఏ లు ఇవ్వటంతో పాటు పిఆర్‌సి ఇవ్వాలని కోరారు.పెన్షనర్ల కార్యాలయంలో ఎన్ని అవాంతరాలు ఎదురైన జన్మదిన వేడుకలు నిరంతరం జరపాలని కోరారు.ఈ సందర్భంగా సుమారు ఆరుగురు రిటైర్డ్ ఉద్యోగులకు జన్మదిన వేడుకలు నిర్వహించారు.అలాగే రిటైర్డ్ ఉద్యోగిని తుమ్మ విజయమేరీ పెన్షనర్ల కార్యాలయానికి క్యారంబోర్డు ను బహుకరించారు.ఈ కార్యక్రమానికి సంఘం అధ్యక్షులు చెన్నా సోమయ్య అధ్యక్షత వహించగా పెన్షనర్ల సంఘం నాయకులు ఎంబి. దేవదానం,కొప్పుల వీరారెడ్డి, రఘునాథ్,ఎంఎస్ఎన్ రాజు,పారుపల్లి చంద్రశేఖర్,రామలక్ష్మి,థర్మారి వెంకటేశ్వర్లు,కెవిఎన్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## వైశ్య రాజకీయ రణభేరిని విజయవంతం చేయాలి

జిల్లా అధ్యక్షుడు వెంపటి వెంకటేశ్వరరావు

గరిడేపల్లి,జూలై28,ప్రభాతవార్త:



హైదరాబాద్‌లోని నాంపల్లి ఎగ్జిబిషన గ్రౌండ్‌లో ఆగస్టు 3వ తేదీన నిర్వహించే వైశ్య రాజకీయ రణభేరి సభను విజయవంతం చేయాలని జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వెంపటి వెంకటేశ్వరరావు,మండల అధ్యక్షుడు ఓరుగంటి శ్రీనివాస్ కోరారు.సోమవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో ఆర్యవైశ్య సంఘ సమావేశం నిర్వహించారు.రణభేరికి సంబంధించిన పోస్టర్‌ను ఆర్యవైశ్య సంఘం నాయకులతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్యవైశ్యుల ఆత్మగౌరవం,హక్కుల సాధన కోసం రణభేరి నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్రంలోని అన్ని మండలాల నుంచి ఆర్యవైశ్యులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు.జనాభా ప్రాతిపదికన వైశ్యులకు అన్ని రాజకీయ పార్టీలు స్థానిక సంస్థల ఎన్నికల్లో సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గరినే శ్రీధర్, అదనపు ప్రధాన కార్యదర్శి నూనె నాగన్న,జిల్లా ఉపాధ్యక్షులు ఓరుగంటి పురుషోత్తం, తాటికొండ లక్ష్మణ్,పైడిమర్రి నరసింహారావు, గెల్లి సతీష్,వీరమల్ల రమేష్,శ్రీరంగం ప్రసాద్,రత్నాకర్,బూరుగు శంకర్, పబ్బతి సురేష్,ఓరుగంటి వీరస్వామి, ఈగ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీ స్త్రీలకు న్యూట్రిషన్ కిట్లు పంపిణీ




**మోటకొండూర్ జూలై 28 ప్రభాతవార్త**

స్తంఘమిత్ర స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ విజయ్ ఆధ్వర్యంలో సంఘమిత్ర స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు రోటరీ క్లబ్ అఫ్ హైదరాబాద్ ఎమరాల్డ్ అధ్యక్షులు బొట్ల సంపత్ సౌజన్యంతో గర్భిణీ స్త్రీలకు న్యూట్రిషన్ కిట్లు పంపిణీ చేశారు రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ డైరెక్టర్ నిహారిక, డాక్టర్ విజయ్ లు పాల్గొని మాట్లాడుతూ గంట సమయం పాటు గర్భిణీలకు కౌన్సెలింగ్ ఇస్తూ కడుపులో బిడ్డ పరిపూర్ణంగా ఎదగడానికి రోజువారి పాటించ వలసిన వ్యాయామాలు, యోగ ఆసనాలను నేర్పిస్తూ గర్భిణీ మహిళలు ప్రారంభం నుండి ఏలాంటి ఒత్తిడికి లోనవ్వకుండా వైద్యుల సలహా పాటిస్తూ పౌష్టికమైన సమతుల్య ఆహారాన్ని తీసుకుంటూ కాలానుగుణంగా వచ్చే ఫలాలను తీసుకుంటూ కడుపులో బిడ్డ సంపూర్ణ ఎదుగుదలకు తోడ్పడాలని సూచించారు అదేవిధంగా శీతల పానీయాలు సోషల్ మీడియా పలు సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉంటూ మంచిని మాత్రమే స్వీకరిస్తూ ప్రశాంత వాతావరణంలో గడపాలని సూచించారు సరైన ఆహారం సమయానికి నిద్రతో పాటు ఒత్తిడి లేని మానసిక ప్రశాంతతను అలవర్చుకోవడం ద్వారా 9 నెలల కాలంలో బిడ్డ పరిపూర్ణ ఎదుగుదలను కృషి చేస్తూ ప్రసవానంతరం కూడా శిశువును ఏ విధంగా చూసుకోవాలో సూచించారు. పుట్టబోయే బిడ్డ మానసిక స్థితి శారీరక ఎదుగుదల జాగ్రత్తల వల్ల పరిపూర్ణంగా పొందవచ్చు అన్నారు నెల నెల డాక్టర్ల పర్యవేక్షణతో మందుల వాడకంతో వాడకంతో పాటు నిరంత వ్యాయామం మానసిక ప్రశాంతత అలవర్చుకోవాలని కోరుతూ ఈ రకమైన అవగాహన సదస్సు నిర్వహించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు సంఘమిత్ర స్వచ్ఛంద సంస్థ వారికి ధన్యవాదాలు తెలిపారు సంఘ మిత్ర వ్యవస్థాపకులు బొట్ల సంపత్ మాట్లాడుతూ ఇలాంటి సేవా కార్యక్రమాలు రాబోయే రోజుల్లో మరింత విస్తరిస్తామని ఇందుకు సహక రించిన వైద్య బృందానికి అన్ని గ్రామాల ఆశా వర్కర్లకు సంఘమిత్ర సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు, వైద్య సిబ్బంది గ్రామ ప్రముఖులు మాజీ ఉపసర్పంచ్ బొట్ల నరసింహ, స్థానిక ఆర్ఎంపీ డాక్టర్ రామస్వామి, సంఘమిత్ర సభ్యులు భూమండ్ల బంగారి, రేగు రమేష్, భూమన్న ,శివకుమార్, తదితరులు పాల్గొన్నారు

## ఐటిఐ లో అద్భుత ఉపాధి అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలి

**ఆలేరు జూలై 28 ప్రభాతవార్త**

ఐటిఐ లో అద్భుత ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఐటిఐ కళాశాల ప్రిన్సిపల్ హరికృష్ణ అన్నారు. సోమవారం ఆయన వివరాలు తెలుపుతూ తెలంగాణ ప్రభుత్వం యువతలో శిక్షణ నైపుణ్యాలను, అద్భుత ఉపాధి అవకాశాలను కోసం ఆలేరు ఐటిఐ లో ఏర్పాటు చేసిన అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ (ఏ టీ సి) లో 2025 విద్యా సంవత్సరానికి ప్రవేశాలు కొరకు. ।Gı కోర్సు లు మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ ఆటోమేషన్, ఇండస్ట్రియల్ రోబోటిక్స్, డిజిటల్ మ్యానుఫ్యాక్చరింగ్ టెక్నీషియన్, ఆర్టిజన్ యూజింగ్ అడ్వాన్స్డ్ టూల్స్,. బేసిక్ డిజైనర్ , వర్చువల్ వెరిఫైయర్ ( మెకానికల్) అడ్వాన్స్డ్ సి ఎన్ సి మిషన్ టెక్నీషియన్,. మెకానిక్ ఎలక్ట్రిక్ వెహికల్స్ అడ్మిషన్ కొరకు వెబ్సైట్లో ఆన్లైన్లో దరఖాస్తు చేసుకొని ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో ప్రభుత్వ ఐటిఐ ఆలేరులో సంప్రదించి సీటు పొందగలరని తెలిపారు

## శ్రీస్వయంభును దర్శించుకున్న హుజూర్‌నగర్ సీనియర్ సివిల్ జడ్జి

**మేళ్లచెరువు జూలై 28 ప్రభాతవార్త**



స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో వేంచేసియున్న శ్రీస్వయంభు శివలింగమును సోమవారం హుజూర్ నగర్ కోర్టు సీనియర్ సివిల్ జడ్జి రాధాకృష్ణచౌహాన్ దర్శించుకున్నారు. గోత్రనామాలతో అభిషేకములు జరిపించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ మ ర్యాదలతో జడ్జిని ఆశీర్వదించి సత్కరించారు. ఈ కార్యక్రమాలలో ఆలయ అధికారులు, అర్చకులు, ధర్మకర్తలు పాల్గొన్నారు.

## వంగపల్లి వాసిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గొంగిడి



**యాదగిరిగుట్ట, జూలై 28 ప్రభాతవార్త**

యాదగిరిగుట్ట మండలం వంగపల్లి గ్రామానికి చెందిన ఎండి జావేద్ కు సికింద్రాబాద్ యశోద ఆసుపత్రిలో కిడ్నీ సంబంధిత ఆపరేషన్ జరుగగా సోమవారం మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్రెడ్డి పరామర్శించి డాక్టర్ల ద్వారా ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

## అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించిన ఎంపీడీవో

**తుర్కపల్లి, జూలై 28 ప్రభాతవార్త**



ములకలపల్లి గ్రామంలోని అంగన్వాడి కేంద్రాన్ని సోమ వారం ఎంపీడీవో లెంకల గీతారెడ్డి ఆకస్మికంగా సంద ర్శించారు. అంగన్వాడి కేంద్రంలోని రిజిస్టర్లను, చిన్న పిల్లలకు అందజేసే కోడి గుడ్డను, బియ్యాన్ని పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. అనంతరం పీహెచ్సీ సబ్ సెంటర్ ను, ప్రాథమిక పాఠశాలలోని పోలింగ్ కేంద్రాలను, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ తునికి సులోచన, పంచాయతీ కార్యదర్శి నాగరాజు పాల్గొన్నారు

## ప్రధానోపాధ్యాయుల పోస్టులను వెంటనే మంజూరు చేయాలి.

**.ఆలేరు జూలై 28 ప్రభాతవార్త**



ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయుల పోస్టులను వెంటనే మంజూరు చేయాలని పి ఆర్ టి యు టి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గడసంతల మధుసూదన్ అన్నారు సోమవారం ఆలేరు మండల శాఖ ఆధ్వర్యంలో మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆలేరు నందు పి ఆర్ టి యు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మండల అధ్యక్షుడు మాధవి జోసఫ్ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. 11.12 జీవోలను సవరించి కామన్ సీనియారిటీ తో పదోన్నతులు కల్పించాలని, సెప్టెంబర్ 1 సిపిఎస్ విద్రోహ దినాన్ని ఇంద్ర పార్క్ వద్ద మహా ధర్నాను విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడల చైర్మన్ బూడిద శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు బు ష్పాక రాములు, జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు రావుల సత్యనారాయణ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి నా రెడ్డి దశమంత రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు సైదులు, మండల అసోసియేట్ అధ్యక్షులు గుండెబోయిన మల్లయ్య, పోరెడ్డి రంగయ్య, సుదర్శన్, సంపత్, శేఖర్, సంజీవరెడ్డి, సంగీత, రేణుక, నాగలక్ష్మి ్ర పాల్గొన్నారు.

## నేడు సి పి ఎం జిల్లా విస్తృత సమావేశం

**మోటకొండూర్ జూలై 28 ప్రభాతవార్త**

చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో మంగళవారం జరుగుతున్న సి పి ఐ ఎం పార్టీ జిల్లా విస్తృత సమావేశాన్ని జయప్రదం చేయాలని ఆపార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొలగాని జయరాములు పిలుపు నిచ్చారు. జిల్లా ప్రజా సమస్యల పై ఈ సమావేశంలో చర్చించి వాటి పరిష్కారం కోసం భవిషత్ ప్రణాళిక రూపొందిం చుకోవడం కోసం సమావేశంలో ఎంపిక చేయబడిన పార్టీ నాయకులు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొల్లూరు ఆంజనేయులు, వడ్డెబోయిన మహేందర్, బందెల పోచయ్య, చీరాల ఉపేందర్, చెరుకు అనిల్, కొల్లూరి సుధాకర్, కొల్లూరి రమేష్, భైరపాక సర్వేయ్య, కొమ్ముగాని దశరథ, కాలియా గోపాల్, దుంప సుదర్శన్,




## రాష్ట్ర స్థాయి యు 12 అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన విద్యార్థి



**రాజపేట, జూలై 28 ప్రభాతవార్త**

భువనగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా ప్రాంగణంలో నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో జడ్.పి.హెచ్.ఎస్ దూది వెంకటాపురం విద్యార్థి త్యాగరాజు ప్రభుదాసు ప్రతిభ కనపరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. 60 మీటర్ల పరుగులో మొదటి స్థానం, లాంగ్ జంప్ విభాగంలో మొదటి స్థానం సాధించి రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు అర్హత సాధించాడు. ఆగస్టు 7వ, తేదీన జనగామ జిల్లా ధర్మకంచ స్టేడియంలో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో త్యాగరాజు ప్రభుదాస్ పాల్గొనబోతున్నట్లు ప్రధానోపాధ్యాయురాలు తెలిపారు. ఈ విజయం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి ్ర , ఉపాధ్యాయ బృందం త్యాగరాజు ప్రభుదాస్ కు శుభాకాంక్షలు తెలియజేస్తూ , భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆశాభావం వ్యక్తం చేసే అభినందించారు.

## రెయిన్ బో స్కూల్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎంఈఓ



**.రాజాపేట, జులై 28 ప్రభాతవార్త**

ర్తాజాపేట మండలం కేంద్రంలో నూతనంగా ప్రారంభమైన రెయిన్ బో స్కూలును సోమవారం మండల విద్యాధికారి రమేష్ ఆకస్మికంగా సందర్శించారు. వివిధ రికార్డులను పరిశీలించి, సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులకు, యాజమాన్యానికి అమూల్యమైన సూచనలను చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యాన్ని ఏర్పరచుకొని క్రమశిక్షణతో వాటిని సాధించుకోవాలని సూచించారు. పాఠశాల యాజమాన్యం ఎంఈఓ చందా రమేష్ ను ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో రెయిన్బో స్కూల్ కరస్పాండెంట్ ఠాకూర్ పున్ రాజ్ సింగ్, ప్రిన్సిపల్ కపిల్ దేవ్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పాత గుట్టలో సాంప్రదాయంగా



## స్నపన తిరుమంజనం

**యాదగిరిగుట్ట జూలై 28 ప్రభాతవార్త**

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ ్రనరసింహస్వామి వారి ఆలయం పాత గుట్టలో సోమవారం ఆండాళ్ తిరు నక్షత్రం సందర్భంగా అమ్మవారికి స్నాపన తిరుమంజనం విశేష అలంకారం నిర్వహించి అమ్మవారికి తనియ

## సెవెన్ స్టార్ హోటల్‌పై కమిషనర్ ఆకస్మిక తనిఖీ

.సూర్యాపేట జూలై 28 (ప్రభాతవార్త):

పట్టణ పరిధిలోని రాయని గూడెం గ్రామ శివారులో ఉన్న, ప్రముఖ సెవెన్ స్టార్ హోటల్‌ను ఆకస్మికంగా,మున్సిపల్ కమిషనర్ హన్మంతరెడ్డి తనిఖీ చేసి. హోటల్‌లో పారిశుద్ధ్య పరిస్థితులు, నాణ్యత ప్రమాణాలు, నిల్వ ఆహార పదార్థాల పరిస్థితిని సమీక్షి ంచారు. ప్రజలకు నాణ్యమైన ఆహారమే అందాల్సిన బాధ్యత హోటల్ యాజమాన్యంపై ఉందని ఆయన పేర్కొన్నారు.తనిఖీ సందర్భంగా కమిషనర్ హన్మంతరెడ్డి మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్యాన్ని విస్మరించి వ్యాపార లాభాల కోసం గడువు ముగిసిన పదార్థాలు లేదా శుభ్రత లేని వంట గదులు వాడితే, ఆహార భద్రతా చట్టాల కింద కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. హోటల్ వంటగది, స్టోరేజ్ ప్రాంతాల్లో పరిశుభ్రత, చెత్త నిర్వహణ, శుభ్రంగా ఉండాల్సిన కిచెన్ యుటెన్సిల్స్, పనివారి హెల్త్ హైజీన్‌ను సమీక్షి ంచారు.ఈ సందర్భంగా కొన్ని చిన్నపాటి లోపాలను గుర్తించి హోటల్ యాజమాన్యానికి తగిన సూచనలు చేశారు. భవిష్యత్‌లో ఇటువంటి తప్పిదాలు జరిగితే



హోటల్ లైసెన్స్ రద్దు వరకు చర్యలు తీసుకునేందుకు వెనుకాడబోమని స్పష్టం చేశారు.ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం మున్సిపల్ విభాగం తరచుగా ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తుందని,పట్టణంలోని ఏ హోటల్ అయినా నిబంధనలు తప్పితే కఠినంగా వ్యవహరిస్తామని కమిషనర్ హన్మంతరెడ్డి స్పష్టం చేశారు.

## సీజనల్ వ్యాధులు,పరిసరాల పరిశుభ్రత పై హ విద్యార్థులకు అవగాహన

.నూతనకల్.. జూలై 28 (ప్రభాతవార్త)..

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల ఆరోగ్యశాఖ అధికారులు వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులు,పరిసరాల పరిశుభ్రత పై సోమవారం విద్యార్థులకు సిహెచ్ఓ చరణ్ నాయక్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకాలంలో వర్షాలు పడడం వలన మన ఇంటి పరిసరాలలో నీరు నిల్వ ఉండడం వలన దోమలు స్థావరాన్ని ఏర్పాటు చేసుకుని ఉండి అవి కుట్టడం వలన మలేరియా,డెంగ్యూ,చికెన్ గున్యా వంటి వ్యాధులు సంభవిస్తాయని,అవి ఒకరి నుండి మరొకరికి కుట్టడం ద్వారా వ్యాపింపజేస్తాయని, వర్షాకాలంలో నీరు కలుషితం కావడం వలన, కలుషితమైన ఆహార పదార్థాలు ఈగలు వాలిన ఆహార పదార్థాలు తినడం



వలన విరోచనాలు, బంక విరోచనాలు, కలరా వంటి రోగాలు ప్రబలే అవకాశం ఉన్నందున వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత తప్పక పాటించాలని వేడివేడి ఆహార పదార్థాలు తీసుకోవాలని, కాచి చల్లార్చిన, పరిశుభ్రమైన నీటిని త్రాగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ రాములు నాయక్ నగేష్, ఏఎన్ఎం జ్యోతి పుష్ప, ఆనంద్ గౌడ్ సీతారాం రెడ్డి ఆశా కార్యకర్తలు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్య వ్యవస్థ ను బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యం

నాగారం జూలై 28 (ప్రభాత వార్త)

విద్య వ్యవస్థ ను బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష ్యం అని తుంగతుర్తి నియోజక వర్గ ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు.సోమవారం మండల పరిధిలోని వర్ధమానుకోట లో కస్తూరి భా బాలికల పాఠశాల భవనం ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినీ లు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అన్నారు.విద్యకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యతను ఇస్తుంది అని అన్నారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఏడు వందల స్కూల్ మూసి వేస్తే మన ప్రభుత్వం అన్ని స్కూల్ లు తెరిపించి పేద విద్యార్థులకు విద్యను అందుబాటులోకి తెచ్చింది అని అన్నారు.తుంగతుర్తి నియోజక వర్గ లో ఇంటిగ్రేటెడ్ స్కూల్ తిరుమలగిరి కి జూనియర్ కాలేజీ మంజూర్ చేయించినానని అన్నారు.పాఠశాల లో పద్నాలుగు ఫీట్ల తో సి సి రోడ్డు



పాఠశాల చుట్టూ ప్రహరీ గోడ మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ వాసం ప్రభాకర్ ఈ డబ్ల్యూ ఐ డి సి డి ఈ ఈ రమేష్ జి సి డి ఓ పూలన్ ఎస్ వో శిరిన్ బేగం డి సి సి బి డైరెక్టర్ గుడిపాటి సైదులు పాఠశాల చైర్ పర్సన్ వెంకటమ్మ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఆకుల బుచ్చిబాబు మండల పార్టీ అధ్యక్షులు తొడుసు లింగయ్య మండల సీనియర్ నాయకులు పానుగంటి నరసింహ రెడ్డి ఎలమకంటి సోమయ్య బండగొర్ల కన్నెబోయిన వెంకటభిక్షం జనార్ధన్ యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల ప్రతాప్ భిక్షం ఆంజనేయులు రామ్మూర్తి బయ్యం వెంకన్న సాయి కుమార్ పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై ప్రజలకి అవగాహన కల్పించాలి

సూర్యాపేట జూలై 28 (ప్రభాతవార్త):

సీజనల్ వ్యాధులపై ప్రజలకి అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ పి రాంబాబు తో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ప్రజలనుండి అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలంలో గ్రామాలలో, వార్డులలో ఎప్పటికప్పుడు శానిటేషన్ పనులు చేయాలని అన్నారు.ప్రజావాణి అర్జీలకి అధిక ప్రాధాన్యతనివ్వాలని ప్రతి అర్జీకి సంబంధించి ఖచ్చితమైన సమాధానంతో కూడిన కాపీని అర్జీదారునికి పంపాలని తెలిపారు. అలా చేయకపోతే ప్రజలు ఒకే సమస్యకి మరల దరఖాస్తు చేయటం జరుగుతుందని తెలిపారు.ప్రజావాణి లో భూ సమస్యలకి సంబంధించి 107 దరఖాస్తులు, పంచాయతీ రాజ్ శాఖకి 11 దరఖాస్తులు,మున్సిపల్ కమిషనర్లకి 9దరఖాస్తులు,ఇతర శాఖలకి సంబంధించి 19 దరఖాస్తులు వచ్చాయని ప్రజావాణి లో మొత్తం 146 దరఖాస్తులు వచ్చాయని వాటిని



పరిష్కరించుటకి సంబంధిత అధికారులకి పంపించటం జరిగిందని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమం లో డి ఆర్ డి ఎ పిడి వివి అప్పారావు,డి ఎఫ్ ఓ సతీష్ కుమార్, డి ఈ ఓ అశోక్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, డి సి ఓ పద్మ, డి ఎస్ ఓ మోహన్ బాబు,సంక్షేమ అధికారులు దయానంద రాణి, శ్రీనివాస నాయక్, శంకర్,జగదీశ్వర రెడ్డి, కలెక్టరేట్ ఏ ఓ సుదర్శన్ రెడ్డి, సూపరిటెండెంట్లు సాయి గౌడ్,సంతోష్ కిరణ్, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 2న మండల కేంద్రంలో జరిగే సదస్సు ను జయప్రదం చేయండి

..నూతనకల్.. జూలై 28 (ప్రభాత వార్త)

. భారత రాజ్యాంగంలో కల్పించబడిన జీవించే హక్కును, భావ ప్రకటన స్వేచ్ఛలను మోడీ ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరుతో హరించి వేస్తుందని,ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక జిల్లా కన్వీనర్ ఎల్.భద్రయ్య,ఉమ్మడి జిల్లా కో ఆర్డినేటర్ చింతరెడ్డి సుధాకర్ రెడ్డి అన్నారు.సోమవారం మండల కేంద్రంలో ఆదివాసీల హక్కులను కాపాడాలని, ఆపరేషన్ కగార్ ను నిలిపివేయాలని ఆగస్టు 2న మండల కేంద్రంలోని సాయిరాం ఫంక్షన్ హాల్ లో జరిగే సదస్సు ను జయప్రదం చేయాలని కోరుతూ ఆ సభ పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం రాజ్యాంగ బద్ధహక్కులను అమలు చేయకుండా,వివక్షత పూరితంగా వివిధ వర్గ ప్రజలపై నిరంకుశత్వంగా వ్యవహరిస్తు అణిచివేస్తుందని అన్నారు.ప్రజల సంపదను, వనరులను క్రమక్రమంగా కార్పొరేట్, బహుళ జాతి కంపెనీలకు అప్పజెప్పడానికి కుట్రపూరితంగా ఆపరేషన్ కగార్ ను అమలు చేస్తూ వ్యవహరిస్తున్నారని, దీనికోసం అడవిలోని ఆదివాసీలను గెంటివేసి అటవీ సంపదను దోచుకోనున్నారని, సంబాల కేశవరావు హత్య జరిగిన మరసటి రోజున ఆదానికి 2500 ఎకరాల అటవీ భూమిని అప్ప చెప్పారని విమర్శించారు. ఆగస్టు 2న జరిగే సదస్సు లో పెద్ద ఎత్తున ప్రజలు, ప్రజాస్వామికవాదులు, విద్యార్థులు, మేధావులు, కార్మికుల పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఐఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి గంట నాగయ్య, సిపిఎం మండల కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి తోట్ల ప్రభాకర్, రైతు సంఘం నాయకులు మాధవరెడ్డి, సిపిఐ ( ఎం.ఎల్) న్యూ డెమోక్రసీ డివిజన్ నాయకులు దేశోజు మధు, పి ఎస్ యు నాయకులు ఆవుల నాగరాజు, ఎం వెంకటరెడ్డి సిపిఐ నాయకులు బి. వెంకటేశ్వర్లు, దప్పు రామన్న తిరుమలేష్,గద్దం శ్రీను, రవి, ఏఐ పీకేఎస్ జిల్లా కార్యదర్శి పేర్ల నాగయ్య తదితరులు పాల్గొన్నారు.




## రామాలయంలో ఘనంగా గోదాదేవికి పూజలు

తుంగతుర్తి. జూలై 28. (ప్రభాతవార్త..



శ్రీపట్టాభి సీతారామచంద్రస్వామి దేవాలయంలో ఆండాళ్ తిరు నక్షత్రం సందర్భంగా గోదాదేవికి భక్తులు సోమవారం అభిషేకం నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించి గోదాదేవి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రధాన అర్చకులు కాటూరి రామాచార్యులు ఆధ్వర్యంలో మంటపంపై అమ్మవారిని అలంకరించి అష్టోత్తర పుష్పార్చన, కుంకుమార్చన, పారాయణములు అమ్మవారి తనియను భక్తులతో పఠించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా భక్తులు, పూజారులు పాల్గొన్నారు.

## పిల్లలకు మద్యం, పొగాకు ఉత్పత్తులు అమ్మవద్దు

సూర్యాపేట జూలై 29 (ప్రభాతవార్త):

బహిరంగంగా మద్యం తాగడం, ధూమపానం చేయడం లాంటివి చట్టరీత్యా నేరం అని జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ గారు ఒక ప్రకటనలో తెలిపినారు. ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలపై జిల్లా వ్యాప్తంగా నిఘా ఉంచాం అని, అక్రమ సిట్టింగ్ లు, బహిరంగంగా మద్యం తాగడం, సిగరెట్ తాగడం లాంటి అసాంఘిక చర్యలకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవటం జరుగుతుంది అని ఎస్పీ హెచ్చరించారు. ఇలాంటివి చూసి వాటికి పిల్లలు అలవాటు పడి తప్పుడు మార్గం లోకి వెళ్ళే అవకాశం ఉన్నది అని గుర్తు చేశారు. కావున ప్రతి ఒక్కరికీ సామాజిక బాధ్యత ఉండాలని ఇలాంటివి బహిరంగంగా చేయడం మానుకోవాలని అన్నారు. బహిరంగంగా మద్యం తాగడం, ఎదుటివారికి ఇబ్బంది కలిగించడం చేస్తే పట్టణ న్యూసెన్స్ చట్టం ప్రకారం కేసులు నమోదు చేస్తాం అన్నారు.మైనర్ పిల్లలకు మద్యం, పొగాకు ఉత్పత్తుల లాంటి మత్తు పదార్థాలను అమ్మువద్దు అని హెచ్చరించారు. వీటి వల్ల పిల్లలు చెడు వ్యసనాలకు అలవాటు పడి నేరాలకు పాల్పడే అవకాశం ఉన్నదని, పిల్లల భవిష్యత్తు అంధకారం అవుతుంది అని గుర్తు చేశారు

## ఘనంగా బోనాల పండుగ



మోతె.. జూలై 28 (ప్రభాత వార్త.

.మండల పరిధిలోని హుస్సేనాబాద్ గ్రామంలో సోమవారం బోనాల పండుగను భక్తి శ్రద్ధతో జరుపుకున్నారు . అమ్మవారికి తొలి బోనం సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో మహిళలు భాజా భజంత్రీల మధ్య బోనాలు నెత్తిన పెట్టుకుని ఊరేగింపుగా తరలివచ్చారు. అనంతరం గ్రామ దేవతకు మొక్కలు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, యువకులు చిన్నారులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు

# దొంగతనం కేసును ఛేదించిన పోలీసులు

**ముగ్గురు నిందితుల అరెస్టు**

**వారి వద్ద నుంచి రూ.4 లక్షల నగదు, 5 గ్రాముల బంగారం బిస్కెట్లు, వాహనం, మోబైల్ ఫోన్లు స్వాదీనం**



*చౌటుప్పల్, జూలై 28 ప్రభాతవార్త*

చౌటుప్పల్ పట్టణంలో చిన్నకొండూరు రోడ్డులోని మసీదు వద్ద ఈ నెల 26న కారు డిక్కీలో నుంచి సినీ పక్కీలో రూ.4 లక్షల గనదును దొంగిలించిన దొంగల ముఠాను చౌటుప్పల్ పోలీసులు 24 గంటల్లోనే ఛేదించారు. నిందితనలను అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.4 లక్షల నగదు, ఐదు గ్రాముల బంగారు బిస్కెట్లు, సెల్ ఫోన్లు, ఇతర వస్తువులను స్వాదీనం చేసుకున్నారు. పోలీస్ ఇన్స్పెక్టర్ మన్మదకుమార్ తెలిపిన కేసు వివరాలు ఇలా ఉన్నాయి. ఈ నెల 26న మధ్యాహ్నాం సమయంలో చిన్నకొండూరు రోడ్డులో గల మసీదు వద్ద వీరంగంధం శ్రీనివాస్ కారును పార్కింగ్ చేసి ఉంచిన సమయంలో కారులో ఉన్న రూ.4 లక్షలను దుండగుడు అయిన మేవుల పుల్లారావు అలియాస్ శివ అపహారించారు. బాదితుడి ఫిర్యాదే మేరకు చౌటుప్పల్ ఎసిపి పటోళ్ల మధుసూదన్‌రెడ్డి పర్యవేక్షణలో కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు జరుపుతున్నారు. కేసు ధర్యాప్తులో భాగంగా సోమవారం ధర్మోజిగూడెం వద్ద ఎస్ఐ యాదగిరి ఆధ్వర్యంలో వాహనాలను తనిఖీ చేస్తుండగా ముగ్గురు నిందితులు పోలీసులకు పట్టుబడ్డారు. నిందితులైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నెహ్రూ నగర్, మాచర్ల పల్నాడు జిల్లాకు చెందిన వేముల పుల్లారావు అలియాస్ శివ(38)తో పాటు ఇందిరమ్మ లే ఔట్ కాలనీ, చంద్రపాలం, పిడుగురాళ్ల మండలం, పల్నాడు జిల్లాకు చెందిన మిద్దె జగదీష్‌బాబు(46), శరీన్ నగర్, కల్లూరు మండలం కర్నూల్ జిల్లాకు చెందిన కర్వాల సునిల్‌కుమార్(45)లు పట్టుబడ్డారు. మనో నిందితుడు బత్తుల సాంభవిఆరావు పరిరాలో ఉన్నాడు. పట్టుబడిన వారి వద్ద నుంచి రూ.4 లక్షల నగదు, ఐదు గ్రాముల బంగారు బిస్కెట్లు, మోబైల్ ఫోన్, అద్దెకు తీసుకున్న వాహనం, ఇతర పరికరాలను స్వాదీనం చేసుకున్నారు. పోలీసుల విచారణలో చేసిన నేరాన్ని నిందితులు ఒప్పుకున్నారని తెలిపారు. నిందితులు గతంలోనూ నకిలీ నోట్ల ముఠా, నకిలీ బంగారం కేసుల్లో అరెస్టు అయినట్లు తెలిపారు. కాగా చోరీ కేసును వేగవంతంగా ఛేదించిన ఇన్స్పెక్టర్ నమ్మదకుమార్‌తెఓ పాటు ఇతర పోలీసులను ఉన్నతాధికారులు అభినందించారు.




## అక్రమంగా పశువులను తరలిస్తున్న లారీ పట్టివేత

*చౌటుప్పల్, జూలై 28 ప్రభాతవార్త*



కొత్తగూడెం సంత నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా లారీలో పశువులను హైద్రాబాద్‌లోని బహదూర్‌పురకు తరలిస్తుండగా చౌటుప్పల్ మండలం ఖైతాపురం వద్ద పశువుల లారీ నెం.ఎపి 12 వి 1448 గల వాహనాన్ని పోలీసుల సహకారంతో భజరంగ్‌దల్ కార్యకర్తలు సోమవారం అడ్డుకుని పట్టుకున్నారు. ఈ సందర్బంగా లారీలో అక్రమంగా తరలిస్తున్న గోవులను పట్టుకుని పెట్రోలింగ్ మోబైల్-2 పోలీసులకు అప్పగించారు. పట్టుబడిన వాటిలో ఆవులు 22, మగవి 16 మొత్తం 38 పశువులు ఉన్నాయి. పట్టుబడిన గోవులను రాజాపేట మండలం చల్లూరి గోశాలకు తరలించారు. ఈ మేరకు లారీ డ్రైవర్ మహ్మద్ మోహినోద్దిన్‌పై కేసు నమొదు చేసుకుని ధర్యాప్తు జరుపుతున్నారు.

## నిరుపేద విద్యార్థిని ఎంబీబీఎస్ కలను సాకారం చేసిన ఎమ్మెల్యే

**నిరుపేద విద్యార్థినికి ఎమ్మెల్యే వేముల వీరేశం సాయం**

**అపోలో మెడికల్ అకాడమీలో చేరిన విద్యార్థిని**



**చిట్యాల రూరల్, జూలై 28, ప్రభాతవార్త :** ఆర్థిక సమస్యలు అడ్డొచ్చినా... పట్టుదల ముందు అవి లెక్క కావు. చదువు మీద నమ్మకంతో ముందుకు సాగిన నిరుపేద విద్యార్థినికి ఎమ్మెల్యే రూపంలో అండగా నిలిచిన నాయకుడి సహాయం కలకు రెక్కలు ఇచ్చింది. చిట్యాల మండలంలోని చిన్నకాపర్తికి చెందిన మస్కు నందిని చిన్న వయసులోనే తల్లిదండ్రులను కోల్పోయింది. పెద్దమ్మ, మేనమామ ఆధారంగా విద్యాభ్యాసం కొనసాగిస్తూ ఇంటర్మీడియట్ బైపీసీలో 989 మార్కులు సాధించింది. డాక్టర్ కావాలన్న లక్ష్యంతో నీట్ లాంగ్ టర్మ్ కోచింగ్‌కి సిద్ధమైంది. అయితే రూ.1.85 లక్షల ఫీజును భరించే స్థోమత లేక కోచింగ్‌కి వెళ్లలేని పరిస్థితిలో ఇంటికే పరిమితమైంది. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఆవుల సుందర్ యాదవ్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే, కోచింగ్ ఫీజుగా కావలసిన మొత్తం రూ.1.85 లక్షలను భరించనున్నట్లు ప్రకటించారు. సోమవారం నందినిని హైదరాబాద్‌లోని అపోలో మెడికల్ అకాడమీలో చేర్పించారు. ఈ సందర్భంగా నందిని మాట్లాడుతూ ఎంబీబీఎస్ పూర్తయిన తర్వాత నా మొదటి క్లినికల్ గది ఎమ్మెల్యే కోసమే కేటాయిస్తాను. ఆయన చేసిన మేలు జీవితాంతం మరిచిపోలేను అంటూ భావోద్వేగంతో తెలిపింది.

## కాంగ్రెస్ నుంచి బిఆర్ఎస్ లో చేరికలు

**గులాబి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన రమావత్ రవీంద్ర కుమార్**



**దేవరకొండ, జులై 28, ప్రభాతవార్త :** కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు నచ్చక ఆ పార్టీ నాయకులు బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. కొండ మల్లేపల్లి మండలం చింతచెట్టు తండా, వద్యా తండా, జేత్య తండా, పుల్ సింగ్ తండాకి చెందిన మాజీ సర్పంచ్ బద్రు నాయక్, మాజీ ఉపసర్పంచ్ భాగ్యమ్మ, పిఎసిఎస్ డైరెక్టర్ లక్ష్మీపతి, యువ నాయకులు నేనావత్ దేవేందర్ , రమావత్ శివ తో పాటు యువకులు, రైతులు, మహిళలు దాదాపు 200 మంది సోమవారం దేవరకొండ పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో రవీంద్ర కుమార్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి ఆయన గులాబి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రమావత్ రవీంద్ర కుమార్ మాట్లాడుతూ బిఆర్ఎస్ లో చేరిన వారంతా కలిసి మెలిసి పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ పల్లా ప్రవీణ్ రెడ్డి, కొండ మల్లేపల్లి మండల పార్టీ అధ్యక్షులు దశ్రు నాయక్, రైతుబంధు మాజీ అధ్యక్షులు కేసాని లింగారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు రమావత్ తులసీరామ్, పెద్ది శెట్టి సత్యం, మాజీ సర్పంచులు పేట రమేష్, బలరాం, పురుషోత్తం నాయక్, తదితరులు ఉన్నారు.

## చౌటుప్పల్ ట్రాఫిక్‌పై స్పందించిన మున్సిపల్ కమీషనర్ వెంకట్రామ్‌రెడ్డి



*చౌటుప్పల్, జూలై 28 ప్రభాతవార్త*

చౌటుప్పల్ పట్టణంలో రద్దీగా ఉన్న సర్వీసు రోడ్లపై ఎప్పటికప్పుడు ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమీషనర్ గుత్తా వెంకటరాంరెడ్డి సూచించారు. సోమవారం ఉదయం పట్టణంలోని సర్వీసు రోడ్లల్లో పర్యటించారు. సర్వీసు రోడ్డుపై ఇరువైపులా నిల్చున్న వాహణాలను ఆయన పరిశీలించారు. ఈ విషయంపై ట్రాఫిక్ పోలీసు అదికారులతో సమీక్షించి రోడ్డుగా అడ్డంగా ఉన్న వాహనదారులకు అవగాహణ కల్పించి ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించాలని సూచించారు. అదే విధంగా పట్టణంలో విద్యుత్, మంచినీటి సరఫరాపై సంబంధిత ఉద్యోగులు, వాటర్‌మెన్స్, ఎలక్ట్రిషన్లతో సమీక్షించారు. పట్టణంలో ఎక్కడా నీటి సమస్య తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. కొన్ని వార్డుల్లో విద్యుత్ వీధి దీపాలు వెలుగడం లేదని వెంటనే సమస్యలను పరిష్కరించాలన్నారు. ప్రజల నుంచి తాగునీరు, విద్యుత్‌కు సంబంధించిన సమస్యలను తన దృష్టికి రాకుండా ఎప్పటికప్పుడు సమస్యలను ప్రజల నుంచి వచ్చిన వెంటనే పరిష్కరించాలన్నారు.

## అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇల్లు

**హాలియా, ప్రభాత వార్త, జూలై 28:** అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇల్లు అందించే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని హాలియా మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మల పల్లి చంద్రశేఖర్ రెడ్డి, అనుమల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకటరెడ్డి అన్నారు. సోమవారం అనుముల మండలం కొత్తపల్లి గ్రామంలో ఇందిరమ్మ లబ్ధిదారులకు భూమి పూజ కార్యక్రమం లో పాల్గొని మాట్లాడుతూ గ్రామంలో దశల వారిగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. అనంతరం లబ్ధిదారులకు ప్రెసిడెంట్ ఆర్డర్లను అందజేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రియాజ్, నాయకులు అలుగుల బ్రహ్మారెడ్డి, అలుగుల చిన్న వెంకటరెడ్డి, అలుగుల రమణారెడ్డి, సజ్జల రఘుపతి రెడ్డి, కోట నాగిరెడ్డి, ఉడుతూరి ప్రభాకర్ రెడ్డి, కృష్ణమాచారి, నాగయ్య, బూడిద ఏసు,గార్లపాటి శేఖర్, గోవర్ధన్, కనకరాజు, కొండలు పాల్గొన్నారు.



## బిజెపికి చిత్తశుద్ధి ఉంటే బిసి బిల్లును ఆమోదించాలి

*మోత్కూర్ జూలై 28 ప్రభాతవార్త*

బీసీల పట్ల బిజెపి ద్వంద వైఖరి వీడి, బీసీ బిల్లును పార్లమెంట్లో ఆమోదించాలని చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకట్ నర్సు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మోత్కూర్ లో విలేకరులతో మాట్లాడుతూ బీసీ బిల్లు విషయంలో బిజెపి రెండు నాలుకల ధోరణి అవలంబిస్తుందని రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన 42 శాతం రిజర్వేషన్ బిల్లులకు బిజెపి ప్రభుత్వం కేంద్రంలో మద్దతు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## భారత్ గ్యాస్ ఏజెన్సీ డీలర్ పై చర్యలు తీసుకోండి

*మోత్కూర్ జూలై 28 ప్రభాతవార్త*

భారత్ గ్యాస్ ఏజెన్సీ డీలర్ గ్యాస్ వినియోగదారులకు డోర్ డెలివరీ చేయకుండా బిల్లుపై అదనంగా డబ్బులు వసూలు చేస్తున్నారని తెలంగాణ వినియోగదారుల సంఘాల రాష్ట్ర కార్యదర్శి పోచం సోమయ్య అడిషనల్ జిల్లా కలెక్టర్ ఫిర్యాదు చేశారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమంలో ఫిర్యాదు చేస్తూ భారత్ గ్యాస్ ఏజెన్సీ డోర్ డెలివరీ చేయకుండా గోదాం వద్దనే ప్రధాన కూడలి వద్ద సిలిండర్లుసరఫరా చేస్తూ బిల్లుపై అదనంగా డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు హోటల్స్ వెల్డింగ్ దుకాణాలలో బ్లాక్ మార్కెట్లో సిలిండర్ను అధిక ధరలు అమ్ముతూ కృత్రిమ కొరత సృష్టించి గ్యాస్ వినియోగదారులకు ఇబ్బందులు పెడుతున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా సివిల్ సప్లై అధికారులు స్పందించి డీలర్పై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## రేపే బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం

*జూలై 28 ప్రభాతవార్త*

మోత్కూర్ మండల బి ఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం బుధవారం పాటిమట్ల క్రాస్ రోడ్డు లక్షీ ్మ నరసింహ స్వామి ఫంక్షన్ హాల్ లో నిర్వహించనున్నట్లు మోత్కూరు మండలం పార్టీ అధ్యక్షుడు పొన్నెబోయిన రమేష్ తెలిపారు. సోమవారం ఆయన మోత్కూర్ లో విలేకరులతో మాట్లాడుతూ బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి, తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ హాజరుకానున్నారని యువజన విద్యార్థి మహిళా విభాగాల నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## కల్వర్టు నిర్మాణం చేపట్టాలని కలెక్టర్ కు వినతి

*బీబీనగర్, జూలై 28 ప్రభాతవార్త*

: మండలంలోని భట్టుగూడెం గ్రామం నుండి పెద్ద రావులపల్లి గ్రామాల మధ్య ప్రధాన రోడ్డుకు కల్వర్టు నిర్మాణం చేపట్టాలని మాజీ ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు గోరుకంటి బాలచందర్ సోమవారం కలెక్టర్ హనుమంతరావుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భట్టుగూడం నుండి పెద్దరావులపల్లి గ్రామాల మధ్య ఉన్న ప్రధాన రోడ్డుపై వర్షపు నీరు చేరి గుంతలమయంగా మారిందన్నారు. నిత్యం రద్దీగా ఉండే ఈ రోడ్డుపై వాహనాలు అధిక సంఖ్యలో వెళుతుంటాయని అధికారులు స్పందించి రోడ్డుకు కల్వర్టు నిర్మించాలని కోరారు.

## సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్త వహించాలి

*తుంగతుర్తి . జూలై 28. ప్రభాతవార్త*



పట్ల జాగ్రత్తగా ఉండాలని,పరిసరాల పరిశుభ్రత పాటించాలని డాక్టర్లింగమూర్తి అన్నారు. సోమవారం మండల పరిధిలోని వెంపటి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించి మాట్లాడుతూ పాఠశాల యందు వర్ష కాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల గురించి అవగాహన కల్పించారు.వర్ష కాలంలో వర్షాలు పడడం వలన మన ఇంటి పరిసరాలలో నీరు నిల్వ ఉండడం వలన దోమల స్థావరాన్ని ఏర్పాటు చేసుకొని అవి కుట్టడం వలన మలేరియా, డెంగ్యూ,చికెన్ గున్యా వ్యాధి గ్రస్తుల నుండి ఒకరి నుండి మరొకరికి కుట్టి వ్యాప్తి చెందుతాయని అన్నారు. వర్ష కాలంలో నీరు కలుషితం కావడం వలన,కలుషితమైన ఆహారం పదార్థాలు , ఈగలు వాలిన ఆహార పదార్థాలు తినడం వలన , టైఫాయిడ్,నీళ్ల విరేచనాలు,బంక విరేచనాలు, కలరా సంభవించే అవకాశం ఉన్నందున వ్యక్తి గత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని అన్నారు.వేడి వేడి ఆహార పదార్థాలు తీసుకోవాలని, నీళ్ళు కాచి వడబోసి త్రాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి కె రవికుమార్, శిబీవి గిరేళి లక్షి ్మ, ఫార్మసిస్ట్ శోభారాణి, డాక్టర్ భూక్యా మోనికరాథోడ్, బైన రమ్య,హెల్త్ అసిస్టెంట్స్ గాజుల సోమన్న యాదగిరి,ఆశాలు యాక లక్షి ్మ, లక్ష ్మమ్మ ఉపాధ్యాయులు,విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆండాళ్ తిరునక్షత్ర వేడుకలు

*సూర్యాపేట టౌన్, జూలై 28, (ప్రభాతవార్త:*



జిల్లా కేంద్రంలోని ప్రసిద్ధ శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో సోమవారం గోదా అమ్మవారి తిరునక్షత్ర వేడుకలు ఆండాళ్ గోష్టి భక్త బృందం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు నల్లన్ చక్రవర్తుల వేణుగోపాల ఆచార్యుల ఆధ్వర్యంలో అమ్మవారికి పంచామృతములతో తిరుమంజన స్నపనం నిర్వహించి పట్టు వస్త్రములతో అలంకరించి అమ్మవారి అష్టోత్తర శతనామార్చనలు నిర్వహించి, దివ్య ప్రబంధం సేవా కాలం నిర్వహించారు. తదనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వినియోగం జరిపి అన్న ప్రసాదాన్ని అందజేశారు సాయంత్రం అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించిన పల్లకిలో ఆలయంలో స్వామివారి, అమ్మవారి భజనలతో కోలాటములతో పల్లకి సేవ ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు కార్య నిర్వహణ అధికారి ఆండాళ్ గోష్టి భక్త బృందం అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పెద్దకాపర్తి బీటీ రోడ్డును వెంటనే మరమ్మత్తులు చేయాలి

*రామన్నపేట, జూలై 28 ప్రభాతవార్త*

రామన్నపేట నుండి పెద్దకాపర్తి వరకు ఉన్న గుంతల మయంగా మారి ప్రమాదాలకు కారణమవుతున్న బిటి రోడ్డును వెంటనే మరమ్మత్తులు చేసి ప్రజల ప్రాణాలను కాపాడాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు, మాజీ సర్పంచ్ జల్లెల పెంటయ్య డిమాండ్ చేశారు. సోమవారం గ్రామ ప్రజలతో కలిసి రోడ్డుపై నిరసన తెలిపి అనంతరం ఆర్!!బి డి.ఈ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేసి అనంతరం డిఈ సురేందర్ కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యం వందలాది వాహనాలు వెళ్లే ప్రధానమైన రహదారి గుంతల మయంగా మారడంతో రాత్రి వేళల్లో లోతైన గుంతల మధ్య ద్విచక్ర వాహనాలు పడి ప్రమాదాలు జరుగుతున్నాయని, ప్రయాణాలు నరక ప్రాయంగా మారుతున్నాయని అనేకసార్లు ప్రభుత్వ అధికారులకు విన్నవించినా చలనం లేకుండా పోతుందని ప్రజల ప్రాణాలతో చెలగాటమాడవద్దని తెలిపారు. వెంటనే ప్రమాదకరంగా ఉన్న గుంతలను పూడ్చి సమస్యను పరిష్కరించాలని, నూతన రోడ్డును కూడా నిర్మించాలని డిమాండ్ చేశారు. స్పందించిన డిఈ రెండు రోజుల్లో సమస్య పరిష్కరిస్తామని, తాత్కాలిక మరమ్మత్తులు చేస్తామని రోడ్డు వెడల్పు కోసం ఇప్పటికే ప్రతిపాదన పంపామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, వివిధ పార్టీల నాయకులు నాయకులు ఎర్ర కాటమయ్య, బాలగోని నరసింహ, గోపగోని సహదేవ, పొట్లచెరువు నాగయ్య, శానగండ వెంకటేశ్వర్లు,ఎర్ర రామలింగం, గుజుల సంజీవరెడ్డి,గుణగంటి మల్లేశం, గోలి అంజయ్య, చానకొండ రామచంద్రం, జల్లెల మల్లేశం, ఆవనగంటి శేఖర్, ఆకిటి మల్లేశం, ఆకిటి స్వామి, బాత్క బిక్షం, బత్క మారయ్య, తీర్పాల మల్లయ్య, ఆకిటి సత్తయ్య, కల్లూరి మల్లేశం,ఎర్ర సత్తయ్య,ఎర్ర అలివేలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గంగుల రాజిరెడ్డి జన్మదిన వేడుకలు

*రామన్నపేట జూలై 28 ప్రభాతవార్త*

కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గంగుల వెంకట్ రాజిరెడ్డి జన్మదిన వేడుకలు సోమవారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.స్థానిక సుభాష్ సెంటర్ వద్ద కేక్ కట్ చేసి, బాణసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జినుకల ప్రభాకర్, పున్న జగన్ మోహన్, పట్టణ అధ్యక్షులు ఎండి జమీరుద్దీన్, పూస బాల నరసయ్య, గంపల రామచంద్రారెడ్డి, తిమ్మాపురం మహేందర్ రెడ్డి,గోదాసు పృధ్వి రాజ్, ఎండి రెహాన్, మడూరు జ్యోతి,వనం చంద్రశేఖర్, గుత్తా నర్సిరెడ్డి, పెద్దగోని వెంకటేశం,ఎండి అక్రమ్, కడమంచి సంధ్య,గురజాల అంజిరెడ్డి, ఎండి నాసర్, బొడ్డు సురేందర్ రావు,చలమల్ల లింగారెడ్డి, గోదాసు శ్రీమన్నారాయణ,కొండ శేఖర్, మేడి రాములు, సుక్క శ్రావణ్, ఎడ్ల సురేందర్ రెడ్డి,సాల్వేరు లింగం,కోట సుధాకర్, కూనూరు క్రిష్ణ, ఎర్ర శేఖర్, గార్డసు సురేష్, కక్కిరేణి విజయ్, నోముల చిరంజీవి, గొలుసుల ప్రసాద్,బొంత మల్లేష్,కొమ్ము శేఖర్, నోముల ప్రవీణ్, నోముల విష్ణు, గురుకు శివ తదితరులు పాల్గొన్నారు

## జాతీయ ఓబీసీ మహాసభ పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే

*తిరుమలగిరి జూలై 28 ప్రభాతవార్త*



ఆగస్టు 7న గోవాలోని శ్యాం ప్రసాద్ ముఖర్జీ స్టేడియంలో పదవ జాతీయ ఓబిసి మహాసభ ను విజయవంతం చేయాలని కోరుతూ సోమవారం నాడు తిరుమలగిరి పట్టణంలో తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ తో వాల్ పో స్టర్ ను ఆవిష్కరించడం జరిగింది ఈ సందర్భంగా ఎమ్మెల్యే మందుల సామేలు మాట్లాడుతూ రిజర్వేషన్ల కోసం కులగణన కోసం, హక్కుల సాధన కోసం, బీసీ సంక్షేమ సంఘం నాయకులు నిరంతరం పోరాటాలు చేయడం వల్ల ఈరోజు రాష్ట్రంలో కులగణన జరగడం, అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం కూడా జనాభా లెక్కల్లో కూలాలవారిగా సేకరిస్తామని అనడంలో బీసీ సంఘాల పోరాటం వెలకట్టలేనిదని అన్నారు. అదేవిధంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రాంప్రభు మాట్లాడుతూ ఆగస్టు 7 నిర్వహించే ఓ బి సి జాతీయ మహాసభను దేశవ్యాప్తంగా పదివేల మంది ఓబీసీ ప్రతినిధులు, దేశంలో ఉన్నటువంటి ఓబీసీ ముఖ్యమంత్రులు, ప్రతిపక్ష పార్టీ నాయకులు,కుల సంఘ నాయకులు హాజరు కావడం జరుగుతుందని అన్నారు. కాబట్టి ఆగస్టు 7న నిర్వహించే జాతీయ ఓబిసి మహాసభను విజయవంతం చేయాలని సమాజాన్ని కోరారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా కార్యదర్శి వంగరి బ్రహ్మం, బీసీ విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కాసాని శ్యామ్ యాద వద్దవ్, బీసీ సంక్షేమ సంఘం నాయకులు ముద్దంగు యాదగిరి, గూడూరు వెంకన్న, చింతకింది సోమనారాయణ, సుంకరి కిరణ్, శీలం ఉపేందర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## మృతి రాలి కుటుంబానికి బియ్యం అందజేత

*నూతనకల్... జులై 28 ప్రభాతవార్త*



మండల పరిధిలోని యడవెల్లి గ్రామానికి చెందిన మట్టి పాపమ్మ ఇటీవల మృతి చెందడంతో ఆ కుటుంబాన్ని తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే కిషోర్ కుమార్ ఆదేశానుసారం తుంగతుర్తి మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గాజుల తిరుమలరావు సోమవారం పరామర్శించి వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించీ ఆర్థిక ససహాయంగా ఒక క్వింటా బియ్యాన్ని ఆ కుటుంబానికి అందజేశారు ఈ కార్యక్రమంలో . మాజీ సర్పంచ్ కొచ్చర్ల బాబు మాజీ ఎంపీటీసీ ఏర్పుల నరేష్. బొడ్డు వెంకన్న ఏర్పుల వెంకన్న రంగయ్య ఏర్పుల మైసూర్ ఏర్పుల వెంకన్న ధర్మయ్య కాసర్ల ఎల్లయ్య మట్టి లింగయ్య లైసమ్మ మట్టి సైజులు మట్టి మధు తదితరులు పాల్గొన్నారు

## కుష్టు వ్యాధి రహిత సమాజం కోసం కృషి చేయాలి

*.మోతె.. జూలై 28 ప్రభాత వార్త.*



.కుష్ఠ వ్యాధి రహిత సమాజం కోసం అందరూ కృషి చేయాలని రాష్ట్ర కుష్ఠ వ్యాధి నివారణ బృందం సభ్యులు అన్నారు. సోమవారం మోతె ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను రాష్ట్ర బృందం సందర్శించింది. అనంతరం వైద్య ఆరోగ్య సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో వ్యాధి నివారణకు తీసుకోవాల్సి న చర్యల గురించి అవగాహన కల్పించారు. కుష్ఠ వ్యాధిని ప్రాథమిక దశలోనే గుర్తించి ఎన్డీటీ డ్రగ్ ద్వారా చికిత్స అందిస్తే అంగవైకల్యం రాకుండా నివారించవచ్చని సభ్యులు పేర్కొన్నారు. చికిత్స ద్వారా వ్యాధిని నిర్మూలించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బృందం డిప్యూటీ పి ఎం ఓ సకల రెడ్డి, ఆరోగ్య సిబ్బంది ,తదితరులు పాల్గొన్నారు.

# పేదోడి సొంతింటి కలను నెరవేర్చడం ప్రభుత్వ లక్ష్యం

*నాగారం జూలై 28 ప్రభాత వార్త*



ఎదోడి సొంతింటి కలను నెరవేర్చడం ప్రభుత్వ లక్ష్యం అని తుంగతుర్తి నియోజక వర్గ శాసన సభ్యులు మందుల సామేల్ అన్నారు.సోమవారం నాగారం మండల పరిధిలోని ఫణిగిరి ఆనంద్ గార్డెన్ లో రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే ప్రజా ప్రభుత్వం అని అన్నారు. నాడు ఇందిర గాంధీ నేడు రేవంత్ రెడ్డి లు ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారు అని కొనియాడారు.గత ప్రభుత్వ ప్రజా సంక్షేమాన్ని మరిచి భూ కబ్జాలు ఇసుక దోపిడీ లకు పాల్పడింది అని ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణ రాష్ట్ర సమితి పేరు ను భారత రాష్ట్ర సమితి గా ఎందుకు మార్చారో తెలంగాణ ప్రజలకు తెలియ జేయాలని డిమాండ్ చేశారు.నూతన రేషన్ కార్డులు 429 మంజూరు అయినాయి అని నాగారం మండల లో నూతనంగా 379 మందికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయినాయని తెలిపారు. రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ నిరంతర ప్రక్రియ అని అన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు. జిల్లా కలెక్టర్ తేజస్ నందా లాల్ పవర్ మాట్లాడుతూ...రేషన్ కార్డుల ప్రక్రియను వేగవంతంగా నిర్వహించాలని సూచించారు.ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఎంపికను పారదర్శంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుకను ఉచితంగా అందజేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సివిల్ సప్లై అధికారు లు సిద్ధార్థ్ యాదగిరి తాహసిల్దార్ హరి కిషోర్ శర్మ ఎంపీడీవో మారయ్య మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింత రెడ్డి రాజగోపాల్ రెడ్డి ఏ సి ఎస్ చైర్మన్లు పాలపు చంద్రశేఖర్ గుడిపాటి సైదులు కుంట్ల సురేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల బుచ్చిబాబు మండల పార్టీ అధ్యక్షులు తోడుసు లింగయ్య సీనియర్ నాయకులు పానుగంటి నరసింహారెడ్డి నాతి వీరమల్లు ఎలమకంటి సోమయ్య కన్నెబోయిన వెంకట భిక్షం పసుపులేటి వెంకట్ రెడ్డి బండ గొర్ల జనార్ధన్ బయ్యం వెంకన్న రాం రెడ్డి ముకుందరెడ్డి ఆలకుంట్ల బాలకృష్ణ ఆకుల ప్రతాప్ వలి పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజల సంక్షేమంకోసం హర్నిశలు కృషి చేస్తున్నారు

*తుంగతుర్తి. జూలై 28. ప్రభాతవార్త*



రాష్ట్ర ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని స్థానిక ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను అందజేసి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు కురిచేస్తున్నారని అన్నారు. ప్రజల సంక్షేమం కోసం సన్న బియ్యం ఉచిత బస్సు ప్రయాణం ఉచిత విద్యుత్తు రైతులకు రైతురుణమాఫీ వంటి పథకాలను ప్రవేశపెట్టి ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తున్నారని అన్నారు. మండలంలో 1233 మందికి నూతన రేషన్ కార్డులు పంపిణీ చేశారు అలాగే 1180 మందిని రేషన్ కార్డులో యాడ్ చేశారు. అలాగే 290 మందికి ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను అందజేశారు ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న. ఆర్డీవో వేణుమాధవ్ తాసిల్దార్ దయానందం ఎంపీడీవో శేషు కుమార్ ఆ రైలు రవీందర్ రెడ్డికాంగ్రెస్ పార్టీ మహిళా జిల్లా అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ కిషన్ రావు దొంగరి గోవర్ధన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రేగటి రవి. ఉప్పులరాంబాబు మండల కోఆర్డినేటర్ మాచర్ల అనిల్. పెదబోయిన అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పశువుల కోళ్ల దానాల్లో ఇసుక దందా

## వార్త కథనానికి స్పందించ ని పోలీస్ అధికారులు జిల్లా అధికారులు

*ప్రభాత వార్త కేతేపల్లి జూలై 28*



కేతేపల్లి లో జోరుగా సాగుతున్న పశువుల కోళ్ల దాన ముడి సరుకుల కల్తీ కాదేది అనర్వం అన్న చందంగా మండల కేంద్రంలో పశువుల దానాకు వినియోగించే ముడి సర్కుల్లో కల్తీ జోరుగా సాగుతుంది, ఎలాంటి అనుమతులు లేకుండా 65వ నెంబర్ జాతీయ రహదారి వెంట పోలీస్ స్టేషన్ సమీపంలో సాగుతున్న కల్తీ దందా అధికారులకు కనిపించకపోవడం విడ్డూరంగా ఉంది, ఈ కల్తీ వ్యవహారం పూర్వపలాలోకి వెళ్తే మండలంలో 65వ జాతీయ రహదారి ఓ గ్రామానికి చెందిన వ్యక్తి ఒకరు మండల సమీపంలోని మండల కేంద్రంలో మూతపడిన ఓ రైస్ మిల్లు రెండు సంవత్సరాల క్రితం అద్దెకి తీసుకున్నారు, తొలుత వానకాలం యాసంగి సీజన్లో ఇతర ప్రాంతాల నుంచి రైతుల వద్ద తడిసిన మక్కిన ధాన్యం ధర కన్నా తక్కువ కనుగోలు చేసి, ఆరబెట్టి దానిని మిల్లుకు తరలించి తౌడు,నూకలు, పరం, చేయించి పశువుల కోళ్ల దానాలకు ఎక్కువ ధరకు రైతులకు విక్రయించే వాళ్ళు, ఈ క్రమంలో కోళ్ల దాన తయారీదారులతో ఏర్పడిన పరిచయంతో వివిధ రైస్ మిల్లుల వద్ద,తౌడు చిరు బియ్యం,పరం నూకలు కొనుగోలు చేసి మిల్లు షెడ్యూల్లో నిలువ చేయడం, వీటిల్లో కీసర ప్రాంతం నుంచి తెప్పించిన సన్నని ఇసుకను కలిపి రాత్రికి రాత్రి బస్తాలలో నింపి వాహనా ల్లో రవాణా చేసుకుంటారు, ఇసుక కలిపిన దానా తిని పాడిగేదెలు ఆవులు ఇతర పశువులు దానాలోని అరగక తీవ్రమైన అ నారోగ్యం భారీగాపడే ప్రమాదం ఉందని డాక్టర్లు చెబుతున్నారు, తతంగమంతా జరిగేటప్పుడు సదరు మధ్యవర్తి బిహారి గ్యాంగ్ తో ఆ పరిసరాలలో ఉండడు, వ్యవహారమంతా ఇతర రాష్ట్రాలకు చెందిన గుమస్తాలు కార్మికులే ఉంటారు, ఏడాదిగా ఈ అక్రమ వ్యవహారం నిర్వహిస్తున్న సదరు మధ్యవర్తి కనీసం గ్రామపంచాయతీ అనుమతి లేకపోవడం గమనార్వం, గ్రామంలో ఏ చిన్న వ్యాపారం నిర్వహించిన వివిధ వ్యాపార లైసెన్సులు తీసుకోవాలని గ్రామపంచాయతీ అధికారులు తెలిపేవారు, ఏకంగా ఓ రైస్ మిల్లు షెడ్యూల్లో ఇంత పెద్ద దందాలు సాగుతున్న పట్టించుకోవడం అధికారులు, పోలీసు యంత్రాంగం అంతరం ఏమిటో అనేక ప్రశ్నార్థకంగా మారింది, సంవత్సరం నుండి దందా సాగుతున్న పట్టించుకోని పోలీసు అధికారులు,జిల్లా అధికారులు, కంటికి కనిపించకపోవడం చర్చనీయాంశం గా మారింది, అధికారులు స్పందించి వెంటనే కల్తీ ఇసుక దందాను,అరికట్టాలని ప్రజలు అధికారులపై తగు చర్యలు తీసుకోవాలని కోరుచున్నారు.

# మైనర్లకు వాహనాలు ఇస్తే కఠిన చర్యలు

*డిండి, జూలై 28, ప్రభాతవార్త*




మైనర్లకు వాహనాలు ఇస్తే చట్టరీత్యా చర్యలు తప్పవని డిండి ఎస్ఐ సిహెచ్ బాలకృష్ణ పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్లో మైనర్లకు వాహనాలు ఇచ్చే తల్లిదండ్రులను పిలిచి కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మైనర్లకు వాహనాలు ఇవ్వడం చట్టరీత్యా నేరమని, అందుకు తగిన పెనాల్టీలు, జరిమానాలు ఉంటాయన్నారు. ఇకనుంచి ఎవరు కూడా మైనర్లకు వాహనాలు ఇవ్వద్దని, అలా ఇస్తే చట్టరీత్యా శిక్షకు అర్హులని తల్లిదండ్రులకు సూచించారు.

# కట్ట మైసమ్మ సన్నిధిలో ప్రత్యేక పూజలు

## ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం

*నార్కట్పల్లి ప్రభాతవార్త జూలై 28*

నార్కెట్ పల్లి ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న నార్కట్పల్లి పెద్ద చెరువులోకి బ్రాహ్మణ వెల్లంల ఉదయ సముద్రం ప్రాజెక్టు నుండి నీటిని విడుదల చేసి నార్కట్పల్లి చెరువు ని నింపడం వలన ఎంతో మేలు జరుగుతుంద నీ ప్రజల అదృష్టం మేరకు నిత్యము అభివృద్ధిని కాంక్షి ంచే నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం చెరువులోకి నీటిని విడుదల చేసిన సందర్భంగా నార్కట్పల్లి కట్ట మైసమ్మ దేవాలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఎమ్మెల్యే వేముల వీరేశం చిత్రపటానికి నార్కట్పల్లి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జెరిపోతుల భరత్ ఆధ్వర్యంలో పాలభిషేకం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అయితరాజు యాదయ్య, సట్టు సత్తయ్య, పాశం శ్రీనివాస్ రెడ్డి, వేముల సత్తయ్య, ప్రజ్ఞాపురం సత్యనారాయణ,



ఎస్.కె సమ్మద్, బోడ శంకర్, అనిల్ రెడ్డి, సంపత్, మంద శ్రవణ్, జిల్లా చిన్న, పుల్లెంల కృష్ణ, వేముల వెంకన్న, గోగికార్ కిరణ్, ముంత సత్తెమ్మ, జెనిగే శంకర్, కల్లూరు నాగరాజు,రాపర్తి మధు, నీలం శివ, మంద శంకర్, జెనిగే బిక్షం, గడ్డం సత్తయ్య, రాధారపు అంజయ్య తదితరులు పాల్గొన్నారు

# భార్యతో మనస్పర్థలుసెల్ టవర్ ఎక్కిన భర్త

*చిట్యాల రూరల్, జూలై 28, ప్రభాతవార్త*

:భార్యభర్తల మధ్య తలెత్తిన మనస్పర్థలు ఓ కుటుంబసభ్యుడిని ఆత్మహత్యాయత్నానికి ఒడిగట్టేలా చేసిన ఈ ఘటన చిట్యాల మండలంలోని పిట్టంపల్లి గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. గ్రామస్తుల కథనం ప్రకారం, పిట్టంపల్లి గ్రామానికి చెందిన 40 ఏళ్ల ఉపేందర్‌కి మునుగోడు మండలం కిష్టాపురం గ్రామానికి చెందిన యువతితో వివాహం జరిగింది. వీరికి ఇద్దరు పిల్లలున్నారు. ఉపేందర్ ప్రస్తుతం హైదరాబాద్‌లో స్టీల్ దుకాణంలో పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఇటీవల భార్యభర్తల మధ్య మనస్పర్థలు తలెత్తడంతో, తీవ్ర మనోవేదనకు గురైన ఉపేందర్ సోమవారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో తన ఇంటి సమీపంలోని సెల్ టవర్‌పైకి ఎక్కి హోల్ చల్ చేశాడు. ఈ విషయం తెలుసుకున్న స్థానికులు సంఘటనా స్థలానికి చేరుకుని సర్దిచెప్పే ప్రయత్నం చేశారు. స్థానిక పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని సుమారు నాలుగు గంటల పాటు నచ్చజెప్పడంతో ఉపేందర్ సాయంత్రం 4 గంటల సమయంలో టవర్ నుండి కిందికి దిగాడు. దీంతో అధికారులు, స్థానికులు ఊపిరిపీల్చుకున్నారు. ఈ ఘటన గ్రామంలో ఒక్కసారిగా ఉత్కంఠ రేపింది.



# అక్రమ ఇసుక తరలిస్తున్న వాహనం పట్టివేత

*అడ్డగూడూరు, జూలై 28 ప్రభాత వార్త:*

చిర్రగూడూరు బిక్కేర్ వాగు నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న బొలెరో వాహనమును పట్టుకున్నట్లు ఎస్సై వెంకట్ రెడ్డి సోమవారం తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం గుండాల మండలం బండ కొత్తపల్లి గ్రామానికి చెందిన సాయికుమార్, యాకన్న వారి బొలెరో వాహనంలో ప్రభుత్వం నుండి అనుమతులు లేకుండా చుట్టుపక్కల గ్రామాలకు ఇసుక తరలిస్తున్నట్లు చెప్పారు. నమ్మదగిన సమాచారం మేరకు తమ సిబ్బంది వెళ్లి వాహనమును అదుపులోకి పోలీస్ స్టేషన్ కు తరలించి సుమోటోగా కేసు నమోదు చేసినట్లు ఆయన చెప్పారు.

